కోవిడ్–19పై యుద్ధం: **అందరం కలిసి విజయం సాధిద్దాం**

పేజీలు 4–15

సంపుటి 1, సంచిక 22

మే 16–31, 2021

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్




# ఎదుగుతున్న భారతం

## సత్వర అభివృద్ధి ద్వారా నవ భారత నిర్మాణం

# “కరోనా నిబంధనలు పాటించడం కొనసాగించాలి”



సమాజానికి సేవ చేస్తున్నవారి గురించి ప్రధాన మంత్రి ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో ప్రజలతో పంచుకొనే విషయాలు ప్రేరణ కలిగిస్తున్నాయి. కరోనా సంక్షోభం రెండో దశకు సంబంధించి ప్రధాన మంత్రి పలు రంగాలకు చెందిన నిపుణులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ప్రధాన మంత్రి చర్చలు జరిపిన వారిలో ఫార్మా నిపుణులు, వ్యాక్సిన్ తయారీదారులు, ఆక్సిజన్ ఉత్పత్తిలో పాల్గొనే వారు, వైద్య రంగ నిపుణులున్నారు. ‘మన్ కీ బాత్’లో ముఖ్యాంశాలు..

ప్ర **పీఎం:** డాక్టర్ శశాంక్, ప్రజల ప్రాణాలను రక్షించడంలో మీరు రాత్రింబవళ్లు నిమగ్నమై ఉన్నారు. రెండో దశ గురించి మీరు మొదట ప్రజలకు తెలియజేయాల్సి ఉంది. వైద్య పరంగా ఇది ఎలా విభిన్నమైనది? ఎలాంటి జాగ్రత్తలు అవసరం?

జ **డాక్టర్ శశాంక్:** ఈ వైరస్ మొదటి దశలో కంటే వేగంగా వ్యాపిస్తోంది. 80 నుంచి 90 శాతం మంది ప్రజలకు లక్షణాలే చూపించడం లేదు. కానీ భయపడాల్సిన పని లేదు. ఈ దశను కూడా మనం ధైర్యంగా ఎదుర్కోగలం. కోవిడ్ 14 నుంచి 21 రోజుల సమయ వ్యవధిలో ఉంటుంది. ఈ సమయంలో మనం డాక్టర్ సూచనలకు అందుబాటులో ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్ర **పీఎం:** డాక్టర్ నవీద్, ఈ క్లిష్ట సమయంలో పానిక్ మేనేజ్‌మెంట్ గురించి ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. మీ అనుభవం ప్రకారం, దీనికి మీరేమీ సమాధానం చెప్పదలుచుకున్నారు?

జ **డాక్టర్ నవీద్:** SOP (Standard Operating Procedure) లను మనం తప్పనిసరిగా పాటించాల్సి ఉంది. అంటే మాస్క్ లు ధరించడం, హ్యాండ్ శానిటైజర్లు వాడటం. దానికి మించి ఒక మనిషికి, మరో మనిషికి మధ్య సామాజిక దూరం పాటించాలి. గుంపులు గుంపులుగా సమావేశమవకుండా, రోజువారీ పనులను పూర్తి చేసుకోవాలి.

ప్ర **పీఎం:** కరోనా రోగులతో మీకున్న అనుభవాల గురించి దేశ ప్రజలు కచ్చితంగా వినాల్సి ఉంది. ఎందుకంటే రోగికి దగ్గరగా, ఎక్కువ కాలం ఉండే వారు సిస్టర్లు, నర్సులే. మాకు ఆ అనుభవం గురించి కాస్త చెప్పగలరు.

జ **భావన:** 14 రోజుల పాటు మేము మా బాధ్యతలను నిర్వర్తిస్తాం. ఆ తర్వాత మాకు విశ్రాంతి లభిస్తుంది. 2 నెలల తర్వాత మా కోవిడ్ విధులు మళ్లీ ప్రారంభమవుతాయి. కోవిడ్ పేరుతో రోగులందరూ చాలా భయపడిపోయారు. ఈ భయాన్ని తొలగించడానికి మేము ఆరోగ్యకరమైన వాతావరణాన్ని వారికి అందించాం.

ప్ర **పీఎం:** అంబులెన్స్ డ్రైవర్లు కూడా దేవుళ్ల తరహాలో సేవలందించారు! అంబులెన్స్ డ్రైవర్‌గా పని చేస్తోన్న ప్రేమ్ వర్మజీ మీ అనుభవాలు చెప్పగలరు.

జ **ప్రేమ్:** కరోనా రోగుల దగ్గరికి వెళ్లినప్పుడు, మేము చేతి తొడుగులు, మాస్కులు వంటి మా కిట్‌ను ధరిస్తాం. వారి కోరిక మేరకు రోగులను ఆసుపత్రిలో దించుతాం. ప్రస్తుతం మా అమ్మ ఈ ఉద్యోగం మానేయమని బలవంతం చేస్తున్నారు. కానీ నేను మా అమ్మకు చెప్పాను. ఒకవేళ నేను ఈ ఉద్యోగం మానేసి, ఇంట్లో కూర్చుంటే, ఎవరూ ఈ రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్తారు? అని అడిగాను.

ప్ర **పీఎం:** గురుగ్రామ్‌కు చెందిన ప్రీతి ఛతుర్వేది ఇటీవలే కరోనా బారిన పడ్డారు. కరోనా వల్ల మీరు పడిన బాధను, అనుభవాలను మాతో పంచుకుంటారా?

జ **ప్రీతి:** పాజిటివ్ అని తేలిన తర్వాత, వెంటనే నాకు నేనుగా క్వారంటైన్‌లోకి వెళ్లిపోయాను. డాక్టర్లను సంప్రదించాను. వారు చెప్పిన మందులను వేసుకోవడం ప్రారంభించాను. అదనంగా నేను యోగా చేశాను. దాంతో పాటు ఆయుర్వేద ఔషధాలను, కషాయాలను తీసుకోవడం ప్రారంభించాను. ఎక్కువగా ద్రవాలను తీసుకున్నాను. నీటి ఆవిరిని పట్టించుకున్నాను. వేడి నీటిని తీసుకుని పుక్కిలించడం చేశాను. ఇవన్నీ రోజంతా చేస్తూ ఉండేదాన్ని. యోగాను చేయడం మాత్రం అసలు ఆపలేదు.

★మరొక్కసారి మీ అందరికీ నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, అందరూ టీకా వేసుకోండి. మేము కూడా పూర్తి జాగ్రత్త తీసుకుంటున్నాం. ‘దవాయి భీ, కడాయి భీ’!

ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా మన్ కీ బాత్‌ను వినొచ్చు.

న్యూ ఇండియా
# సమాచార్
సంపుటి 1, సంచిక 22 మే 16-31, 2021

**సంపాదకుడు**
జైదీప్ భట్నాగర్,
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**
వినోద్ కుమార్

సంతోష్ కుమార్

**డిజైనర్**
రవీంద్ర కుమార్ శర్మ

**ప్రచురణ, ముద్రణ**
సత్యేంద్ర ప్రకాష్, ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
బిఒసి బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్
తరఫున

**ముద్రణ**
ఇన్ఫినిటీ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ ప్రైవేట్
లిమిటెడ్, ఎఫ్‌బీడీ–వన్ కార్పొరేట్ పార్క్,
10వ ఫ్లోర్, న్యూఢిల్లీ–ఫరిదాబాద్ బోర్డర్,
ఎన్‌హెచ్–1, ఫరిదాబాద్–121003.

**ప్రచురించిన వారు**
బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్,
రెండో అంతస్తు, సూచనా భవన్,
న్యూఢిల్లీ –110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ : DELTEL/2020/78829

response-nis@pib.gov.in

## విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1 | సంపాదకీయం | పేజీ 02 |
| 2 | మెయిల్ బాక్స్ | పేజీ 03 |
| 3 | కోవిడ్ - 19పై యుద్ధం | పేజీ 04-15 |
| 4 | నవ భారతం | పేజీ 16-19 |
| 5 | సాంకేతికతతో సాధ్యమవుతున్న మార్పు | పేజీ 20-29 |
| 6 | భారత ఖగోళ ప్రయాణానికి కొత్త పుంతలు | పేజీ 30 |
| 7 | 34 ఏళ్ల తర్వాత సరికొత్త జాతీయ విద్యా విధానం | పేజీ 31 |
| 8 | డిజిటల్ టెక్నాలజీ | పేజీ 32-33 |
| 9 | అందరికీ సంస్కరణలు | పేజీ 34-35 |
| 10 | పుంజుకుంటోన్న ఆర్థిక వ్యవస్థ | పేజీ 36-38 |
| 11 | మంత్రి మండలి నిర్ణయాలు | పేజీ 39 |
| 12 | రక్షణ సామాగ్రి సేకరణ విధానం | పేజీ 40-41 |
| 13 | విదేశీ విధానం: పొరుగుకే ప్రాధాన్యం | పేజీ 42-43 |
| 14 | నూతన భారత అభ్యుదయం | పేజీ 44-46 |
| 15 | ఒకే దేశం-ఒకే సేవ | పేజీ 47 |
| 16 | గుర్తింపు ఎరుగని నాయకులు | పేజీ 48-49 |
| 17 | ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ | పేజీ 50-51 |
| 18 | వ్యక్తిత్వం | పేజీ 52 |

# సంపాదకీయం

సాదర నమస్కారం,

కరోనా మన సహనాన్ని పరీక్షిస్తోంది. మనమందరం ఎంత వరకు ఈ దుఖాన్ని తట్టుకోగలం. ఈ ప్రపంచ మహమ్మారి తొలి దశలో మన దేశం ఐకమత్యంతో పోరాడింది. ప్రపంచానికి ఒక ఉదాహరణలాగా నిలిచింది. కానీ, కోవిడ్ ప్రోటోకాల్ విషయంలో స్వల్ప అశ్రద్ధ వహించడంతో రెండో దశ ప్రజల జీవితాలు తీవ్ర ప్రభావితం చేస్తోంది. వీటి ప్రభావం ఆక్సిజన్, ఔషధాలపై కనిపించింది. కానీ దేశ సమర్థవంతమైన నాయకత్వం సాంకేతికతను, వనరులను మెరుగ్గా వాడుకుంటూ.. ఈ మహమ్మారి రెండో దశను ఎంతో సున్నితత్వంతో, యుద్ధ ప్రాతిపదికన అడ్డుకుంటోంది.

ఆక్సిజన్ లేదా ఔషధాల సరఫరాను పెంచడం, ఆసుపత్రుల్లో బెడ్లను ఏర్పాటు చేయడం, దేశ కష్ట సమయంలో ఆదుకునే సైన్యాన్ని రంగంలోకి దించడం వంటి వాటన్నంటికీ ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఇతర దేశాలు కూడా భారత్‌కు అండగా నిలబడుతున్నాయి. ఈ మొత్తం కార్యక్రమాల బాధ్యతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనే మరోసారి నేరుగా తన భుజాలపైకి ఎత్తుకున్నారు. ఈ సంక్షోభ సమయంలో అవసరమయ్యే అన్ని రకాల వైద్య సేవలను యుద్ధ ప్రాతిపదికన అందించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 28 రోజుల్లో 17 సార్లు ముఖ్యమైన సమావేశాలను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచంలోనే అతి సమర్థవంతమైన, దేశీయంగా తయారు చేసిన టీకాలను యువతకు కూడా అందించాలని నిర్ణయించారు. ఈ ప్రయత్నాలన్ని కరోనాపై పోరాడేందుకు వైద్య సదుపాయాలను మెరుగు పరచనున్నాయి. కరోనా మహమ్మారి నుంచి కోలుకునే వారి సంఖ్య కూడా స్థిరంగా పెరుగుతూ వస్తూ గొప్ప సంతృప్తిని కల్పిస్తోంది. ఇది వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రతిఫలంగా నిలుస్తోంది. ప్రభుత్వ విధానాల్లో ఆరోగ్యం అనేది అతి కీలకమైనదిగా మారింది. ప్రభుత్వం చేసే ఈ ప్రయత్నాలన్నీ ఈ సంక్షోభంలో భాగంగా ఉన్నాయి.

కరోనాపై పోరులో దేశ నాయకత్వం అకుంఠిత దీక్షతో, పూర్తి జవాబుదారీతనంతో వ్యవహరిస్తోంది. అవసరమైన అన్ని రకాల ఔషధాలను, ఆసుపత్రులను అందిస్తోంది. ఎలాంటి భయాందోళన అవసరం లేదు. ఎందుకంటే దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నివారణ అనేదే మందు. కరోనా పోరుపై ప్రభుత్వం చేపడుతోన్న అన్ని రకాల కార్యక్రమాలు, 'నూతన భారత' పయనం ఈ సంచికలో ప్రత్యేకంగా చదవాల్సిన సమాచారంగా అందించాం. ఆశాజనకంగా, టెక్నాలజీ సాయంతో ఈ సవాళ్లను ఎలా ఎదుర్కొంటున్నాం అనే విషయాలపై అందించిన సమాచారం దేశానికి సరికొత్త దిశను అందిస్తోంది. దేశ నాయకత్వంపై నమ్మకం కలుగుతూ.. మీకు విశ్వాసం కల్పిస్తోంది.

చివరిగా, కరోనా నుంచి పూర్తిగా బయటపడేంత వరకు, మనం సామాజిక దూరం పాటించడం, మాస్క్ లను ధరించడం, టీకాను వేసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

మీ అమూల్యమైన అభిప్రాయాలను, సూచనలను ఇంతే ఆప్యాయత, ఇదే నమ్మకంతో మాకు నిరంతరం తెలియజేస్తూ ఉండండి..


అడ్రస్ : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,
సెకండ్ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ – 110003

e-mail : response-nis@pib.gov.in




**(జైదీప్ భట్నాగర్)**

# మెయిల్ బాక్స్




దేశ ఉజ్వల భవిష్యత్ కోసం తీసుకున్న వినూత్న కార్యక్రమం ఇది. నిజంగా ఇది చాలా బాగుంది. ఏకీకృత పరీక్షా ఏజెన్సీ ఇప్పుడు ఎంతో అవసరం. జాతీయ విద్యా కార్యక్రమాల్లో పునర్నిర్మాణాలు, మార్పులు ఎంతో కీలకమని వ్యక్తిగతంగా నేను అభిప్రాయపడుతున్నా. దేశ పౌరుల నైపుణ్యాలను పెంచేందుకు కూడా ఇవి గేమ్ ఛేంజర్‌లాగా ఉపయోగపడతాయి. దేశాభివృద్ధిలో ఇవి ఉజ్వల భవిష్యత్‌కు దారి తీస్తాయి. విద్యా మదింపు కార్యక్రమాలు సరిగ్గా ఉంటేనే, కొత్త విద్యా కార్యక్రమాల అమలు ఫలవంతమవుతుంది. దేశంలో ఉన్న నిపుణులు, ప్రతి ఒక్క పౌరుడు ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలి.

**డాక్టర్. అనిల్ వార్కర్**
**warkar.anil@gmail.com**

## డిజిటల్ కేలెండర్

భారత ప్రభుత్వ డిజిటల్ కేలెండర్, డైరీ అధికారిక సెలవు దినాలు, పలు ముఖ్యమైన తేదీలతో పాటు వివిధ పథకాలు, సంఘటనలు, ప్రచురణలకు సంబంధించిన తాజా సమాచారం అందిస్తాయి.

దీన్ని గూగుల్ ప్లే స్టోర్, ఐఒఎస్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..

**Google Play Store link**
https://play.google.com/store/apps/details?id=in.gov.calendar

**iOS link**
https://apps.apple.com/in/app/goi-calendar/id1546365594

**https://goicalendar.gov.in/**

ప్రజలలో స్ఫూర్తిని నింపే అద్భుతమైన కథలను అందిస్తున్నందుకు 'న్యూ ఇండియా సమాచార్'ని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నా. మీరు చేసే పరిశోధనా, విశ్లేషణాత్మక కథలు నిజంగా అభినందించదగినవిగా, ఆకాంక్షించే విధంగా ఉన్నాయి. ప్రభుత్వ అభిప్రాయాలను వివరణాత్మకంగా, సున్నితమైన విధానంలో చూపిస్తున్నారు. వాస్తవ సమాచారాన్ని సేకరించి, దేశ ప్రజల ముందు ఉంచుతున్నందుకు మీకు మరోసారి ధన్యవాదాలు.

**మనస్వి గార్గ్**
**bhartigarg879@gmail.com**

ఎక్కడైతే మేము వార్తలను నమ్మగలమో అక్కడ ఈ వార్తలను చూడటం చాలా ఆనందంగా ఉంది. నా సలహా ఏమిటంటే ''మీ ఛానల్‌ని, పత్రికను ప్రచారం చేసుకునేందుకు మార్కెటింగ్‌ను పెంచాలి. అప్పుడైతేనే నకిలీ వార్తలు ప్రచురించే వారికి అడ్డుకట్ట వేయవచ్చు. వాస్తవాల కంటే ఎక్కువగా వీరు నకిలీ వార్తలకు, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వాస్తవమైన వార్తలను ఎక్కువగా వ్యాప్తి చేయాలి. అప్పుడైతేనే నకిలీ వార్తలు, వాస్తవ కథల ముందు నిలబడేందుకు ఆస్కారం ఉండదు. నిజం విజయం సాధించాలని నేను కోరుకుంటున్నాను.

**మమతా అగర్వాల్**
**mamta.aggarwal4@gmail.com**

న్యూ ఇండియా సమాచార్ న్యూస్ లెటర్‌ను ప్రతి నెలా పొందుతున్నందుకు నిజంగా నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఆఫ్‌లైన్‌గా చదువుకునేందుకు డౌన్‌లోడ్ రూపంలో ఈ న్యూస్‌లెటర్‌ను అందించగలరని మనవి. భవిష్యత్ అవసరాల కోసం కూడా కాలేజీ లైబ్రరీల్లో ఈ పత్రికలను ఉంచగలరు.

**మిస్. సంలమ్‌గ్వాంగిల్**
**stxaviercollegejalukie@gmail.com**

న్యూ ఇండియా సమాచార్ చాలా బాగుంది. ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తోంది. డౌన్‌లోడ్ విధానంలో దీన్ని అందించగలరు. ఇలా అందివ్వడం ద్వారా ప్రింటవుట్ తీసుకుని, మా కుటుంబ సభ్యులు ఇతరులు(యూపీఎస్‌సీ/ఎంపీఎస్‌సీ విద్యార్థులు) కూడా చదివేందుకు వీలు కలుగుతుంది.

**అనంత పోరే**
**ananta.pore@yashada.org**

# కలిసికట్టుగా మనం విజయం సాధించాలి

**“ఆరోగ్యం అనేది ఒక వ్యక్తికి లేదా కుటుంబం లేదా సమాజం లేదా దేశం మొత్తానికి సంబంధించిన ప్రతి విజయానికి, శ్రేయస్సుకు ఒక ముఖ్యమైన ఆధారం.” భారత్ కరోనా మహమ్మారి అత్యంత క్లిష్ట దశను ఎదుర్కొంటొన్న ఈ సమయంలో ఈ సందేశం ఎంతో అవసరం. మనమందరం కలిసికట్టుగా ఈ సంక్షోభంపై పోరాడి విజయం సాధించాల్సి ఉంది....**

## రెండో దశను ఎదుర్కొనేందుకు సిద్ధమవడం..

ఏప్రిల్ నుంచి కరోనా కేసులు భారత్‌లో మళ్లీ పెరగడం మొదలయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రెండో దశ సంక్షోభ నేపథ్యంలో ఆక్సిజన్ సరఫరాదారులతో, డ్రగ్ తయారీదారులతో, టీకా తయారీదారులతో, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నిపుణులతో ఏప్రిల్‌లో 20 సార్లకు పైగా చర్చలు జరిపారు. చెప్పాలంటే, 10 సమావేశాలు ఏప్రిల్ చివరి 10 రోజుల్లోనే నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యాకు, జపాన్‌కు, అమెరికాకు చెందిన రాష్ట్రాల అధినేతలతో కూడా సమావేశమై కరోనా రెండో దశ పరిస్థితి గురించి వివరించారు. ఈ దశను ఎదుర్కొనేందుకు భారత్ సంసిద్ధంగా ఉందని చెప్పారు. కరోనా రెండో దశ నేపథ్యంలో భారత్ ఎలా సిద్ధమైందో తెలుసుకుందాం...



## ఆక్సిజన్ సహా అవసరమైన అన్ని రకాల ఔషధాలు వేగంగా సరఫరా, టీకాలకు ప్రాధాన్యత

- **టెస్టులు, ట్రేసింగ్, ట్రీట్‌మెంట్‌లకు ప్రాధాన్యం ఇవ్వడం..**

కరోనా కేసులు పెరుగుతోన్న నేపథ్యంలో ప్రధాన మంత్రి ఏప్రిల్ 4న జరిపిన సమీక్షా సమావేశంలో, కోవిడ్ ప్రోటోకాల్ కింద టెస్ట్, ట్రేస్, ట్రీట్‌మెంట్ ఆధారితంగా వైద్య సౌకర్యాలు సరిగ్గా అందించాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని చెప్పారు.

- **ఆర్‌టీ పీసీఆర్ టెస్టులు పెంచాలని ఆదేశం..**

అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిగిన సమావేశంలో, ఏప్రిల్ 11 నుంచి 14 వరకు దేశంలో జరిగిన ‘టీకా ఉత్సవ్’ ద్వారా కరోనా టీకా కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పరీక్షల్లో ఆర్‌టీ పీసీఆర్ పరీక్షల వాటాను 70 శాతానికి పెంచాలని చెప్పారు.






# ఆక్సిజన్ ఉత్పత్తి
## వృద్ధికి సౌకర్యాలను పెంచడం

దేశంలో ఆక్సిజన్‌ను డిమాండ్ పెరిగిన నేపథ్యంలో, ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆక్సిజన్‌ను సమయానికి అనుగుణంగా సరఫరా చేసేందుకు డ్రైవర్లను వంతుల వారీగా పని చేయాలని ఆదేశించింది. దీంతో ఆక్సిజన్ సరఫరాను ఎలాంటి అడ్డంకి లేకుండా నిరంతరం చేపట్టింది. రాష్ట్రాలకు ఆక్సిజన్ వాటాను పెంచడం, ద్రవరూప మెడికల్ ఆక్సిజన్ సరఫరాను చేపట్టడం వంటి ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇతర దేశాల నుంచి ఆక్సిజన్ దిగుమతిని కూడా చేపట్టింది. స్టీల్ కంపెనీలను కూడా తమ నైట్రోజెన్ ట్యాంకర్లను ఆక్సిజన్ ట్యాంకర్లుగా మార్చాలని ఆదేశించింది.

### పరిశ్రమల నుంచి ఇతర దేశాల వరకు భారత్‌కు వెల్లువెత్తిన మద్దతు

**551**

పీఎస్ఏ(ప్రెజర్ స్వింగ్ అడాప్షన్) మెడికల్ ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్లను పీఎం కేర్స్ ఫండ్ ద్వారా ఏర్పాటు

**33**

ఇప్పటికే ప్రారంభమయ్యాయి, మిగిలిన ప్లాంట్లు కూడా ఈ మే నెలలో అందుబాటులోకి వస్తాయి.

**5700**

మిలియన్ టన్నుల (రోజుకు) ద్రవరూప మెడికల్ ఆక్సిజన్‌ను ఆగస్ట్ 2020 వరకు దేశంలో ఉత్పత్తి చేశారు.

- **7 ఏప్రిల్ 2020:** మెడికల్ ఆక్సిజన్ ఉత్పత్తికి 24 గంటల్లోనే లైసెన్సులు జారీ
- **ఏప్రిల్, మే 2020:** రాష్ట్రాలకు ఇచ్చిన సిలిండర్లు 1,02,400
- **20 సెప్టెంబర్ 2020:** ద్రవరూప మెడికల్ ఆక్సిజన్ ధరలు నిర్ధారించడం
- **5 జనవరి, 2021:** 162 పీఎస్ఏ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.201 కోట్లు కేటాయింపు
- **16 ఏప్రిల్ 2021:** 50,000 మిలియన్ టన్నుల ఆక్సిజన్ సరఫరాకు గ్లోబల్ టెండర్లు జారీ
- **18 ఏప్రిల్ 2021:** పరిశ్రమల్లో ఆక్సిజన్ వాడకం నిషేధం ... ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ ప్రారంభం
- **21 ఏప్రిల్ 2021:** 1,27,000 ఆక్సిజన్ సిలిండర్లు ఆర్డర్
- **25 ఏప్రిల్ 2021:** ప్రతి జిల్లాలో ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు

**1,02,400**

ఆక్సిజన్ సిలిండర్లను గత ఏడాది రాష్ట్రాలకు అందించారు. ఆక్సిజన్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు 1,27,000 సిలిండర్లను కూడా అదనంగా అందించారు.

**9250**

మిలియన్ టన్నుల (రోజుకు) ఆక్సిజన్ ఉత్పత్తిని ఏప్రిల్ 2021లో దేశంలో ప్రారంభించారు.

**1,00,000**

పోర్టబుల్ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ కొనుగోళ్లను పీఎం కేర్స్ ఫండ్ నుంచి చేపట్టేందుకు ఆమోదం తెలిపారు.

**500**

ఎక్కువ పీఎస్ఏ ఆక్సిజన్ ప్లాంట్లను డీఆర్‌డీఓ ఏర్పాటు చేస్తోంది. పీఎం కేర్స్ ఫండ్ నుంచి వచ్చే 3 నెలలో వీటి ఏర్పాటు జరుగుతుంది.

# నమ్మకాన్ని మేల్కొపిన సాయుధ దళాలు..

ప్రతి భారతీయుడికి, సాయుధ దళాలు నమ్మకానికి, ఆత్మవిశ్వాసానికి పర్యాయపదంగా నిలుస్తాయి. ఈ సంక్షోభ సమయంలో సమయాన్ని ఆదా చేసేందుకు, సాయుధ దళాలు ఖాళీ అయిన ఆక్సిజన్ ట్యాంకర్లను తమ యుద్ధ విమానాల ద్వారా ఉత్పత్తి ప్లాంట్లకు తరలిస్తున్నాయి.



నావికాదళం కూడా ఆక్సిజన్‌ను రవాణా చేపట్టింది. పలు నగరాల్లో కరోనా రోగులను సంరక్షించేందుకు కోవిడ్ కేర్ కేంద్రాలను కూడా సైన్యం ఏర్పాటు చేసింది. గత రెండేళ్లలో పదవీ విరమణ పొందిన వైద్యరంగ సిబ్బందిని మళ్లీ సేవలందించాలని పిలుపునిచ్చింది.

## రెమ్‌డెసివిర్ ఎగుమతులు రద్దు

- డిమాండ్‌కు అనుగుణంగా రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్‌ను అందుబాటులో ఉంచేందుకు ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని ఎగుమతులను కూడా రద్దు చేసింది. దీని ధరలను కూడా ప్రభుత్వమే నిర్ధారించింది. దీంతో బ్లాక్ మార్కెట్ అవడానికి వీలు లేకుండా చేసింది.
- జనవరి–ఫిబ్రవరి వరకు దేశంలో నెలకు 27–29 లక్షల మోతాదులను ఉత్పత్తి చేశారు. మే వరకు నెలకు 74.10 లక్షల మోతాదులను పెంచుతున్నారు. మహారాష్ట్ర, కేరళ, మధ్యప్రదేశ్, ఢిల్లీతో సహా ఎక్కువగా ప్రభావితమైన 12 రాష్ట్రాలకు ఈ ఇంజెక్షన్ సరఫరా పెంచాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం.

## ముందుకొచ్చిన రైల్వే...

- రాష్ట్రాలకు అవసరమైన ఆక్సిజన్ సరఫరాను చేపట్టేందుకు రైల్వే ప్రత్యేక రైలు 'ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్'ను ప్రారంభించింది.
- 4,000 రైల్వే కోచ్‌లలో ఆక్సిజన్ అందుబాటుతో 64,000 బెడ్లను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రాల డిమాండ్‌కు అనుగుణంగా వీటిని పంపిస్తోంది

- తొలి ఆక్సిజన్ ఎక్స్ ప్రెస్ ఏప్రిల్ 26న ముంబైకి చేరుకుంది. మహారాష్ట్ర, యూపీతో సహా 12 అత్యంత ఎక్కువ ప్రభావితమైన రాష్ట్రాలకు ఆక్సిజన్ సరఫరాను చేపట్టింది.

- **ప్రజల భాగస్వామ్యం ప్రారంభం:** కోవిడ్–19 ప్రోటోకాల్‌లో అవసరమైన వెంటిలేటర్లు, టెస్టింగ్ కిట్లు వంటి వనరులపై సమీక్ష చేపట్టేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల గవర్నర్లతో సమావేశమయ్యారు. కరోనాకు వ్యతిరేకంగా పోరాడటంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని అభ్యర్థించారు. ఏప్రిల్ 20న ప్రజలతో మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కరోనాపై రెండో యుద్ధం చేసేందుకు అంతా సంసిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రజలు కూడా దీనిపై తీవ్రంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

**02**

కరోనా తొలి నాళ్లలో భారత్ లో పీపీఈ కిట్ల కొరత తీవ్రంగా ఉండేది. కానీ, ఇప్పుడు ప్రపంచంలో పీపీఈ కిట్ల ఉత్పత్తిలో భారత్ ర్యాంకు 02.



- **చిన్న నగరాలపై దృష్టి:** చిన్న నగరాల్లో కరోనా రోగులు పెరుగుతుండటంతో, చిన్న, మధ్య తరహా నగరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇంటి నుంచే రోగులకు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ సౌకర్యాన్ని అందిస్తోంది. తాము జారీ చేసిన  చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇంట్లో ఉండే రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఐసీఎంఆర్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలు రాష్ట్రాలను ఆదేశించాయి.

**12000**

2019-20లో కరోనా మహమ్మారి మొదలైన సమయంలో ఉన్న వెంటిలేటర్ పడకలు. నేడు వీటి సంఖ్య 78,000కు పైగా పెరిగింది. భారత్ వెంటిలేటర్ల తయారీలో అతిపెద్ద దేశాల్లో ఒకటిగా ఉంది.

# టీకా

## నివారణ మాత్రమే మందు



అమెరికాలోని ప్రముఖ వైద్య నిపుణుడు, డాక్టర్ ఆంథోని ఫౌచి అభిప్రాయం ప్రకారం, భారత్‌కు చెందిన కోవాగ్జిన్ టీకా కోవిడ్‌కు చెందిన అనేక రూపాంతరాల నుంచి రక్షణ కల్పించగలదు. ఫౌచి చెప్పిన దాని ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో టీకా మాత్రమే కరోనాపై పోరాడటంలో అతి ముఖ్యమైన ఆయుధం.

ఏప్రిల్ 20 వరకు ఉన్న రోగనిరోధకత డేటా ప్రకారం, కోవాగ్జిన్ తొలి మోతాదు తీసుకున్న 93,56,436 మంది ప్రజల్లో కేవలం 4208 మంది మాత్రమే కరోనా బారిన పడ్డారు. అంటే కేవలం 0.04 శాతం మాత్రమే.

కోవిషీల్డ్ తొలి మోతాదు తీసుకున్న తర్వాత 10,03,02,745 మందిలో కేవలం 17,145 మంది మాత్రమే కరోనా బారిన పడ్డారు. వీరు కూడా కేవలం 0.02 శాతంగానే ఉన్నారు. రెండో మోతాదు తీసుకున్న 1,57,32,754 మందిలో కేవలం 5014 మందికి మాత్రమే కరోనా సోకింది. వీరు కూడా కేవలం 0.03 శాతం మాత్రమే ఉన్నారు.

## కోవాగ్జిన్



**17,37,178**

మంది రెండు డోసులు తీసుకున్నారు. వీరిలో కేవలం 695 మందికి మాత్రమే కరోనా సోకింది.

## ఆసుపత్రుల్లో 40 రెట్లు పెరిగిన ఐసోలేషన్, ఐసీయూ పడకలు...




(ఏప్రిల్ 2021 వరకున్న డేటా)

**1.11 శాతం**

భారత్‌లో కరోనా మరణాల రేటు. రెండో దశలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నప్పటికీ, ప్రపంచంలో అత్యంత తక్కువ మరణాలు మన దేశంలోనే ఉన్నాయి.



## రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, కోలుకుంటోన్న వారి సంఖ్య కూడా స్థిరంగా పెరుగుతోంది..




**2400**

**ల్యాబ్‌లు రోజూ 15 లక్షలకు పైగా పరీక్షలను నిర్వహిస్తున్నాయి. జనవరి 30, 2020లో తొలి కరోనా కేసు నమోదైనప్పుడు కేవలం ఒకే ఒక ల్యాబ్ మన దేశంలో ఉండేది.**

# చౌకైన టీకాతో ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమం...



- కరోనా నుంచి ప్రజలను రక్షించేందుకు భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని చేపట్టింది. కేవలం 85 రోజుల్లోనే 10 కోట్ల మందికి టీకా వేసింది. తక్కువ వ్యవధిలోనే ఎక్కువ మందికి టీకా వేసి భారత్ రికార్డు సృష్టించింది.
- ఏప్రిల్ 21, 2021న భారత్ మరో రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 95 రోజుల్లో 13 కోట్లకు పైగా టీకాలు వేసి, వేగవంతమైన టీకా కార్యక్రమంలో ముందంజలో నిలిచింది. అమెరికా ఈ లక్ష్యాన్ని 101 రోజుల్లో సాధించింది. చైనాకు దీన్ని సాధించడానికి 109 రోజులు పట్టింది. ఏప్రిల్ 25, 2021 నాటికి 14 కోట్ల మందికి పైగా ప్రజలు టీకా వేసుకున్నారు.
- వైద్య రంగంలో పని చేసేవారికి టీకా వేయడం ద్వారా కరోనా టీకా కార్యక్రమం భారత్‌లో జనవరి 16, 2021న ప్రారంభమైంది. ఫిబ్రవరి 2, 2021 నుంచి ముందువరుస అత్యవసర పనివారు కూడా టీకా వేసుకోవడం ప్రారంభించారు. 60 ఏళ్లకు పైబడిన వారికి మార్చి 1, 2021 నుంచి టీకా వేస్తున్నారు. 45 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి ఏప్రిల్ 1, 2021 నుండి టీకాను వేయడం మొదలుపెట్టారు.

18 ఏళ్లు , ఆపైబడిన వయసున్న వారు కూడా ఇప్పుడు టీకా వేయించుకోవచ్చు. దేశంలో మూడో దశ టీకా కార్యక్రమం మే 1 నుంచి ప్రారంభమైంది.

ఎవరైతే 45 ఏళ్లు పైబడి ఉంటారో వారు ఏప్రిల్ 1 నుంచి టీకా వేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది.

పని ప్రదేశాల్లో 45 ఏళ్లకు పైబడిన వారికి రోగనిరోధకత పెంచేందుకు టీకా కార్యక్రమాన్ని ఏప్రిల్ 12 నుంచి ప్రారంభించారు.

- దేశీయ కోవాగ్జిన్, కోవిషీల్డ్ లతో పాటు రష్యా స్పుత్నిక్ వీ టీకా కూడా భారత టీకా కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది.
- జూలై 2021నాటికి, 30 కోట్ల మందికి టీకా వేయాలని ప్రభుత్వం నిర్దేశించుకుంది. ప్రపంచంలో 30 కోట్ల మందికి పైగా జనాభా ఉన్న దేశాలు మూడే ఉన్నాయి. అవి భారత్, చైనా, అమెరికాలు.

**16.16**

కోట్ల టీకాలను కేంద్రం ఇప్పటికే రాష్ట్రాలకు ఉచితంగా అందించింది.

**15.22**

కోట్ల టీకా మోతాదులను(రెండు మోతాదులను కలిపి) దేశంలో ఏప్రిల్ 30, 2021 వరకు వేశారు.

## మొదట చేసిన సాయానికి ప్రతిఫలంగా ప్రపంచం మనకి ఇప్పుడు అండగా నిలుస్తోంది...

- కరోనా మహమ్మారి ప్రారంభ రోజుల్లో, అమెరికా, జర్మనీ, రష్యా, జపాన్, కెనడా వంటి చాలా దేశాలకు భారత్ సాయం చేసింది. ఔషధాలను, అవసరమైన ఉత్పత్తులను, హైడ్రాక్సీక్లోరోక్విన్‌ను ఆయా దేశాలకు సరఫరా చేసింది. 'వ్యాక్సిన్ మైత్రి' ద్వారా కోవాగ్జిన్, కోవిషీల్డ్ లను 80కి పైగా దేశాలకు పంపించింది.
- భారత్‌ను చూసి నేర్చుకోవాలని ఇతర దేశాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఆదేశించింది. సాయం చేసినందుకు అమెరికా, భారత్‌కు కృతజ్ఞతలు కూడా చెప్పింది. హనుమంతుడి రూపంలో తమకు సాయం చేశారని బ్రెజిల్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కొనియాడారు.
- కానీ, కరోనా రెండో దశలో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. భారత్‌కు సాయం చేసేందుకు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలన్నీ ముందుకు వచ్చాయి. భూటాన్ నుంచి అమెరికా వరకు, సౌదీ అరేబియా నుంచి జపాన్, బ్రెజిల్ వరకు 40 దేశాలు భారత్ కు అండగా నిలబడ్డాయి.
- అమెరికా భారత్‌కు ఆక్సిజన్ సిలిండర్లను, రెగ్యులేటర్లను, ఎన్–95 మాస్కులను పంపింది. ఔషధాలు, టీకాల తయారీ కోసం అవసరమైన ముడి సరుకులను కూడా రవాణా చేసింది.
- బ్రిటన్ తొమ్మిది కన్‌సైన్‌మెంట్ల ఉపశమన పదార్థాలను, వైద్యపరికరాల సరఫరాలను భారత్‌కు పంపించింది. జర్మనీ మొబైల్ ఆక్సిజన్ ప్లాంట్లను, మాస్క్ లను, ఇతర వైద్య సహాయాన్ని భారత్‌కు అందిస్తోంది.
- సౌదీ అరేబియా, కువైట్‌లు ఆక్సిజన్‌ను భారత్‌కు సరఫరా చేశాయి. ఆస్ట్రేలియా అత్యవసరమైన వైద్య పరికరాలు వెంటిలేటర్లు, చేతి తొడుగులు, మాస్కులు, ఔషధాలను భారత్‌కు పంపిస్తోంది. సింగపూర్, థాయ్‌లాండ్‌లు కూడా ఆక్సిజన్ ట్యాంకర్లను అందిస్తున్నాయి.



# ముందు గెలిచాం...

## కరోనా తొలి దశలో వెనువెంటనే నిర్ణయాలు తీసుకున్నాం..

కరోనా మహమ్మారి తొలి దశ నుంచి రెండో దశ వరకు కేంద్ర ప్రభుత్వం దేశంలో వైద్య సదుపాయాలను మరింత మెరుగు పరిచేందుకు పని చేసింది. కరోనాకు సంబంధించిన ప్రతి ఒక్క కేసును కూడా సునిశితంగా పరిశీలించింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో పాటు భారతీయ వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) బృందం, ఎయిమ్స్, ఇతర వైద్య నిపుణులు 24 గంటల పాటు ఈ పనిలోనే నిమగ్నమయ్యారు. దీనికి అనుగుణంగా ఆసుపత్రులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఆక్సిజన్, ఔషధాలు, టీకాల సరఫరా గురించి నిమిష నిమిషానికి సమాచారాన్ని ప్రజలకు చేరవేశారు. దాంతో పాటు సంబంధిత అధికారులు చేపట్టిన టీకా కార్యక్రమ సమాచారాన్ని కూడా తెలియజేశారు. కరోనాపై జరిగిన తొలి యుద్ధంలో గెలిచినందుకు భారత్‌ను డబ్ల్యూహెచ్ఒ, ఇతర సంస్థలు కొనియాడాయి. ప్రస్తుతం రెండో దశను ధైర్యంతో, ముందస్తు జాగ్రత్తలతో, టీకాతో ఎదుర్కోవాల్సి ఉంది. కరోనా తొలి దశ నుంచి రెండో దశ వరకు మనం ఎలా సంసిద్ధమయ్యామో ఓసారి తెలుసుకుందాం....

- ప్రభుత్వ, సంస్థాగత స్థాయిలో కరోనాపై వెనువెంటనే స్పందించడంలో భారత్ ముందంజలో ఉంది. వుహాన్ వైరస్ జనవరి 7, 2020న ప్రపంచాన్నే వణికించింది. ఆ తర్వాత ఒక్కరోజులోనే అంటే జనవరి 8, 2020న భారత్ మిషన్ సమావేశాన్ని నిర్వహించింది.
- జనవరి 17, 2020 నుంచి భారత్ ఇతర దేశాల నుంచి వచ్చే ప్రయాణికులను తనిఖీ చేయడం ప్రారంభించింది. ఈ తనిఖీ, పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రపంచంలోనే తొలి దేశం భారత్.
- జనవరి 30, 2020న భారత్‌లో తొలి కరోనా కేసు నమోదైంది. వెంటనే యుద్ధప్రాతిపదికన నియంత్రణ తనిఖీ (కంటైన్‌మెంట్ స్క్రీనింగ్) వంటి చర్యలను చేపట్టింది.
- మార్చి 2020 తొలి వారంలో నిపుణుల సూచన మేరకు ప్రజలు గుమిగూడటం నుంచి సామాజిక దూరం పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఎలాంటి కార్యక్రమాలకు తాను కూడా హాజరుకానని చెప్పారు. ఈ మహమ్మారి ప్రారంభ సమయంలో, ప్రపంచానికి భారత్ ఒక ఉదాహరణలాగా నిలిచింది. ఆ సమయంలో దేశంలో 50 కేసులు కూడా లేవు.
- దేశంలో చాలా ప్రాంతాల్లో ఏప్రిల్ నెల నుంచే మాస్కులను ధరించడం

# భారతీయ విధానాన్ని అందిపుచ్చుకున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ

ఆర్‌టీ పీసీఆర్‌తో ర్యాపిడ్ యాంటీజెన్ పరీక్షలు ప్రారంభించిన దేశాలలో భారత్ ఉంది. తొలుత ఈ విధానంపై భారత్ తీవ్ర విమర్శలు పాలైంది. కానీ, ఆ తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తనకు తానుగా ఈ విధానాన్నే అమల్లోకి తెచ్చింది.

తప్పనిసరి అయింది. ఆ తర్వాత జూన్ నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ మాస్కులను ధరించాలని డబ్ల్యూహెచ్ఓ ఆదేశాలు జారీ చేసింది.

- దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన తర్వాత మార్చి 24న పీఎం మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పరిస్థితి తీవ్రతను వివరించిన మోదీ, 'జాన్ హై తో జహాన్ హై' అనే నినాదానికి పిలుపునిచ్చారు. అంటే జీవితం కంటే ఏదీ కూడా ముఖ్యమైనది కాదు అని చెప్పారు. దేశంలో లాక్‌డౌన్ విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పుడు ఏ దేశం కూడా ఇలాంటి చర్యలను ప్రకటించలేదు.
- లాక్‌డౌన్ కాలంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలు కరోనాకు వ్యతిరేకంగా దీపజ్యోతులు వెలిగించాలని, సానుకూల వాతావరణాన్ని వ్యాప్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. లాక్‌డౌన్ కాలంలో కరోనాకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వం దేశంలో వైద్య సదుపాయాలను కూడా అభివృద్ధి చేసింది.
- అన్‌లాక్‌కు కొద్ది రోజులు ముందు, జాతిని ఉద్దేశించి మోదీ మరోసారి ప్రసంగించారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో మరోసారి ఆయన 'జాన్ భీ జహాన్ భీ' అనే నినాదాన్ని గుర్తు చేశారు.
- నవంబర్ 28ను విడుదలైన అధికారిక డేటా ప్రకారం, భారత్‌లో ప్రతి పది లక్షల మందిలో 6,731 మందికి మాత్రమే కరోనా సోకింది. ఇతర దేశాలతో పోలిస్తే ఈ నమోదు సంఖ్య చాలా తక్కువ. అమెరికాలో ఈ కేసులు ప్రతి పది లక్షలకు 40,000గా ఉన్నాయి. యుకెలో ప్రతి పది లక్షలకు 23,361 కేసులు నమోదయ్యాయి. ఫ్రాన్స్ లో ప్రతి పది లక్షలకు 33,424 కేసులు, బ్రెజిల్‌లో 29,129 కేసులు, ఇటలీలో 25,456 కేసులు రికార్డయ్యాయి.
- నవంబర్ 28 డేటా ప్రకారం భారత్‌లో ప్రతి పది లక్షల మందిలో 98 మరణాలే చోటు చేసుకున్నాయి. అమెరికా, బ్రెజిల్, ఫ్రాన్స్, స్పెయిన్, యూకే, ఇటలీలో ఈ మరణాలు 813, 805, 780, 955, 846, 888 గా ఉన్నాయి. పది లక్షల జనాభాను లెక్కలోకి తీసుకుంటే, మరణాల రేటు భారత్‌తో పోలిస్తే ఇతర దేశాల్లోనే 8 నుంచి 9 రెట్లు ఎక్కువగా ఉంది.

## ప్రపంచానికి ఫార్మసీ అయిన భారత్



- కోవిడ్ కాలంలో, భారత్ పెద్ద మొత్తంలో హైడ్రాక్సీక్లోరోక్విన్, ఇతర ఔషధాలను ఇతర దేశాలకు సరఫరా చేసింది. పీపీఈ కిట్లు, మాస్కులను కూడా అత్యధిక సంఖ్యలో విదేశాలకు రవాణా చేసింది. అమెరికా, బ్రెజిల్, ఇతర దేశాలు కరోనా మహమ్మారితో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆ దేశాలకు భారత్ సాయం చేసింది.
- టీకా అభివృద్ధి, తయారీని పరిశీలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లోని జైడస్ బయోటెక్ పార్కును, హైదరాబాద్‌లోని భారత్ బయోటెక్‌ను, పుణేలోని సిరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాను సందర్శించారు.
- దేశీయంగా తయారు చేసిన కోవాగ్జిన్, కోవిషీల్డ్ టీకాలే ప్రపంచంలోనే అత్యంత చౌకగా ఉన్నాయి. కరోనా టీకాల నిల్వ కోసం, సరఫరా కోసం కోల్డ్ చెయిన్ నెట్‌వర్క్ ను ప్రభుత్వం రికార్డు సమయంలో పెంచింది.

## కరోనా తొలి దశలో మనమెలా విజయం సాధించాం...




**32,400**

వెంటిలేటర్లను దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేశారు.

ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు 3.70 కోట్ల ఎన్95 మాస్కులను, 1.60 కోట్ల పీపీఈ కిట్లను అందించాయి.

# కరోనా నుంచి బయటపడేందుకు ఆయుర్వేదం కూడా అత్యంత ముఖ్యం...

**కరోనా నుంచి ప్రజలను కాపాడటంలో భారతీయ పురాతన వైద్య విధానం ఆయుర్వేదం కూడా అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. మహమ్మారి రెండో దశ నేపథ్యంలో, రోగనిరోధకత శక్తిని అపారంగా పెంచేందుకు అవసరమైన సరికొత్త మార్గదర్శకాలను ఆయుష్ మంత్రిత్వ శాఖ జారీ చేసింది.**

## రోగనిరోధకత కోసం అవసరమయ్యేఆయుర్వేద చిట్కాలు..



• ఉదయం పూట చవ్యన్‌ప్రాశ్ ను 10 గ్రాములు(తొలిసారి) తీసుకోవాలి. మధుమేహం ఉన్నవారు చక్కెర లేని చవ్యన్‌ప్రాశ్ వాడాలి.

• తులసి, దాల్చిని, నల్లమిరియాలు, శొంటి, మునగలతో తయారు చేసిన హెర్బల్ టీ లేదా డికాషన్ (కడా)ను రోజుకు రెండు లేదా ఒక పూట తాగాల్సి ఉంది. ఒకవేళ అవసరమైతే రుచి కోసం నిమ్మకాయ రసాన్నిలేదా సహజసిద్ధమైన చక్కెరను కలుపుకోవచ్చు.

• గోల్డెన్ మిల్క్–150 ఎంఎల్ సగం టీ స్పూను పసుపు వేసుకుని మరగబెట్టుకుని రోజుకు ఒకటి లేదా రెండు పూట్ల తీసుకోవచ్చు.

## రోగనిరోధకత శక్తి పెరిగేందుకు అవసరమైన చర్యలు..



• రోజంతా గోరువెచ్చటి నీటిని తాగాలి

• యోగాసనాలు, ప్రాణాయామాలు, ధ్యానాన్ని కనీసం 30 నిమిషాల పాటు సాధన చేయాలి.

• పసుపు, జీర, ధనియాలు, అల్లం వంటివి ఎప్పుడూ వంటల్లో ఉండేలా చూసుకోవాలి.

## మధ్యస్తంగా కోవిడ్–19 లక్షణాలు ఉన్నవారు పాటించాల్సినవి...





**స్వల్పంగా జ్వరం, తలనొప్పి, అలసట, అనారోగ్యం..**

• 15 రోజుల పాటు గోరువెచ్చటి నీటితో రోజుకు రెండుపూట్ల సుదర్శన్ ఘన్‌వటిని 500 ఎంజీలో తీసుకోవాలి.

• 15 రోజులపాటు రోజుకు రెండు పూటలా నాగరాడి కషాయం (20 మి.లీ) తీసుకోవాలి.

**దగ్గు**: 15 రోజుల పాటు తేనెతో మూడు పూటలు సితోఫలాది చూర్ణాన్ని తీసుకోవాలి.

**గొంతునొప్పి**: 15 రోజుల పాటు తేనెతో రోజుకు రెండు పూటల యష్టిమధు చూర్ణాన్ని (1–3 గ్రాములు) తీసుకోవాలి. అవసరం మేరకు ఒకటి నుంచి రెండు బిల్లల వ్యోషది వటిని చప్పరించాలి.

**ముక్కుదిబ్బెడ, రుచి కోల్పోవడం:** అవసరం మేరకు వ్యోషది వటిని రోజుకు 1–2 బిళ్ళలను చప్పరించాలి.

ఆయుర్వేద డాక్టర్ సలహా మేరకు ఈ మోతాదులను, సమయ వ్యవధిని మార్చుకోవచ్చు.

## సాధారణ మార్గదర్శకాలు..





చిటికెడు ఉప్పు, పసుపును కలుపుకుని గోరువెచ్చటి నీటిని పుక్కలించి ఉమ్మివేయాలి. త్రిఫల లేదా యష్టిమధును నీటిలో వెచ్చబెట్టుకుని కూడా పుక్కలించి వేయొచ్చు.

ఔషధ నూనెలు లేదా నువ్వుల నూనె, లేదా కొబ్బరి నూనెను లేదా ఆవు నెయ్యిని రోజుకు ఒకసారి లేదా రెండుసార్లు ముక్కుకు మర్దన చేసుకోవాలి.

పుదీనా లేదా వాము లేదా నీలిగిరి తైలాన్ని లేదా కర్పూరాన్ని రోజుకు ఒకసారి ఆవిరి పట్టించుకోవాలి.

ప్రతి రోజు 7 నుంచి 8 గంటల పాటు నిద్రపోవాలి. పగటి పూట నిద్రను మానుకోవాలి.

వైద్యుడి సూచన మేరకు తులసి ఆకులతో నీటిని మరిగించుకుని తాగాలి.

## పొడి దగ్గు, గొంతు నొప్పి ఉన్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..



- తాజా పుదీనా ఆకులు, వాము గింజలతో నీటిని మరిగించి రోజుకు ఒకసారి ఆవిరి పట్టుకోవాలి.
- ఒకవేళ దగ్గు, గొంతులో అసౌకర్యంగా ఉంటే సహజసిద్ధమైన చక్కెర, తేనెతో లవంగాల పొడిని కలుపుకుని తీసుకోవాలి.
- ఈ జాగ్రత్తలన్నీ సాధారణంగా పొడి దగ్గు, గొంతు నొప్పి ఉన్నప్పుడు తీసుకోవచ్చు. ఒకవేళ ఈ లక్షణాలు మరింత ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించాలి.

## సాధారణ ఆయుర్వేద విధానాలు..



- ముక్కుకు చిట్కాలు – నువ్వుల నూనె లేదా కొబ్బరి నూనె లేదా నెయ్యిను ముక్కు రంధ్రాలకు ఉదయం, సాయంత్రం పూట రాసుకుంటూ ఉండాలి.
- నూనెతో పుక్కిలించు విధానం – ఒక టేబుల్ స్పూన్ నువ్వుల లేదా కొబ్బరి నూనెను నోట్లోకి తీసుకోవాలి. ఆ నూనెను తాగకూడదు. రెండు లేదా మూడు నిమిషాల పాటు అలానే నోట్లోనే ఉంచుకుని పుక్కిలించాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో పుక్కలించి ఉమ్మివేయాలి. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు ఇలా చేయొచ్చు.

# మనల్ని మనం రక్షించుకోవాలంటే జాగ్రత్త ఒకటే మార్గం..



## సామాజిక దూరం పాటించి, టీకాను వేయించుకోండి

కరోనా మహమ్మారి తీవ్రంగా విజృంభిస్తోన్న క్రమంలో, మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా కట్గావ్ తండా గ్రామం నుంచి మనకు సంతోషకరమైన వార్త అందింది. ఈ గ్రామానికి చెందిన ఓ వృద్ధ దంపతులు కోవిడ్-19 నుంచి కోలుకుని విజయవంతంగా బయటపడ్డారు. 105 ఏళ్ల ధీను ఛవాన్, ఆయన భార్య 95 ఏళ్ల మోటాభాయిలు మార్చి చివరిలో కరోనా బారిన పడి స్థానిక ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది రోజుల పాటు ఆసుపత్రి ఐసీయూలో ఉన్న తర్వాత వారు పూర్తిగా కోలుకుని ఇంటికి తిరిగి వెళ్లారు.

మధ్యప్రదేశ్‌లోని మోరెనాకు చెందిన సుమిత్ ధుబే అనే వ్యక్తి రెండు సార్లు కరోనా బారిన పడి విజయవంతంగా కోలుకున్నారు. ఈ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాజాగా సోషల్ మీడియాలో ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. తొలి దశలో భాగంగా తాను గత ఏడాది కరోనా బారిన పడ్డానని, దురదృష్టవశాత్తు రెండో దశలో కూడా తనకు కరోనా పాజిటివ్ అని తేలిందని తెలిపారు. కానీ ఈ రెండుసార్లు కూడా తాను ఇంట్లోనే ఒంటరిగా ఉంటూ జాగ్రత్తలు తీసుకుని పూర్తిగా కోలుకున్నానని చెప్పారు. ఈ వ్యాధిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడమే అత్యంత కీలకమని ఆయన అన్నారు. వైద్యులు చెప్పే అన్ని సూచనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు.

కరోనా అనేది అంటువ్యాధి. కానీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 85 శాతం రోగులు ఇంట్లోనే ఉంటూ కోలుకుంటున్నారు. ఆసుపత్రుల్లో చేరే ప్రతి 15 మంది కరోనా రోగుల్లో కేవలం 10 శాతం మందికి మాత్రమే ఆక్సిజన్ అవసరం పడుతోంది. ఈ మహమ్మారి సమయంలో సరియైన సమాచారం అందిస్తూ కరోనాపై పోరాడటమే అత్యంత కీలకం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, భారతీయ వైద్య పరిశోధన మండలి ఎప్పటికప్పుడూ మార్గదర్శకాలను జారీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. కరోనా వ్యాధి గురించి, వాటి లక్షణాలు, నివారణలు, చికిత్స గురించి మనం మరింత తెలుసుకోవాల్సి ఉంది...



### కరోనా సోకిన రోగులలో అసలు లక్షణాలు లేకపోవడం లేదా స్వల్ప లక్షణాలు..

ఈ కేసులను కేవలం పరీక్షల ద్వారానే గుర్తిస్తున్నారు. ఈ రోగులలో సాధారణంగా ఆక్సిజన్ స్థాయి (SPO2) 94 శాతం వరకు ఉంటుంది.



### రోగులకు ముఖ్యమైన ఆదేశాలు..

ఈ రోగులు కుటుంబానికి దూరంగా ఒంటరిగా ఒక రూమ్‌లో ఉండాలి. ముఖ్యంగా రోగి పెద్దవారైనా లేదా అధిక రక్తపోటు, గుండెకు సంబంధించిన రోగం, కిడ్నీ సమస్య ఉన్నవారైనా తగిన జాగ్రత్తలు పాటించాలి.



రోగులు ఉండే గదిలోకి మంచి గాలి, వెలుతురు వచ్చేలా చూడాలి. స్వచ్ఛమైన గాలి కోసం కిటికీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంచాలి.



ఎప్పుడూ మూడు పొరల మాస్కులను వాడాలి. ఎనిమిది గంటల పాటు దాన్ని వాడిన తర్వాత పారవేయాలి. కరోనా రోగుల దగ్గరికి వెళ్లే వారు ఎన్95 మాస్కులనే వాడాలి.

వాటిని సంక్రమణ రహితంగా మార్చేందుకు ఒక శాతం సోడియం హైపోక్లోరైట్‌ను వాడిన తర్వాత ఈ మాస్కులను బయట పడేయాలి.



రోగులకు తగినంత హైడ్రేషన్ (ద్రవ సంతులత) ఉండేలా సరియైన విశ్రాంతి అవసరం. ద్రవ పదార్థాలను ఎప్పటికప్పుడు తాగుతూ ఉండాలి.



40 సెకన్లకు ఒకసారి సోపుతో చేతులను శుభ్రం చేసుకోవాలి. చేతులను శుభ్రపరుచుకునేందుకు ఆల్కాహాల్ ఆధారిత శానిటైజర్లను వాడాలి.




ఎప్పటికప్పుడు రోగులు స్వతహాగా తమ శరీరంలోని ఉష్ణోగ్రత స్థాయిలను చూసుకోవాలి. ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవాలి. పల్స్ ఆక్సిమీటర్ సాయంతో రోగులు తమ ఆక్సిజన్ స్థాయిలను తెలుసుకోవచ్చు.



## ఇంట్లోనే ఒంటరిగా ఉండాలని సూచించిన రోగుల కోసం...

- ఒకవేళ కరోనా రోగికి లక్షణాలు అసలు లేకపోయినా లేదా స్వల్ప లక్షణాలే చూపిస్తే..
- రోగులు అన్ని రకాల సౌకర్యాలతో ఇంట్లోనే ఒంటరిగా ఉండాలి.
- కరోనా రోగిని చూసుకోవడానికి ఒక వ్యక్తి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. ఐసోలేషన్ కాలంలో, రోగిని సంరక్షించే వారు ఆసుపత్రి వర్గాలను ఎల్లప్పుడూ సంప్రదిస్తూ ఉండాలి.

బీపీ, మధుమేహం, గుండె వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్య, కాలేయం, కిడ్నీల సమస్యలతో బాధపడే 60 ఏళ్లకు పైబడి వారికి కరోనా సోకితే, డాక్టర్ల సూచన మేరకు ఇంట్లోనే ఒంటరిగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలి.

హెచ్ఐవీ, క్యాన్సర్, లేదా ఇతర అవయవాల మార్పిడి జరిగిన రోగులు ఇంట్లో ఒంటరిగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవద్దు. వారికి ఆసుపత్రి చికిత్స అవసరం.

కరోనా రోగులను చూసుకునే వారు, వారితో సన్నిహితంగా ఉండే వారు డాక్టర్ల సూచన మేరకు హైడ్రాక్సీక్లోరోక్విన్‌ను ప్రతిపాదించిన స్థాయిలలో తీసుకోవచ్చు.

అలాగే https://www.mohfw.gov.in/pdf/Guidelinesforhomequarantine.pdf లో ప్రచురించిన మార్గదర్శకాలను అనుసరించాలని కూడా సిఫార్సు చేయబడింది.



### సంరక్షకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

ఎల్లప్పుడూ మూడు పొరల మాస్కును ధరించాలి. రోగి దగ్గరికి వెళ్లేటప్పుడు ఎన్95 మాస్కును పెట్టుకోవాలి. రోగి దగ్గరికి వెళ్లి వచ్చిన తర్వాత వెంటనే  చేతులను శుభ్రం చేసుకోవాలి. సీపీసీబీ మార్గదర్శకాల ప్రకారం బయో-మెడికల్ వ్యర్థాలను సరియైన ప్రదేశంలో పారవేయాలి.



### హోమ్ ఐసోలేషన్ ఎప్పుడు ముగుస్తుంది..

లక్షణాలున్నా, లక్షణాలు లేకపోయినా కరోనా రోగుల హోమ్ ఐసోలేషన్ కరోనా పాజిటివ్ తేలిన తర్వాత 10 రోజులకు ముగుస్తుంది. లేదా మూడు రోజులు వరుసగా జ్వరం లేకపోయినా హోమ్ ఐసోలేషన్ అవసరం ఉండదు.



### లక్షణాలు లేని లేదా స్వల్ప లక్షణాలున్న రోగులకు చికిత్స...

కరోనా రోగులు వైద్యుడిని ఎప్పటికప్పుడూ సంప్రదిస్తూనే ఉండాలి. ఏమైనా కష్టంగా, అసౌకర్యంగా అనిపించినా వైద్యులను సంప్రదించాలి. వైద్యుల సూచన మేరకు ఇతర వ్యాధుల ఔషధాలను కూడా తీసుకోవచ్చు. జ్వరం, ఎప్పుడూ ముక్కులు కారుతుండే జలుబు, దగ్గు అనేవి కరోనా లక్షణాలు. ఈ రోగులు క్రమం తప్పకుండా రోజుకు రెండు లేదా మూడుసార్లు గోరువెచ్చటి నీటిని తీసుకుంటూ, ఆవిరి పట్టుకోవాలి. రోజుకు నాలుగు సార్లు 650 ఎంజీలో పారాసిటమల్ టాబ్లెట్‌ను తీసుకున్నా కూడా ఒకవేళ జ్వరం ఉంటే వైద్యుడిని వెంటనే సంప్రదించి ఇతర ఔషధాలను తీసుకోవాలి.

ఆక్సిజన్ స్థాయిలు తక్కువగా ఉన్నా లేదా శ్వాస తీసుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఆసుపత్రిలో చేరాలి. వైద్యుల నుంచి సూచనలు తీసుకోవాలి.

### రెమ్‌డెసివిర్

లేదా మరే ఇతర ఔషధాన్ని అయినా వైద్యుల పర్యవేక్షణలోనే తీసుకోవాలి. మీకు మీరుగా ఇంట్లోనే ఉంటూ రెమ్‌డెసివిర్‌ను అసలు తీసుకోవద్దు.

### ఎప్పుడు చికిత్స అవసరం..

- శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైనప్పుడు
- ఆక్సిజన్ స్థాయిలు పడిపోయినప్పుడు
- ఛాతినొప్పి తరుచుగా వస్తూ ఉన్నప్పుడు
- రోగులు మానసికంగా సరిగ్గా లేనప్పుడు
- తీవ్రమైన లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే వైద్య సలహాలు అవసరం

### సంబంధిత అధికారుల విధులు...

- ఐసోలేటెడ్ పేషెంట్లు (గృహ స్వీయ నిర్బంధంలోకి వెళ్లిన రోగులను) ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలి.
- రోజూ గృహ స్వీయ నిర్బంధంలో ఉన్న రోగుల ఆరోగ్యాన్ని పరీక్షించాలి.
- కోవిడ్–19 పోర్టల్‌లో, సంబంధిత యాప్‌లలో రోగుల వివరాలను నవీకరిస్తూ ఉండాలి.
- గృహ స్వీయ నిర్బంధంలో ఉన్న రోగులు కోవిడ్ నిబంధనలను ఉల్లంఘిస్తే లేదా ఒకవేళ వైద్యం అవసరమైతే వెంటనే రోగులను ఆసుపత్రులకు తరలించే కార్యక్రమాలు చేపట్టాలి.

# అందరికీ ఆరోగ్యం

***2014లో దేశంలో సరికొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత, మొట్టమొదటిసారి వైద్య రంగంలో సమూల మార్పులను చేపట్టింది. ఇంతకు మునుపు ఎన్నడూ ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి శ్రద్ధ చూపించలేదు. కొత్త ఆసుపత్రులను, మెడికల్ కాలేజీలను నిర్మించడం, వైద్య సౌకర్యాలను అందించడం ద్వారా మొత్తంగా వైద్య మౌలిక సదుపాయాల్లో సమగ్ర మార్పు చేపట్టేందుకు ప్రభుత్వం పలు రకాల చర్యలు తీసుకుంటోంది. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం పలు పథకాలను కూడా ప్రవేశపెట్టింది. దీంతో గ్రామాల్లో, చిన్న నగరాల్లో, పెద్ద పెద్ద నగరాల్లో సమతుల అభివృద్ధి చేపడుతూ ఆరోగ్య రంగానికి ఊతమిస్తోంది.***

సాంప్రదాయకంగా వైద్య రంగంలో మౌలిక సదుపాయాలను ప్రజలకు చేరవేయడంలో గత ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయి.. అందరికీ సార్వత్రిక వైద్య సేవలు కల్పించడంలో కూడా వెనుకబడింది. ఇందువల్ల, దేశంలో మారుమూల ప్రాంతాల్లో ఉండే ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. సమర్థవంతమైన వైద్య సేవకులు లేదా మౌలిక సదుపాయాలు కూడా వీరికి అందడం లేదు. దీనికి చెక్ పెట్టేందుకు మొట్టమొదటిసారి కేంద్ర ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేసింది. నిధుల కేటాయింపుల్లో అధిక భాగం వైద్య రంగానికే కేటాయించింది. ఈ రంగానికి కేటాయింపులను 137 శాతం పెంచింది.

## అంచనాలను అందుకోవడం

దేశంలో తొలి కరోనా కేసు జనవరి 30, 2020న వెలుగులోకి వచ్చినప్పుడు, పరీక్షలు చేసేందుకు ఒకే ఒక్క సదుపాయం మాత్రమే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, పుణేలో ఉండేది. ప్రస్తుతం కరోనా పరీక్షలు చేసేందుకు దేశవ్యాప్తంగా 2486 ల్యాబులు అందుబాటులోకి వచ్చాయి. ఈ అంటురోగాన్ని తొలి దశలోనే అరికట్టడం, చికిత్స కోసం అవసరమైన సౌకర్యాలను అందించేందుకు వైద్య సదుపాయాలను వేగంగా ఏర్పాటు చేయడం వంటి రెండే లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుంది. దీని కోసం 2021–22 బడ్జెట్‌లో 'ప్రధాన మంత్రి ఆత్మనిర్భర్ స్వస్థ్ భారత్ యోజన' కింద ప్రత్యేక కేటాయింపులను కూడా చేసింది.

### కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అవసరమైన అన్ని మార్పులు చేసేందుకు ప్రాధాన్యత..

**137 శాతం**

వైద్య రంగం కోసం బడ్జెట్‌లో పెంచిన కేటాయింపులు. ప్రభుత్వం ప్రాధాన్యతలను ఇది తెలియజేస్తోంది.

**80 శాతం**

మొత్తాన్ని పీఎం కేర్స్ ఫండ్ నుంచి టీకా కార్యక్రమం తొలి దశ కోసం ఖర్చు చేశారు. వెంటిలేటర్లు, ఆక్సిజన్ ప్లాంట్ల కోసం ప్రత్యేకంగా గ్రాంట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.



### వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఈ నాలుగు రంగాలపై ప్రత్యేక శ్రద్ధ...




01 – వ్యాధుల వ్యాప్తిని అడ్డుకునేందుకు శుభ్రత పాటించవలసిన అవసరాన్ని గురించి ప్రచారం చేయడం

02 – పేద ప్రజలకు తక్కువ ఖర్చులో, సమర్థవంతమైన చికిత్స అందించేందుకు సౌకర్యాలు ఏర్పాటు

03 – వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు కృషి, వైద్య కూటమిలో నాణ్యతను మెరుగుపర్చడం

04 – అడ్డంకులను అధిగమించేందుకు వేగవంతమైన విధానంలో పనిచేయడం

# పేద ప్రజలకు ఉచిత చికిత్సను అందించే భరోసా...



**6.3** కోట్ల మంది ప్రజలు అంతకుముందు ప్రతి ఏడాదీ వైద్య చికిత్సలకు పెద్ద మొత్తంలో ఖర్చులను భరించలేక దారిద్ర్య రేఖ దిగువకు పడిపోయేవారు.

**10.74** కోట్ల కుటుంబాలు అంటే దేశంలో 50 కోట్ల మంది జనాభా పీఎంజేఏవై–ఆయుష్మాన్ భారత్ యోజన కిందకు వచ్చారు. వారికి ఈ పథకం కింద రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సలను ప్రభుత్వం అందిస్తోంది.

7,676 జన్ ఔషధి కేంద్రాల ద్వారా 90 శాతం వరకు ఔషధాలు చౌక ధరల్లో అందుబాటులో ఉన్నాయి. ఈ కేంద్రాల వద్ద కేవలం ఒకే ఒక్క రూపాయికి శానిటరీ న్యాప్‌కిన్లు కూడా దొరుకుతున్నాయి..

బేర్–మెటల్ స్టెంట్లు రూ.7,260కే లభ్యమవుతున్నాయి. డ్రగ్ ఎల్యుటింగ్ స్టెంట్లు (డీఈఎస్)తో సహా మెటాలిక్ బయోడీగ్రేడబుల్ స్టెంట్‌ను రూ.29,600కే కొనుగోలు చేయొచ్చు. స్టెంట్ల ధరలను ప్రభుత్వం 85 శాతం వరకు తగ్గించింది.

- 22 రాష్ట్రాల్లో 50కి పైగా ప్రాజెక్టులను చేపట్టడం ద్వారా పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.
- ప్రధాన్ మంత్రి మాతృత్వ వందన యోజన కింద పిల్ల తల్లులకు రూ. 6,000ను ప్రభుత్వం ఇస్తోంది. ఈ పథకం ద్వారా ప్రతి ఏడాది 51 లక్షల మందికి పైగా మహిళలు లబ్ది పొందుతున్నారు.
- పిఎంజెఏవై–ఆయుష్మాన్ భారత్ యోజన కింద పేద ప్రజలకు చికిత్స అందించేందుకు రూ. 700 కోట్లకు పైగా ఖర్చు చేసింది.



నాటికి క్షయను పూర్తిగా రూపుమాపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**2025**

2030 నాటికి క్షయ రహిత ప్రపంచాన్ని నిర్మించాలన్నది ఐక్యరాజ్యసమితి లక్ష్యం. అలాగే, భారత్ కూడా 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా రూపుమాపాలని నిర్ణయించుకుంది. క్షయ రహిత భారత్ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే ఒక వ్యూహాత్మక ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ ప్రతిష్టాత్మకమైన లక్ష్యాన్ని చేరుకునేందుకు తొలి మూడేళ్లలో ప్రభుత్వం రూ.12,000 కోట్లను ఖర్చు చేసింది.

## స్వచ్ఛ్ భారత్ అభియాన్ కింద పారిశుధ్య కార్యకలాపాలను పెంచడం...

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

దేశంలోని చాలా గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయి. ఏప్రిల్ 20, 2021 వరకు దేశంలో 11 కోట్లకు పైగా మరుగుదొడ్లను నిర్మించారు.

**22** దేశంలో వైద్య విద్యను ప్రోత్సహించేందుకు 22 ఎయిమ్స్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్టికల్ 370ను రద్దు చేసినప్పటి నుంచి జమ్ము, కశ్మీర్‌లో 2 ఎయిమ్స్ ను, 9 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపించింది.

- కరోనా మహమ్మారి సమయంలో 50,000కు పైగా ఆరోగ్యం, సంక్షేమ కేంద్రాలు ప్రారంభమయ్యాయి.
- టెలిమెడిసిన్ సేవల ద్వారా 10 లక్షల మందికి పైగా ప్రజలు లబ్ధి పొందారు.
- 2014లో మెడికల్ కాలేజీల్లో ఉన్న 52,000 గ్రాడ్యుయేట్, 30,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పోస్టులను, ప్రస్తుతం 85,000, 40,000 సీట్లకు పెంచారు.
- 1947 నుంచి 2014 వరకు 381 మెడికల్ కాలేజీలనే ప్రారంభించగా.. 2014–20 మధ్య కాలంలో గణనీయంగా 184 మెడికల్ కాలేజీలను ప్రభుత్వం నెలకొల్పింది.




## ప్రతి బిడ్డకు టీకాను వేయడం..

దేశంలో పిల్లలందరికీ 12 రకాల వ్యాధుల నుంచి రక్షించేందుకు 'ఇంద్రధనుష్' అనే బృహత్తర టీకా కార్యక్రమాన్ని చేపట్టింది ప్రభుత్వం. ప్రభుత్వం బడ్జెట్ లో ప్రకటించిన మేరకు 50,000 మందికి పైగా పిల్లలకు ఈ మిషన్ ద్వారా న్యూమోకాకల్ టీకా వేస్తున్నారు.

**3.70** కోట్ల పిల్లలు, సుమారు 92 లక్షల మంది గర్భిణీ స్త్రీలు మిషన్ ఇంద్రధనుష్ కింద టీకాను వేయించుకున్నారు. ■



నవ భారత నిర్మాణంలో
7 సంవత్సరాలు

# నవ భారతం
## ప్రగతి పథంలో

**కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని దేశం, ఇప్పుడు సమగ్రాభివృద్ధి దిశగా పయనిస్తోంది. ఇందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది.**

భారత్‌లో 65 శాతం జనాభా 35 కంటే తక్కువ వయసున్న వారే. వారికి సహజసిద్ధంగానే కొన్ని ఆకాంక్షలుంటాయి. అభివృద్ధిలో భారత దేశాన్ని సరికొత్త స్థాయిలకు తీసుకెళ్లాలనే కోరిక ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజన్ అయిన 'నవ భారతం, శ్రేష్టమైన భారతం' లక్ష్యం కూడా యువత కోరుకునే విధంగా సుసంపన్నమైన, సురక్షితమైన, ప్రగతిశీల వారికి అందించాలనే.. కరోనా మహమ్మారి సమయంలో కూడా నవ భారత నిర్మాణం కొనసాగుతోంది.



“మా దేశ ప్రయోజనాల కోసమే. దేశానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని తెలుసుకుంటూ మనం పెరిగాం. ఇదే మన భావాజాలం. మనం జాతీయ విధానంలో నుంచే రాజకీయాల పాఠాలు నేర్చుకున్నాం. మన రాజకీయాల్లో జాతీయ విధానం అనేది అత్యంత ఉన్నతమైనది. ఈ రాజకీయాలను లేదా జాతీయ విధానాన్ని ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉంది అంటే... మనం జాతీయ విధానాన్నేఎంచుకోవాలని మన విలువలు మనకు పాఠాలు నేర్పించాయి. ఆ తర్వాతే రాజకీయాలు. మన భావాజాలం ఎల్లప్పుడూ ‘సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్’ అనే దానినే చర్చించడం మనకెంతో గర్వకారణం. ఇదే విధానంపై మనం ఆధారపడి బతుకుతున్నాం”

– **ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

**విధానాల రూపకల్పనలో నిర్ణయాలు, అభివృద్ధి కోసం త్వరితగతిన చర్యలు తీసుకోవడం, గ్రామాలు, పేద ప్రజల విషయంలో సానుభూతి, సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా అభివృద్ధి, జీవన ప్రమాణాలు మెరుగుపరచడం వంటివి నవ భారత విజయానికి సోపానాలుగా నిలుస్తున్నాయి.**

20వ శతాబ్దమంతా రాజకీయాలే అగ్రగామిగా రాజ్యమేలాయి. కానీ 21వ శతాబ్దం పూర్తిగా సాంకేతికతతో పరిఢవిల్లనుంది. భారతదేశంలో మంచి పాలనను అందించేందుకు సాంకేతికత అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రోడ్డుమ్యాప్‌ను రూపొందించారు. భారత్ వేగవంతమైన అభివృద్ధితో ప్రపంచ కమ్యూనిటీని తన వైపుకి తిప్పుకోవడమే కాకుండా, పలు అంతర్జాతీయ వేదికలపై దేశ స్థాయిని పెంచుతోంది. సాంకేతికతను సమర్థవంతంగా వాడుకోవడం ద్వారా కరోనా మహమ్మారి కాలంలో ఉన్నా దేశ పురోగతికి ఎలాంటి ఆటంకం కలుగలేదు. లాక్‌డౌన్ కాలంలో పేద ప్రజలు తేలికగా తమకు కావాల్సినవి పొందగలిగారు. దేశంలో తొలి దశ వ్యాప్తి చెందినప్పుడు కరోనాపై వ్యతిరేకంగా పోరాడటమే లక్ష్యంగా ప్రభుత్వం వైద్య సౌకర్యాలను రికార్డు సమయంలో పెంచింది. కరోనా రెండో దశ దేశాన్ని అతలాకుతలం చేస్తున్నప్పుడు ప్రభుత్వం ‘జాన్ భీ జహాన్ భీ’ అనే నినాదానికి పిలుపునిచ్చింది. ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రథమ లక్ష్యమని, మరేదీ ముఖ్యం కాదని పేర్కొంది. ఈ మహమ్మారి కాలంలో, సాంకేతికతను సమర్థవంతంగా వాడుకోవడం ద్వారా కరోనా పోరులో వేగవంతమైన ఫలితాలను పొందగలుగుతున్నాం.

ఈ కొత్త శతాబ్దంలో సాంకేతికత ప్రాముఖ్యతను తేలికగా తెలుసుకోవచ్చు. ఇలా తెలుసుకోవడం దేశంలోనే మొట్టమొదటిసారి. ప్రభుత్వానికి చెందిన పథకాలు సమాజంలో ఉన్న పేద వారికి నేరుగా చేరుతున్నాయి. భారతీయ అభివృద్ధికి సైన్సు, టెక్నాలజీలు అత్యంత ముఖ్యమైనవి. పరిపాలన సంస్కరణలు, విద్యుత్‌లో స్వావలంబన, రైల్వేను మెరుగు పరచడం, అవినీతిని పరీక్షించడం, పన్నుల పారదర్శకత, జి.ఎస్.టి పథకం ఆవిష్కరణ, నైపుణ్యాల భారత్, అంకుర భారతం, డిజిటల్ భారతం, రైతులకు, మహిళలకు సంక్షేమ పథకాలు, విద్యా రంగంలో సవరణలు, సైన్యాన్ని ఆధునీకరించడం, ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన ప్రాజెక్టులు వాస్తవరూపం దాల్చాయి.

అభివృద్ధికి సూచికగా గత కొన్నేళ్లలో పలు ప్రాజెక్టులు పూర్తయ్యాయి. లఢాఖ్ లాంటి ప్రదేశం ఉంటుందని ఎవరు ఊహించారు, –30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద పంపు నీరు అందుతుందని ఎవరనుకున్నారు? బ్రహ్మపుత్ర నదిపై బోగిబీల్ వంతెన రికార్డు సమయంలో పూర్తవుతుందని, 26 ఏళ్లుగా వాయిదా పడిన అటల్ టన్నెల్ ఆరేళ్లలో పూర్తవుతుందని ఎవరనుకుంటారు? ఎల్‌పిజి, విద్యుత్, రోడ్లు వంటి వనరులు గత కొన్నేళ్లలో ప్రతి గ్రామానికి చేరుకోవడం సాధ్యమవుతుందని ఎవరు ఊహిస్తారు? 11 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణంతో దేశాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగామార్చాలని ఎవరు ఆలోచిస్తారు? జన్ ధన్ యోజన కింద బ్యాంక్ ఖాతాలు తెరిచి, 40 కోట్ల మంది పేద ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాలు అందించాలని ఎవరు అనుకుంటారు? ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాల ద్వారా 50 కోట్ల మందికి పైగా ప్రజలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యాలు అందించేందుకు సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను దేశానికి అందిస్తారని ఎవరు అనుకుంటారు? సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులను రుణ భారాల నుంచి బయటపడేయనున్నట్టు ఎవరు ఆలోచిస్తారు? పాఠశాల విద్యార్థులు అపూర్వమైన ఆవిష్కరణలను రూపొందించి, ప్రపంచంతో పోటీపడతారని ఎవరు ఊహిస్తారు? అంకుర భారతం లాంటి పథకాల ద్వారా దేశ యువత ఉద్యోగాలిచ్చేవారిగా మారతారని ఎవరికి తెలుసు? బోడో, బ్రూ-రియాంగ్ ఒప్పందాల ద్వారా ఈశాన్య భారతంలో స్థిరత్వాన్ని,



**"జనాభాలో సగం మందికి పైగా జనాభా 27 ఏళ్ల కంటే తక్కువగా ఉన్నవారే కావడంవల్ల భారతీయ జనాభా కూడా అభివృద్ధికి అనుకూలంగా ఉంది. నూతన భారత నిర్మాణంలో వీరు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారు."**

శాంతిని తీసుకొస్తారనిఎవరనుకున్నారు? మొట్టమొదటిసారి విమానయాన పటంలో సిక్కిం ఉంటుందని ఎవరు ఊహించారు?

ఆర్టికల్ 370ను రద్దు చేస్తారని? దేశంలో ట్రిపుల్ తలాక్ ను నిషేధిస్తారనీ? శాంతి, సామరస్య వాతావరణంతో రామ దేవాలయ నిర్మాణాన్ని ప్రారంభిస్తారని? కరోనా సంక్షోభ కాలంలో ఆత్మనిర్భర్ మంత్రంతో భారత్‌ను, ప్రజలను ముందుకు తీసుకెళ్లే నాయకత్వం ఉందని? మారుతున్న, విభిన్న భారతానికి ఉదాహరణగా ఉరీ వైమానిక దాడిని లేదా బాలాకోట్ వైమానిక దాడిని చేపట్టడం... ఇవన్నీ కూడా భారత ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాత్మక చర్యలకు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.

## భారత్‌కు సరికొత్త ఉషోదయం

ప్రజల ఆకాంక్షలు ఆర్థికాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తూ... పటిష్టమైన విధానం ద్వారా మంచి పాలనను అందించేలా

పని ప్రదేశాల్లో ఏప్రిల్ 12 నుంచి 45 ఏళ్లకు పైబడిన అందరికీ రోగనిరోధకతను చేపడుతోంది.
**ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, మీ కలలకు అనుగుణంగా నవ భారతం ఎలా ఉండబోతుందో తెలుసుకోగలరు...**
https://m.youtube.com/watch?v=G768OYT5QSY

సాయపడుతున్నాయి. మెజారిటీ వ్యక్తుల అభిప్రాయం కాకుండా ఏకాభిప్రాయానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' అనే నినాదం అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కీలకంగా నిలుస్తోంది.

దేశాన్ని పేదరికం, అవినీతి, కుల వ్యవస్థ, మతతత్వం నుంచి బయటపడేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నవ భారతమంటే యువత కంటోన్న కలలకు అనుగుణంగా జాతిని నిర్మించడం. దేశ జనాభాలో 65 శాతం మంది వరకు 35 ఏళ్ల లోపువారే ఉన్నారు. మహిళలకు సాధికారికత కల్పించడం. నవ భారత దేశంలోని పేద ప్రజలకు స్ఫూర్తిదాయకంగా అవకాశాలు కల్పిస్తూ, వారికి అండగా నిలుస్తోంది. ప్రజలు తమకు ప్రయోజనం

## నవ భారతాన్ని గురించి యువత ఏమనుకుంటోంది




**"ఆధునిక సమాజ రూపకల్పనలో సాంకేతికత పాత్రను కొట్టివేయలేం. మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను మాత్రమే సాంకేతికత ప్రభావితం చేయడం లేదు. దౌత్యాన్ని నిర్వహించేందుకు ఉత్ప్రేరకంగా నిలుస్తూ.. ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థలకు మార్గనిర్దేశంగా ఉంటోంది."**

చేకూర్చేవారిని ఇష్టపడే పాతకాలపు మనస్తత్వాన్ని విడనాడారు.

## మన జాతీయ విధానానికి సాంకేతికతే మూలస్తంభం

సమస్యలకు సరైన పరిష్కారాలు కనుక్కోవాలన్న దృక్పథం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీది. ప్రధాని కృషి వల్ల ఆధునిక టెక్నాలజీ ద్వారా, సుపరిపాలన సాధ్యమవుతోంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశంలో డిజిటల్ లావాదేవీలు బాగా పెరిగాయి. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సాంకేతికత విధానాలకు ప్రాధాన్యత ఇస్తోన్న దేశాలలో భారత్ ఒకటి. వ్యవసాయ రంగంలో కూడా సాంకేతికత, కృత్రిమ మేధ (ఎఐ) పేదరికాన్ని తగ్గించేందుకు, రైతుల జీవితాలను మెరుగు పరిచేందుకు, దివ్యాంగుల జీవితాలను సులభతరం చేసేందుకు ఉపయోగపడుతోంది.

ఉద్యోగం కోరుకునే వారిగా కాకుండా... ఉద్యోగం సృష్టించే వారిగా ఎదగాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరింత మంది ప్రజలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా, జి.ఎస్.టి ఒక మైలురాయిగా నిలుస్తోంది. ఇది ఫ్రీల్యాన్సర్లను, సేవా సంస్థలను దాని పరిధి కిందకు తెస్తోంది. అటల్ టింకరింగ్ ల్యాబ్ లు, అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా దేశంలోని పది లక్షల మంది పిల్లలను నూతన ఆవిష్కరణ కర్తలుగా




"కరోనా మహమ్మారి దేశాన్ని కుదిపేసినప్పుడు, ప్రధానమంత్రి, పార్లమెంట్ సభ్యుల జీతాలను తగ్గించి ప్రజా శ్రేయస్సు ముఖ్యమనే సందేశాన్ని ఇచ్చారు."

తీర్చిదిద్దుతోంది.

ప్రతి ఒక్కరి జీవితంలో డిజిటల్ టెక్నాలజీ ప్రభావం ఉంది. బ్యాంకింగ్ రంగాన్ని తీసుకుంటే, ప్రజల వేతనాలు నగదు రూపంలో కాకుండా నేరుగా వారి ఖాతాల్లోకే పడుతున్నాయి. ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారానే వేతనాల బదిలీ జరుగుతోంది. మొబైల్ ప్రస్తుతం ఎన్నో అవకాశాలను అందిస్తోంది. కంపెనీలు తమ ఉపాధి సేవల నిబంధనలను, షరతులను మారుస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీని వాడాలని ప్రభుత్వం పలు పథకాల ద్వారా ప్రోత్సహిస్తోంది. దేశంలో తీసుకొచ్చిన కార్మిక సంస్కరణలు దేశం వేగవంతమైన అభివృద్ధికి బాటను వేస్తున్నాయి.

### ప్రపంచ నాయకత్వ పాత్ర పోషించడానికి సరైన సమయం

దేశంలో పునరుత్పాదకత విద్యుత్‌ను పెంచేందుకు భారత్ ఎంతో ఉన్నతమైన, స్వచ్ఛందమైన పునరుత్పాదకత లక్ష్యాలను స్వచ్ఛందంగా నిర్దేశించుకుంది. పారిస్ వాతావరణ ఒప్పందానికి ఒక రూపం ఇచ్చేందుకు భారత్ ముఖ్యమైన పాత్ర పోషించింది. అంతర్జాతీయ సౌర కూటమిని ప్రారంభించింది. పర్యావరణ పరిరక్షణ కోసం తీవ్రంగా కృషి చేస్తోంది. ప్రపంచ నూతనావిష్కరణ సూచీలో తమ ర్యాంకులను నిరంతరం పెంచుకుంటోన్న అతి కొద్ది దేశాల్లో భారత్ ఒకటిగా ఉంది. భారత్ ఈ సూచీలో 48వ ర్యాంకును సాధించింది. గత కొన్ని సంవత్సరాలుగా వార్షిక తలసరి ఆదాయం రూ.78,000 నుంచి రూ.1.25 లక్షలకు పెరిగింది. వ్యవసాయం రంగంలోని ప్రతికూల వృద్ధి రేటు తిరిగి కోలుకుని సానుకూలంగా వృద్ధి సాధిస్తోంది, పన్ను చెల్లింపుదారుల సంఖ్య రెండింతలకు పైగా పెరిగింది. జాతీయ రహదారుల నిర్మాణం రోజుకు 12 కి.మీల నుంచి 37 కి.మీలకు పెరిగింది. అంతేకాక గ్రామాల్లో రోడ్ల నిర్మాణం కూడా రోజుకు 70 కి.మీ నుంచి 130 కి.మీలకు ఎగిసింది.

రైల్వే లైన్ల విద్యుద్దీకరణలో 3,000 కి.మీల నుంచి 13,000 కి.మీలను అధిగమించింది. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. ఆప్టికల్ ఫైబర్ల నెట్‌వర్క్ కూడా మెరుగైంది. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ 99.6 శాతానికి చేరుకోవడంతో, దేశంలోకి అత్యధికంగా ఎఫ్‌డీఐల వెల్లువ కొనసాగింది. పలు వృద్ధి సూచీకలలో భారత్ ర్యాంకు కూడా పెరిగింది. జీవన సౌలభ్య సూచికలో భారత్ ర్యాంకింగ్ 2014లో



"నవ భారతాన్ని నిర్మించాలన్న సంకల్పంతో ప్రభుత్వం స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంతో ప్రారంభించింది. ఆ తర్వాత ఇది డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలను (భారత్‌లోనే తయారీకి) కలుపుకుంది. ప్రస్తుతం ఇది అత్యంత ఉత్సాహభరితమైన, కీలక దశ అయిన స్వావలంబన భారత్‌ను, లోకల్ ఫర్ వోకల్‌ను కూడా తాకింది... "

142 ఉంటే, ప్రస్తుతం 63 ర్యాంకుకు మెరుగుపడింది. ప్రపంచ బ్యాంకు విద్యుత్ సులభత సూచీలో భారత్ ర్యాంకు 2014లో 99 ఉంటే, అది 2018లో 26వ స్థానానికి పెరిగింది. ప్రపంచ పోటీతత్వ సూచికలో కూడా భారత్ ర్యాంకింగ్ స్వల్ప వ్యవధిలోనే 71వ స్థానం నుంచి 58వ స్థానానికి ఎగిసింది. ప్రపంచ ఆర్థిక ఫోరమ్‌కు చెందిన ప్రయాణ, పర్యాటక పోటీతత్వ సూచీలో భారత ర్యాంకింగ్ 65 నుంచి 34వ స్థానానికి మెరుగుపడింది. 'బాధ్యతాయుతమైన, ప్రజాబలం కల ప్రభుత్వం సమయానుకూల నిర్ణయాల ద్వారా త్వరిత పురోగతి సాధ్యమవుతోంది. కరోనా సమయంలో కూడా ప్రభుత్వం, మహమ్మారిని ఎదుర్కోవడానికి అన్ని చర్యలు తీసుకుంటోంది. భారతదేశం ఏదైనా సంకల్పించిందంటే, దాన్ని సాధించడం కోసం అన్ని విధాలా కృషి చేస్తుందని ఎన్నోసార్లు నిరూపితమైంది. మన స్వాతంత్ర్య సమరం నేర్పిన పాఠం కూడా ఇదే. సోహన్ లాల్ ద్వివేదీ అనే కవి వ్రాసి, స్వాతంత్ర్య పోరాటానికీ, గాంధీజీకీ అంకితం ఇచ్చిన 'ఐకమత్యమే బలం' అనే పద్యం...

**चल पड़े जिधर दो डग, मग में**
**चल पड़े कोटि पग उसी ओर**
**गड़ गई जिधर भी एक दृष्टि**
**गड़ गए कोटि दृग उसी ओर** ■




# భారతీయ ఇంజనీరింగ్ సామర్థ్యపు అద్భుతం

**ప్రతి ఒక్క భారతీయుడు అభివృద్ధి కోసమే ఎదురుచూస్తారు. ప్రస్తుత ప్రభుత్వం నవ భారతానికి చెందిన ఈ స్ఫూర్తిని అర్థం చేసుకుని, 137 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు అనుగుణంగా దేశాన్ని మరింత ముందుకెళ్లేలా చేస్తోంది. తొలి ఐదేళ్లలో మోదీ ప్రభుత్వం అభివృద్ధికి నోచుకోకుండా ఎన్నో దశాబ్దాలుగా మూలన పడిన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసింది. ఆ తర్వాత రెండేళ్లలో సరికొత్త రికార్డులను సృష్టించింది. దీంతో పనులను ఎక్కడా కూడా ఆపకుండా.. దేశాన్ని తలవంచుకోకుండా చేసింది..**

"ఈ రహదారి నిర్మించకపోతే, నేను మా అమ్మమ్మ వాళ్ల ఇంటికి ఎలా వెళ్లేదాన్నోనని ఇప్పటికీ ఆశ్చర్యపోతుంటా." కశ్మీర్ వ్యాలీ రేసి పట్టణానికి చెందిన తాన్వి అనే పాప నవ్వుతూ పలికిన మాటలివి. "మేము రైల్వేకు చాలా రుణపడి ఉన్నాం. వారి కారణంగానే ఇప్పుడు ఇక్కడ కమ్మరి మార్కెట్ ఉంది. మా పిల్లలకు ఉపాధి కూడా లభిస్తోంది."అని దోధాంబ్‌కు చెందిన అబ్దుల్ కరీమ్ లోహర్ అంటాడు. ఉద్ధమ్‌పూర్–బారముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టు తమకు అదృష్టవశాత్తు వచ్చిందని, ఎక్కువ దూరాలు నడవాల్సిన ఇబ్బందులు తప్పాయని, ఈ ప్రాంతంలో దుకాణాలు, హోటళ్లు అందుబాటులోకి వచ్చాయని రాంబన్ జిల్లాకు చెందిన ఖియాజ్ అహ్మద్ కత్‌మత్ చెప్పారు. ఒకవేళ రైల్వే ఇక్కడికి రాకపోయింటే, రోడ్లు తమకు చేరుకునేందుకు సుమారు 20 ఏళ్ల సమయం పట్టేదని ట్రక్కు డ్రైవర్ కుల్దీప్ చెప్పారు. కానీ ఇప్పుడు ప్రతి గంటకు ప్రయాణికుల కోసం ఒక రైలు ఉంది. రైల్వే ప్రాజెక్టు కేంద్ర పాలిత ప్రాంతం జమ్ము, కశ్మీర్‌లో సామాన్య ప్రజలకు సంతోషాన్ని తీసుకొస్తోంది. ఇది కేవలం పేద ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చడమే కాకుండా.. ఈ ప్రాంతంలోని పేద, అనారోగ్యంతో ఉన్న స్కూల్ పిల్లలకు కూడా సాయం చేస్తోంది. ఈ ప్రాంతంలోని యువతకు ఉపాధి అవకాశాలను అందిస్తోంది.

జమ్ము, కశ్మీర్ అభివృద్ధికీ, శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి సంకేతంగా ఉద్ధమ్‌పూర్–బారముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టు నిలుస్తోంది.



# ప్రయాణ వ్యవధి తగ్గింపు..

**వంతెన పొడవు**

**1,315 మీటర్లు**

**ప్రాజెక్టు వ్యయం**

**రూ. 27,949 కోట్లు**

## 359 మీటర్ల ఎత్తు

చీనాబ్ నదిపై నిర్మించిన ఈ ఆర్చ్ వంతెన ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వంతెన. పారిస్(ఫ్రాన్స్)లోని ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎక్కువ ఎత్తులో ఈ వంతెనను నిర్మించారు.

## 28,660 మిలియన్ టన్నుల ఉక్కు

1,315 మీటర్ల పొడవుతో డిజైన్ చేసిన ఈ వంతెన జీవితకాలం 120 ఏళ్లు. భారత్‌లో మొట్టమొదటిసారి ఈ వంతెనను డిఆర్‌డిఒ సహకారంతో పేలుళ్లను తట్టుకునేలా నిర్మించారు.

చీనాబ్ నదిపై అతిపెద్ద సవాలుగా మారిన ఈ ఆర్చ్ వంతెననిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. ఈ వంతెన కశ్మీర్ లోయను దేశంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానిస్తోంది. ఆగస్ట్ 2022 నుంచి ఈ వంతెనపై రైళ్లు గంటకు 100 కి.మీల వేగంతో పరుగులు పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నేరుగా రైల్వే మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ ఖర్చు రూ. 27,949 కోట్లు. ఈ ప్రాజెక్టు 272 కి.మీల రైల్వే లింక్ హిమాలయాల మీదుగావెళ్తుంది. లోతైన లోయలు ఈ రైల్వే లింక్‌కు సవాలుగా నిలుస్తున్నాయి. ఈ లింకును పూర్తి చేసేందుకు 927 వంతెనలు, 38 టన్నెళ్లను నిర్మిస్తున్నారు. ఇదే సమయంలో ఈ ప్రాజెక్టు కోసం 205 కి.మీల పొడవైన రోడ్డును కూడా ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు మార్గం ఆ ప్రాంతంలో ఉన్న 1.5 లక్షల మంది ప్రజలకు లబ్ది చేకూరుస్తుంది.

"రైల్వేల వల్ల సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు వల్ల ప్రభుత్వం సౌకర్యాలను, జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ నదిపై ఆర్చ్ వంతెనను ఏర్పాటు చేసింది. ఆ ప్రాంతంలోని ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు రోడ్డు నెట్‌వర్క్ నిర్మాణాన్ని కూడా చేపట్టింది. ఈ ప్రాజెక్టులోని ఆర్చ్ వంతెన నిర్మాణం పూర్తయింది" అని కేంద్ర రైల్వే మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

### ఈఫిల్ టవర్ కన్నా ఎత్తుగా ఆర్చ్ వంతెన..

నిర్మాణంలో రంగంలో మైలురాయిగా నిలిచే కత్రా-బనిహాల్ సెక్షన్‌పై నిర్మించిన 1.3 కి.మీ పొడవైన వంతెన ఎత్తు 359 మీటర్లు. ఇది ఫ్రాన్స్ లోని ఈఫిల్ టవర్ కన్నా ఎత్తయినది. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వంతెన అయిన చీనాబ్ వంతెన అత్యాధునిక టెక్నాలజీతో పూర్తి చేశారు. ఈ వంతెన మొత్తం పొడవు 1,315 కి.మీలు. మొత్తంగా 17 పరిధులున్నాయి. ప్రధాన ఆర్చ్ పరిధి పొడవు 467 మీటర్లు. దీని బరువు 10,619 మిలియన్ టన్నులు. రేసిలోని ఈ ప్రాంతం భూకంపం సంభవించే జోన్-4 కిందనున్నాయి. కానీ ఈ వంతెనను అత్యధిక తీవ్రత జోన్-వీలో భూకంపాలు తట్టుకునేలా నిర్మించారు. ఈ వంతెన నిర్మాణంలో 28,660 మిలియన్ టన్నుల ఉక్కును వాడారు. 1,315 మీటర్ల పొడవు ఉన్న ఈ వంతెన జీవనకాలం 120 ఏళ్లు. అత్యధిక తీవ్రమైన భూకంపాలను తట్టుకునేలా ఈ వంతెన నిర్మాణం జరిగింది. భారత్‌లో మొట్టమొదటిసారి వంతెన అతుకులను పరీక్షించేందుకు అరే ఆల్ట్రాసోనిక్ టెస్టింగ్ మెషిన్‌ను వాడారు. ఈ వంతెన అతిపెద్ద పునాది ఎస్-4 పరిమాణంలో ఫుట్‌బాల్ మైదానంలో మూడువంతులు. నదివ్యాప్తంగా 915 మీటర్ల పొడవైన కేబుల్ క్రేన్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద కేబుల్ క్రేన్. వంతెనను నిర్మించేందుకు ఈ క్రేన్ సాయం చేయనుంది. వంతెన నిర్మాణంలో 10 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు, 66,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేపట్టారు. ''ఈ అనుసంధాన ప్రాజెక్టులు రాష్ట్ర రూపురేఖలనే పూర్తిగా మార్చేస్తాయి. చీనాబ్ నదిపై నిర్మించిన ఈ అద్భుతమైన రైల్వే వంతెన చిత్రాలను నేను చూశాను. ఇటువంటి నిర్మాణం చూశాక, గర్వంతో ఎవరు మాత్రం ఉప్పొంగిపోయి తలెత్తుకుని నిలబడరు. వచ్చే రెండు, మూడేళ్లలో రైల్వే నెట్‌వర్కుతో వ్యాలీని అనుసంధానించనుంది," అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

ఈ రైల్వే లింక్ ''ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్" అనే కలను సాకారం చేస్తుంది. చీనాబ్ నదిపై నిర్మించిన ఈ ఐకానిక్ ఆర్చ్ వంతెన కశ్మీర్ లోయను దేశంలోని ఇతర ప్రాంతాలకు కలుపుతోంది. సాయుధ దళాలకు ఈ రైల్వే లైను ఎంతో ఉపయోగంగా ఉంటుంది. రెండు అంతర్జాతీయ సరిహద్దులకు ఇది వ్యూహాత్మక ప్రాధాన్యతను కలిగి ఉన్న ఈ రైల్వే లైను జమ్ము, కశ్మీర్‌లోని మారుమూల ప్రాంతాలకు కూడా అన్ని వేళలా రవాణా సౌకర్యాలను అందించి ప్రజల సమయాన్ని ఆదా చేస్తుంది. అంతేకాక ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో పర్యాటక పరిశ్రమను అభివృద్ధికి తోడ్పడి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలను పెంచనుంది. ■



నవ భారత నిర్మాణంలో
7 సంవత్సరాలు

## సాంకేతికతతో సాధ్యమవుతున్న మార్పు

### అరుదైన సాంకేతిక విజయం

# పంపు నీరు

*వెళ్ళడానికి కష్టతరమైన ప్రాంతాలు, నీరు గడ్డకట్టే ఉష్ణోగ్రత ఉండే లధాఖ్ లాంటి ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్ మంచినీటిని అందిస్తోంది.*

## లధాఖ్ లో మైనస్ 30 డిగ్రీల ఉష్ణోగ్రతలో

−30 డిగ్రీలు, −40 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాల్లో పంపు నీటిని (ట్యాప్ వాటర్‌ను) అందించడం ప్రపంచంలోని చాలా అభివృద్ధి చెందిన దేశాలకే పెద్ద సవాలుగా ఉంది. ఇంత తక్కువ ఉష్ణోగ్రతల్లో కుళాయి నీరు గడ్డ కట్టి, సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ప్రపంచంలో చాలా ప్రాంతాల్లో రష్యాలోని సిబేరియా, అమెరికాలోని టెక్సాస్, చికాగో వంటి ప్రాంతాల్లో శీతాకాలంలో కొన్ని వారాల పాటు కుళాయి నీటి సరఫరా ఆగిపోతుంది. ఇన్ని సవాళ్లు, ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్‌లోని లధాఖ్ ప్రాంతంలో ప్రభుత్వం −30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద కూడా కుళాయి నీటిని సరఫరా చేస్తూ ప్రభుత్వం యొక్క ముందుచూపుకూ, భారత్ లోని ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానానికీ తార్కాణంగా నిలుస్తోంది. ప్రతిష్టాత్మక పథకం జల్ జీవన్ మిషన్ ద్వారా ఈ నీటి సరఫరా సాధ్యమైంది.

**దేశంలో ప్రతి ఇంటికి సురక్షితమైన మంచి నీటిని అందిస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటపై ఆగస్ట్ 15, 2019న హామీ ఇచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు జల్ జీవన్ మిషన్ను అధికారులు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు.**

- శీతాకాలంలో, నదులు, సరస్సులలో పైన చాలా వరకు నీరు గడ్డకడుతుంది. పై భాగం గడ్డకట్టినప్పటికీ, కింద నీరు మాత్రం ద్రవ రూపంలోనే ఉంటుంది. ద్రవరూపంలో ఉన్న ఈ నీటిని ఇన్‌ఫిల్ట్రేషన్ టెక్నిక్ సాయంతో ఇళ్లకు సరఫరా చేస్తున్నారు..
- నది నీటిని తాగేందుకు వీలుగా మార్చి, ఆ నీటిని ఓవర్‌హెడ్ ట్యాంకులో నిల్వ చేస్తారు. అలా నిల్వ చేసిన నీటిని భూమి కింద లోతుగా వేసిన పైప్‌లైన్ల ద్వారా ఇళ్లకు సరఫరా చేస్తారు. సౌర విద్యుత్ తో ఈ నీరు ఎప్పుడూ వెచ్చగా ఉండేలా చూస్తారు.
- నీటిని ముందుగా నిర్దేశించిన సమయంలో ఇళ్లకు సరఫరా చేస్తారు. స్టోక్, నాంగ్, ఫయాంగ్ వంటి గ్రామాలకు నీరును ఈ విధానం ద్వారానే సరఫరా చేస్తున్నారు.
- శీతాకాలంలో నీరు గడ్డ కట్టి పైపులు పగిలిపోకుండా భూమికి ఉపరితలం కింద మూడు లేదా నాలుగు అడుగుల లోతులో మంచి నీటిని సరఫరా చేసే పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తారు. ఇన్సులేటెడ్ పైపులను వాడటం వల్ల నీరు గడ్డకట్టదు.

## జల్ జీవన్ మిషన్ ప్రత్యేకతలు..

**2024** నాటికి దేశవ్యాప్తంగా ఉన్న **19.20** కోట్ల ఇళ్ళకు కుళాయి నీటిని సరఫరా చేయాలని మిషన్ లక్ష్యం.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి **2019** వరకు **3.23** కోట్ల కుటుంబాలకు మాత్రమే కుళాయి నీరు అందుతోంది.

జల్ జీవన్ మిషన్ కింద **4** కోట్లకు పైగా కుటుంబాలకు కుళాయి నీరు సరఫరా అవుతోంది.

**అన్ని ఇళ్ళకు కుళాయి నీటిని సరఫరా చేస్తోన్న తొలి రాష్ట్రంగా గోవా చరిత్రలోకి ఎక్కింది. ఈ ఘనత సాధించిన రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.**





# వృక్షాల తరలింపుతో

# వేగవంతమవుతున్న రహదారుల నిర్మాణం

**అభివృద్ధి ప్రాజెక్టుల వేగం తగ్గడానికి పర్యావరణ అనుమతులనేవి అడ్డంకిగా నిలుస్తున్నాయి. దీంతో చాలా జాతీయ రహదారులు, ఎక్స్ ప్రెస్‌వేలు, గ్రీన్ ఎక్స్ వేల నిర్మాణం దీర్ఘకాలం నిలిచిపోయేవి. ఆమోదం పొందిన ప్రాజెక్టు నిర్మాణం వల్ల నరకవలసిన చెట్ల సంఖ్యకు, సమానంగా చెట్లను నాటాలన్న నియమం ఉంది. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం ఈ విధానాన్నే మార్చివేసింది. ప్రస్తుతం ప్రతి ప్రాజెక్టులో వృక్షాల తరలింపు అనేది ముఖ్యమైన భాగంగా మారింది. భారత్ లో మొదటి శ్రేణి పట్టణ ఎక్స్ ప్రెస్ వే – 29 కిలో మీటర్ల ద్వారకా ఎక్స్ ప్రెస్ వే నిర్మాణానికి 12,000 వృక్షాలను తరలించారు.**

- భారత్ మాల ప్రాజెక్టు కింద, 2025 నాటికి రూ.3.10 లక్షల కోట్ల ఖర్చుతో 22 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో ఢిల్లీ–ముంబై ఎక్స్ ప్రెస్‌వే కూడా ఉంది. ఈ ఎక్స్ ప్రెస్‌వే పూర్తయితే 1,320 కి.మీల ప్రయాణం 24 గంటల నుంచి 13 గంటలకు తగ్గుతుంది. వృక్షాల తరలింపు అనే సాంకేతికత ప్రతి ప్రాజెక్టులో కలిసి ఉంది.
- ఈ కొత్త టెక్నాలజీ అభివృద్ధికి మార్గం వేస్తుంది. జీవావరణాన్ని, పర్యావరణాన్ని ఇది సంరక్షిస్తోంది. పర్యావరణం విషయంలో మానవత్వం చూపించేందుకు ఇంతకంటే పెద్ద సహకారం మరొకటి ఉండదు. చెట్లు నరకడాన్ని ఇది అరికడుతోంది. దేశం కూడా పురోగతి దిశలో పయనిస్తోంది.
- ఒక్క చెట్టును ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించడానికి రూ.25,000 ఖర్చు అవుతోంది. ద్వారకా ఎక్స్ ప్రెస్‌వేలో 12,000 చెట్లను ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి మార్చారు. అంటే 84 శాతం విజయాన్ని సాధించారు.
- చెట్లను ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించే సమయంలో, తొలుత రసాయనాలను చెట్లపై చల్లుతారు. వేర్లు దెబ్బతినకుండా చెట్ల చుట్టూ తవ్వుతారు.
- ఆ తర్వాత వేర్లకు ఎరువులు వేస్తారు. బురదలో ఒక సరిహద్దును ఏర్పాటుచేసి ఆ చెట్టును ఉంచుతారు. అలా 20–25 రోజుల పాటు ఉంచుతారు. ఆ తర్వాత వేర్లతో పాటు మట్టిని కలిపి మూటకడతారు.
- దానికదే తట్టుకుని నిలబడేంత వరకు అంటే 15 రోజుల పాటు అలా ఉంచుతారు. మెషిన్ల సాయంతో ఈ చెట్లను ఎక్కడికైనా తరలిస్తారు.
- జియోట్యాగింగ్‌ను, జీఐఎస్ ఆధారిత వెబ్ సాయంతో నిఘావ్యవస్థను, ప్రాంతాన్ని, అభివృద్ధిని, చెట్ల నిర్వహణను హరిత్ పథ్ యాప్ ద్వారా చేపడతారు.

## 37

కి.మీ జాతీయ రహదారులను ప్రతిరోజూ నిర్మిస్తున్నారు. 2014లో 12 కి.మీలనే నిర్మించేవారు.

## 1,37, 625

కి.మీల వరకు జాతీయ రహదారుల పొడవు 7 ఏళ్లలో పెరిగింది. అంతకుముందు ఇది 91,287 కి.మీలుగానే ఉండేది.

## ఫాస్టాగ్ అమలు

జాతీయ రహదారుల టోల్‌ప్లాజాల వద్ద పెద్ద పెద్ద క్యూలైన్ల నుంచి విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టింది.

## కొత్త మోటారు వాహన చట్టం

2030 వరకు మన రోడ్లపై ప్రమాదాలను పూర్తిగా నివారించడానికి చట్టాన్ని రూపొందించారు.



**7 సంవత్సరాలు**
నవ భారత నిర్మాణంలో

## సాంకేతికతతో సాధ్యమవుతున్న మార్పు

5 దశాబ్దాల ఎదురుచూపుల తర్వాత

# కొల్లం బైపాస్

### కేరళలో వెలుగులు చిందించింది



"గ్రామాలతో నగరాలను కలిపేందుకు మాత్రమే మేము ఫ్లై ఓవర్లను, రోడ్లను నిర్మించడం లేదు. ఈ వంతెనలు సరికొత్త విజయాలతో కోరికలను, అవకాశాలతో ఆశలను, ఆనందంతో అంచనాలను అందిస్తున్నాయి."

### ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన ప్రాజెక్టులకు ఆశలు..

ఎంతో కాలంగా ఆలస్యమవుతోన్న చాలా ప్రాజెక్టులు గత కొన్నేళ్లలో త్వరితగతిన పూర్తయ్యాయి. దీనిలో ఎంతో మంది కోరిన బార్మర్‌లోని రిఫైనరీ ఉంది. 56 ఏళ్లుగా జాప్యమైన ప్రాజెక్టులలో సర్దార్ పటేల్ సరోవార్ డ్యామ్, 65 ఏళ్ల ఆలస్యమైన బన్సాగర్ ప్రాజెక్టు, అస్సాంలోని 16 ఏళ్ల నాటి బోగిబీల్ వంతెన్ ప్రాజెక్టులున్నాయి. "ప్రతిబంధకాలు, జాప్యమవడాలు, అధికారుల చుట్టూ తిరగడం" అనే సంస్కృతికి ఇక ముగింపు పలికినట్టేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

కేరళలో జనవరి 15, 2019లో కొల్లం బైపాస్‌ను ప్రారంభించే సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన మాటలివి. దేశంలో రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఇవి సరికొత్త ఉత్సాహాన్ని అందిస్తున్నాయి. కేరళకు వెలుపల ఉన్న ప్రజలు ఈ ప్రాజెక్టుకు ఎందుకంత ప్రాధాన్యత అని ఆశ్చర్యపోతారు? కానీ కొల్లం బైపాస్ అంతకుముందు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గత కొన్నేళ్లుగా జాప్యమవుతోన్న అభివృద్ధి ప్రాజెక్టులకు సంకేతంగా ఉంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తి చేసింది. ఈ పదమూడున్నర కి.మీల పొడవైన బైపాస్ అలప్పుళ, తిరువనంతపురం మధ్య దూరాన్ని తగ్గిస్తుంది. 2019లోనే ఈ ప్రాజెక్టు పూర్తయింది.

## హల్దియా-వారాణసి జల మార్గాలు

### తూర్పు భారతదేశంలో ఉన్న లోతట్టు జలాల భారీ సామర్థ్యాన్ని వెలికితీయడం

గతంలో, నదీ జలాల గుండా ప్రయాణించే నౌకలే పెద్ద ఎత్తున ప్రజానీకానికి జీవనాధారంగా ఉండేవి. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జల మార్గాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. దీంతో వీటి పురోగతి మూలన పడింది. మోదీ ప్రభుత్వం నూతన భారత విజన్ కోసం సముద్ర జలాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి కోసం రేయింబవళ్లు పనిచేస్తోంది.



### సరుకు రవాణా ఛార్జీలు తగ్గితే వస్తువులు చౌకగా అందుబాటు

తూర్పు భారతానికి ప్రయోజనం చేకూర్చేలా, లోతట్టు జలాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి హల్దియా-వారాణసి జల మార్గాలు కీలకంగా ఉన్నాయి. ఇవి ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో గణనీయమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి.

వారాణసి, హల్దియా మధ్య ప్రారంభించిన జల మార్గాల ద్వారా సరుకు రవాణా ఖర్చు భారీగా తగ్గిపోతోంది. హల్దియాను మల్టిమోడల్ టర్మినల్‌గా మార్చే ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉన్నాయి. భవిష్యత్‌లో జల మార్గాలను బంగ్లాదేశ్‌తో అనుసంధానిస్తోంది.

**హల్దియా–వారాణసి జల మార్గాలు...**

| పొడవు | ఖర్చు | |
|---|---|---|
| 1390 కిలోమీటర్లు | Rs. 4200 కోట్లు | ట్రయల్ రన్‌లో భాగంగా, వారాణసి నుంచి హల్దియా వరకు ఆగస్ట్ 2016లో మారుతీ కార్ల కన్‌సైన్‌మెంట్‌ను తరలించారు. |

ప్రస్తుతం 111 జల మార్గాలు అందుబాటులో ఉన్నాయి. 2014లో ఇవి కేవలం 5 మార్గాలుగానే ఉండేవి. 24 రాష్ట్రాల్లో మొత్తంగా జాతీయ రహదారుల పొడవు 20,275 కి.మీలుగా ఉంది. ■




# అటల్ టన్నెల్:

## వ్యూహాత్మక ఆర్థిక శక్తికి సూచిక

రోహ్‌తాంగ్‌లోని లేహ్–మనాలి అనుసంధానిస్తూ నిర్మించిన భారీ సొరంగ ప్రాజెక్టు 26 ఏళ్ల నాటి నుంచి ఉన్న కల. ఈ కలను కేవలం ఆరేళ్లలో కేంద్ర ప్రభుత్వం పూర్తి చేసింది. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమైన ప్రాధాన్యత ఇవ్వడంతో ఇది పూర్తయింది. భారత్ స్వావలంబన సాధిస్తుందనే దానికి ఇదిఒక ఉదాహరణగా నిలిచింది. ప్రస్తుతం ఆసియాలోనే అతిపెద్ద సొరంగ మార్గం, జోజిలా టన్నెల్‌పై ప్రభుత్వం పనిచేస్తోంది. ఇది స్థానిక ప్రజల జీవితాలను సులభతరం చేయడమే కాకుండా.. సరిహద్దు ప్రాంతాలకు సాయుధ దళాలు చేరుకోవడానికి సాయం చేస్తుంది.

- శీతాకాలంలో తీవ్ర హిమపాతాలతో రోహ్‌తాంగ్ పాస్ సమీపంలోని మనాలి-లెహ్ జాతీయ రహదారి ఐదు నుంచి ఆరు నెలల పాటు పూర్తిగా మూతపడుతుంది. ఈ ప్రాంతానికి దేశంలోని ఇతర ప్రాంతాలకు మధ్య అనుసంధానం పూర్తిగా తెగిపోతుంది. కానీ, ప్రస్తుతం ఈ రోడ్డు ఏడాదంతా తెరిచే ఉంటుంది.
- మనాలి లెహ్ జాతీయ రహదారి నుంచి బైపాస్ రోహ్‌తాంగ్ పాస్ వరకు ఉన్న సొరంగ నిర్మాణం ప్రస్తుతం పూర్తయింది. కేంద్ర ప్రభుత్వ ముఖ్యమైన ప్రాధాన్యతలలో ఒకటిగా ఈ సొరంగం ఉండటంతో దీని కల సాకారమైంది. ఈ సొరంగాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది అక్టోబర్ 3న జాతికి అంకితం ఇచ్చారు.
- ఈ సొరంగానికి మే 26, 2002న మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి శంకుస్థాపన చేశారు. రోడ్డు మార్గంలో వెళ్లి దీనికి శంకుస్థాపన చేశారు. కానీ ఆ తర్వాత ప్రభుత్వాలు దీనికి అంత ప్రాముఖ్యతను ఇవ్వలేదు. అయితే 2014లో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం దీనికి అతి ముఖ్యమైన ప్రాధాన్యతను ఇచ్చింది.

### అటల్ టన్నెల్‌కు ఎందుకంత ప్రాముఖ్యత..?



లధాఖ్‌కు భారత సాయుధ దళాలను తరలించేందుకు అటల్ టన్నెల్ నిర్మాణం ఎంతో సాయం చేస్తుంది. ప్రస్తుతం శీతాకాలంలో ఆయుధాలను, పరికరాలను తేలికగా ఈ ప్రాంతానికి సరఫరా చేయొచ్చు.

- అటల్ టన్నెల్‌ను 10,171 అడుగుల ఎత్తులో నిర్మించారు. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద, అతిపొడవైన రోడ్డు సొరంగం ఇది.
- ఒకే గొట్టం, రెండు వరుసలుగా ఉండే ఈ సొరంగం కనీస మట్టం 5.525 మీటర్లు ఉండేలా ప్రభుత్వం ఆమోదించింది.
- ఈ సొరంగంలో సెమిట్రాన్స్ వర్స్ సిస్టమ్, అగ్నిప్రమాదాలను అరికట్టే వ్యవస్థ, వెలుతురు కోసం లైట్లు, పర్యవేక్షణ వ్యవస్థ, అధునాత ఎలక్ట్రో-మెకానికల్ విధానం ఉన్నాయి.



### జోజిలా: ఆసియాలోనే అతిపెద్ద సొరంగ రహదారి

- ఆసియాలోనే అతిపెద్ద సొరంగ రహదారి జోజిలా టన్నెల్ నిర్మాణం గత ఏడాదినే ప్రారంభమైంది. ఈ సొరంగ నిర్మాణం తర్వాత, శ్రీనగర్, ద్రాస్, కార్గిల్, లెహ్ ప్రాంతాలు శీతాకాలంలో కూడా ఇతర ప్రాంతాలకు అనుసంధానమై ఉంటాయి.
- జోజిలా పాస్‌కి కింద 3,000 మీటర్ల ఎత్తులో ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణంతో ఈ ప్రాంతాల్లో ప్రయాణ సమయం 3 గంటల నుంచి కేవలం 15 నిమిషాలకు తగ్గిపోతుంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.7,000 కోట్లుగా ఉంది. రక్షణ వ్యూహాలను మరింత బలోపేతం చేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. ■

7 సంవత్సరాలు నవ భారత నిర్మాణంలో

**సాంకేతికతతో సాధ్యమవుతున్న మార్పు**

# బోగిబీల్ వంతెన..

## అస్సాంకు ఉజ్వల భవిష్యత్

బోగిబీల్ వంతెన వేగంగా పూర్తవడం అభివృద్ధి చెందుతోన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో సాంకేతికత వాడకం పెరుగుతుందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. దేశాభివృద్ధి పయనంలో సాంకేతికత వాడకం కీలకమైనదిగా ఉంది. తూర్పునుంచి ఈశాన్యం, దక్షిణ భారతం వరకు దేశవ్యాప్తంగా ఇలాంటి విజయవంతమైన కథలు చాలానే ఉన్నాయి. అస్సాంలో ఏర్పాటు చేసిన బోగిబీల్ వంతెన దేశంలోనే అతిపెద్ద రైలు, రోడ్డు వంతెనగా ఉంది. అదేవిధంగా తమిళనాడులోని రామేశ్వరాన్ని మండపంతో కలిపే దక్షిణాదిలోని పంబన్ సముద్ర వంతెన భారత దేశాన్ని తిరిగి నిర్మించనుంది.

**4.94**

కి.మీ పొడవైన వంతెన ధెమాజీ, డిబ్రుగఢ్ జిల్లాల మధ్య దూరాన్ని 500 కి.మీల నుంచి 100 కి.మీలకు తగ్గిస్తుంది.

1965 నుంచి బోగిబీల్ వంతెన నిర్మించాలనే డిమాండ్ ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 30 లక్షల బస్తాల సిమెంట్ను వాడారు. మధ్యలో 39 (గర్డర్లు), 125 మీటర్ల పొడవు పరిధులున్నాయి. ఇటీవల కాలంలో దేశంలోని ఆధునిక సాంకేతికతకు అద్దం పడుతూ భారతీయ రైల్వే పూర్తి చేసిన ప్రాజెక్టులలో ఇది ఒకటి.

**5,900 కోట్లు**

ఈ రైలు, రోడ్డు వంతెన నిర్మించేందుకు అయిన ఖర్చు. ఈ వంతెన కింద భాగంలో డబుల్ రైల్వే లైన్, పై భాగంలోమూడు వరుసల రోడ్డు నెట్వర్క్ ఉంటుంది. ఈ మార్గంలో పెద్ద పెద్ద సైనిక ట్రక్కులు కూడా తేలికగా ప్రయాణించగలవు.

# పంబన్ సముద్ర వంతెన..

## తమిళనాడు అభివృద్ధికి సరికొత్త ఉత్తేజం



తమిళనాడులో నిర్మాణంలో ఉన్న కొత్త పంబన్ సముద్ర వంతెన ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కానుంది. 105 ఏళ్ల నాటి వంతెనను ఇది భర్తీ చేయనుంది. స్పాన్ టెక్నాలజీ సహకారంతో నిర్మిస్తోన్న దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన ఇది.

పంబన్ సముద్ర వంతెన కేవలం రైళ్లు త్వరగా వెళ్లేందుకు మాత్రమే కాక, మరింత సరుకు రవాణాకు కూడా ఉపయోగపడుతుంది. ప్రతి ఏడాది లక్షల మంది పర్యాటకులు రామేశ్వరం, ధనుష్కోటిని సందర్శిస్తూ ఉంటారు. త్వరలో ప్రారంభం కాబోతున్న ఈ పంబన్ వంతెన వల్ల పర్యాటకం మరింత వృద్ధి సాధించనుంది. ■



# భారతీయుల కలలకు రెక్కలు...

## సామాన్య వ్యక్తికి కూడా చేరువైన విమాన ప్రయాణం

**" విమానంలో సాధారణ చెప్పులు వేసుకున్న వ్యక్తులు కూడా ప్రయాణించేలా చేయడమే నా లక్ష్యం "**

- విమాన టిక్కెట్ ధరలను తగ్గించి దేశంలో ఉన్న సామాన్య ప్రజలకు కూడా విమానయానాన్ని అందుబాటులోకి తేవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. అతికొద్ది సమయంలోనే ఆయన సంకల్పం వాస్తవరూపం దాల్చింది. ప్రస్తుతం సామాన్య ప్రజానీకం అత్యంత తక్కువగా రూ.2,500 కే విమాన టిక్కెట్లను కొనుగోలు చేస్తున్నారు.
- ఉడాన్ పథకం కింద, ప్రతి ఒక్కరికీ చౌకైన విమాన ప్రయాణాన్ని అందించాలని ప్రభుత్వం నిర్దేశించుకుంది. దీనికి అనుగుణంగా ఈ ప్రతిష్ఠాత్మక పథకం కింద విమానంలో ఒక్కో కిలోమీటరుకు అయ్యే సగటు ఖర్చును రూ.5కు తగ్గించింది. భారత్‌లో ట్యాక్సీ ఖర్చు కూడా దీని కంటే ఎక్కువగా ఉంది. ఒక్కో కిలో మీటరుకు ట్యాక్సీలో ప్రయాణిస్తే సగటున రూ.10 ఖర్చు అవుతుంది.
- ఫిక్స్డ్ వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ లో 500 కి.మీలు గంట పాటు ప్రయాణించినా లేదా హెలికాప్టర్‌లో అర్థగంట ప్రయాణం చేసినా వాటి ధరను కేవలం రూ.2,500గా ప్రభుత్వం నిర్దేశించింది.

- ఈ పథకం కింద రూ.2,500 టిక్కెట్ ధరకు 53 లక్షల మంది ప్రజలు విమానాల్లో ప్రయాణించారు.
- ప్రస్తుతం విమానాలు దేశవ్యాప్తంగా 1,000 మార్గాలను అనుసంధానిస్తున్నాయి. దీంతో కోటి మంది ప్రజలు విమానాల్లో ప్రయాణించేందుకు వీలవుతుంది.
- ప్రస్తుతం, 303కి పైగా మార్గాల్లో ఐదు హెలిపోర్టులు, 53 విమానశ్రయాలు, రెండు జల విమానాశ్రయాలు నిర్వహణలో ఉన్నాయి.
- ఉడాన్ పథకం కింద హెలికాప్టర్, సీప్లేన్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఉడాన్ విమాన ప్రయాణికులకు 11 మంది నిర్వహణదారులు చౌకైన విమానాలను అందిస్తున్నారు.
- వెయ్యి కొత్త మార్గాలలోఈ పథకం ప్రారంభమైంది. 100కి పైగా విమానశ్రయాల్లో ఇది నిర్వహణలో ఉంది.
- 30 కొత్త హెలిపోర్టులు, సీ ప్లేన్ల కోసం 10 జల విమానాశ్రయాలను అందుబాటులోకి తెచ్చేందుకు విమానయాన సదుపాయాలను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం పనిచేస్తోంది.
- దేశంలో తొలి సీప్లేన్ సేవలు గుజరాత్‌లోని అహ్మదాబాద్, కెవాడియా మధ్య ప్రారంభమయ్యాయి. ఈ సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది ప్రారంభించారు. ■




# స్వావలంబన భారత్ కు దర్పణం ..

భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. మన ప్రజాస్వామ్య దేశంలో ఆలయమంటే అది పార్లమెంట్ భవనం. దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ హౌస్‌లోనే. ప్రస్తుతమున్న పార్లమెంట్ భవనం 100 ఏళ్ల కాలం నాటిది. ఈ వందేళ్లలో అవసరాలకు అనుగుణంగా పలుమార్లు మరమ్మత్తులు చేసి, పునరుద్ధరించారు. కానీ పాత భవనంలో సీటింగ్ సామర్థ్యం పెంచేందుకు ఎలాంటి అవకాశం లేదు. అదేవిధంగా నవీకరణ చేసేందుకు కూడా టెక్నాలజీలో మార్పులు చేయడానికి వీలులేదు. ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వ కార్యకలాపాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు కొత్త పార్లమెంట్ భవనం నిర్మాణం చేపడుతోంది కేంద్రం. సెంట్రల్ విస్తా ప్రాజెక్ట్ ఈ 21వ శతాబ్దంలో నవ భారతానికి ఎంతో అవసరం.

- కొత్త పార్లమెంట్ భవనం 64,500 చదరపు మీటర్ల పైగా విస్తరించి ఉంది. 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తితో దీని నిర్మాణం చేపట్టింది. ఈ కొత్త నాలుగు అంతస్థుల భవన నిర్మాణానికి రూ. 971 కోట్ల ఖర్చువుతుంది. వచ్చే 21 నెలల్లో ఈ పార్లమెంట్ భవనం నిర్మాణం పూర్తవనుంది. దేశ 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ఈ కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి రానుంది.
- మన సాంస్కృతిక వైవిధ్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని త్రిభుజాకార రూపంలో చేపట్టే ఈ హౌస్ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. కొత్త భవనం త్రిభుజాకార రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. భవనం లోపల డిజైన్ భారతీయ సాంస్కృతికతకు అద్దం పట్టడంతో పాటు మన స్థానిక కళలకు, నైపుణ్యాలకు, నిర్మాణాలకు తగ్గట్టుగా ఉంటుంది. భద్రతా పరంగా ఎవరూ కూడా ఈ భవనం లోపలకు ప్రవేశించడానికి వీలుండదు. భూకంపాలను తట్టుకునే టెక్నాలజీతో దీన్ని నిర్మిస్తున్నారు.
- శ్రమ్ శక్తి భవన్‌కు దగ్గరలో ఎంపీలందరికీ ప్రత్యేకంగా కార్యాలయాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంపీల కార్యాలయాలు డిజిటల్ ఇంటర్‌ఫేస్, అధునాతన సౌకర్యాలతో రూపుదిద్దుకుంటున్నాయి. రాజ్యాంగ హాల్, గ్రంథాలయం,



# 150 శాతం

ఎక్కువ సీటింగ్ సామర్ధ్యంతో కొత్త పార్లమెంట్ భవనం

| 888 | 384 |
|---|---|
| లోక్‌సభ గదులు | రాజ్యసభ గదులు |

1272 ఎంపీల సీటింగ్ సామర్ధ్యంతో సంయుక్త పార్లమెంట్ సమావేశాలు

**2000**

మంది ఇంజనీర్లు, కార్మికులు ప్రత్యక్షంగా ఈ కొత్త పార్లమెంట్ హౌస్ నిర్మాణంలో పాలుపంచుకుంటుండగా.. 9,000 మంది కార్మికులు పరోక్షంగా భాగమవుతున్నారు.



భద్రతా పరంగా శత్రువులు ప్రవేశించేందుకు వీలుండదు, భూకంపాలను తట్టుకునేలా ఈ భవనం నిర్మాణం



ఎకో ఫ్రెండ్లీ గ్రీన్ కన్‌స్ట్రక్షన్‌తో విద్యుత్ వాడకం 30 శాతానికి తగ్గింపు



150 ఏళ్లకు పైగా అవసరాలకు తగ్గట్టు కొత్త పార్లమెంట్ భవన నిర్మాణం

**అత్యున్నత నాణ్యత దృశ్య, శ్రవణ సౌకర్యాలతో లోక్‌సభ–రాజ్యసభలను నిర్మిస్తున్నారు. ప్రతి ఒక్క డెస్క్ అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుసంధానమై ఉంటుంది.**

కమిటీ గదులు, భోజన ప్రదేశాలు భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబించనున్నాయి.

- కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా పాత భవనం వాడుకలో ఉంటుంది. రెండు భవనాలు కూడా ఒకదానికొకటి సంపూర్ణంగా పనిచేస్తాయి. ప్రస్తుత భవంతి చరిత్రాత్మక పరిరక్షణ కూడా మొత్తం నిర్మాణ పనులలో భాగంగా ఉంది.
- వలస రాజ్యాల కాలంలోని అమర వీరుల స్మారకానికి ముందు నేషనల్ వార్ మెమోరియల్ నిర్మించినట్టు, అలాగే పాత పార్లమెంట్ భవనం ముందు స్వావలంబన భారత్‌కు అంకితమిచ్చే కొత్త పార్లమెంట్ భవనం నిర్మాణం చేపడుతోంది ప్రభుత్వం.
- రాష్ట్రపతి భవన్ నుంచి రాజ్‌పథ్ వరకు ఇరువైపులా మూడు కి.మీల విస్తీర్ణంలో సెంట్రల్ విస్తా నిర్మాణం జరుగుతోంది. ఈ భవనాలన్నీ 1931 ముందు నాటివి.
- ప్రభుత్వం లేదా సంస్థలు మరింత ఉత్పాదకతగా మారేందుకు ఉద్యోగుల మధ్య సహకారం ఎంతో అవసరం. కానీ ప్రస్తుతమున్న కేంద్ర సచివాలయం 21వ శతాబ్దానికి అనుగుణంగా లేకపోవడంతో, సెంట్రల్ విస్తా అవసరం ఏర్పడింది.
- 4 ప్లాట్లకు ఇరు వైపులా 10 కార్యాలయాలుంటాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన కార్యాలయాలు, అన్ని మంత్రిత్వ శాఖలు ఇక నుంచి ఒకే ప్రదేశంలో ఉంటాయి. ఈ భవంతుల్లోకి ప్రవేశించేందుకు మెట్రో స్టేషన్ నుంచి ఒక టన్నెల్ ఉంటుంది.
- ఈ ప్రాజెక్టులో ప్రధాన మంత్రి నివాసం, పిఎంఒలు కూడా భాగస్వామ్యమై ఉన్నాయి. ఉపరాష్ట్రపతి కార్యాలయం, నివాసంగా కూడా ఈ హౌస్ ఉండనుంది. ■

# తక్కువ బడ్జెట్‌తో మార్స్ మిషన్

## దేశీయ సాంకేతిక నైపుణ్యాలకు నిదర్శనం

**“ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని ప్రోత్సహించడంలో యువత గణనీయమైన సహకారాన్ని అందించకపోతే, భారత్ అంతరిక్షంలోకి ప్రవేశించేదే కాదు. మన పూర్వీకులు పాములతో ఆడుకుని ఉండవచ్చు. కానీ ఈ తరం మాత్రం ‘మౌస్ ’’తో ఆడుకుంటోంది. ”**

ఈ మాటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికాలోని మాడిసన్ స్క్వేర్‌లో చెప్పారు. భారత్ వచ్చే రోజులలో సాంకేతికంగా శక్తివంతమైన దేశంగా అవతరించనుంది. ఇది పాములు, మంత్రగాళ్ల భూమి అనే పేరును భారత్‌కు పోగొడుతోంది.

- భారత్ అత్యంత తక్కువ బడ్జెట్‌లో మార్స్ మిషన్‌ను చేపట్టింది. దీని ఒక కి.మీ ప్రయాణ ఖర్చు ఆటో ఖర్చు కంటే తక్కువగా ఉండి, అరుణ గ్రహాన్ని చేరుకోవడానికి సాయం చేసింది. ఇది కేవలం ప్రభుత్వం చేపట్టిన స్నేహపూర్వకమైన సాంకేతికత విధానాల వల్లే సాధ్యమైంది. అంతరిక్షంలో భారత్‌ను ఆధిపత్య స్థానంలో నిలబెట్టాలని ప్రభుత్వం చూస్తోంది.
- దేశీయ ఉపగ్రహ నిరోధక ఆయుధాల(ఎఎస్ఎటి) సాంకేతికతను అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశం భారత్. ఈ సాంకేతికత ద్వారా అంతరిక్షంలో ఉపగ్రహాలను నాశనం చేయొచ్చు. దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్చి 2019న ఆవిష్కరించారు.
- చంద్రయాన్ 2 కార్యక్రమంలో పాక్షిక విజయం సాధించిన తర్వాత, చంద్రయాన్ 3కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- గగన్‌యాన్ మిషన్‌పై ప్రభుత్వం అన్ని వైపుల నుంచి పని చేస్తోంది. ఇది దేశానికి చెందిన మానవ సహిత మిషన్. దీన్ని చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశ 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దీన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.



భారత్ అంతరిక్ష కక్ష్యలో 34 దేశాలకు చెందిన 357 విదేశీ ఉపగ్రహాలను ప్రవేశపెట్టింది.

- ఉపగ్రహాలు, అంతరిక్షానికి సంబంధించిన ఇతర సేవలను ఆవిష్కరించడంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని అనుమతిస్తున్నారు.
- 2020లో అంతరిక్ష పరిశోధకులు విశ్వంలో సుదూర నక్షత్ర గెలాక్సీలలో ఒకదాన్ని గుర్తించారు.
- ఆరు అంతరిక్ష వాహనాలు, ఏడు ఉపగ్రహ మిషన్లతో కలిపి 2019లో 13 అంతరిక్ష మిషన్లను ఆవిష్కరించారు.
- గత ఏడాది బిఎస్ఎన్ఎల్ ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఒటి) పరికరాన్ని ప్రవేశపెట్టింది. దేశ చట్ట పరిధిలో ఉన్న సముద్ర ప్రాంతాలు ఎక్కడి నుంచైనా కాల్ చేసుకునే సౌకర్యాన్ని ఇది కల్పిస్తోంది.



**2020లో భారత్ పిఎస్ఎల్వి-50 ద్వారా సీఎంఎస్–01 పేరుతో 42వ సమాచార ఉపగ్రహాన్ని పంపింది.**



**జనవరి 22, 2020న ఇస్రో తన తొలి ఫీమేల్ హాఫ్–హ్యుమనాయిడ్‌ను వ్యోమిత్ర పేరుతో బెంగళూరులో ఆవిష్కరించింది.**



7 సంవత్సరాలు
నవ భారత నిర్మాణంలో

34 ఏళ్ల తర్వాత కొత్త
జాతీయ విద్యా విధానం

# విశ్వ విజ్ఞాన మహా శక్తి గా ఎదుగుతున్న భారత్



**దేశంలో విద్యా విధానాన్ని మెరుగు పరిచేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిరంతరం పనిచేస్తున్నారు. రెండోసారి ఆయన దేశ బాధ్యతలను స్వీకరించిన తర్వాత, భారతదేశ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చేశారు. సరికొత్త జాతీయ విద్యావిధానం 2020ను ఆమోదించారు. అదే సమయంలో కరోనా కాలంలో కూడా అన్ని వర్గాల పిల్లలకు చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తున్నారు. భారత్‌లో తొలిసారి ఎన్‌టీఏ ద్వారా పూర్తిగా కాగితరహిత పరీక్షలను నిర్వహించారు...**

- జూలై 29,2020న కొత్త జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం ద్వారా భారతీయ విద్యా విధానంలో మార్పులు చేపట్టింది. పాఠశాల విద్యా, ఉన్నత విద్య రెండింట్లో సమూల మార్పులను తీసుకొచ్చింది.
- 34 ఏళ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త విద్యా విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. 21వ శతాబ్దంలో ఇది తొలి విద్యా విధానం. 1968, 1986 నుంచి భారత్‌లో మూడో విద్యా విధానంగా ఇది ఉంది.
- జాతీయ విద్యా విధానం 2020, కింద కేంద్ర రాష్ట్రాల సహకారంతో దేశ జీడీపీలో 6 శాతాన్ని విద్యా రంగంపై ఖర్చు పెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
- కొత్త విద్యా విధానం అన్ని స్థాయిల విద్యకు సమాన అవకాశాలు కల్పిస్తోంది. విద్యార్థులకు వారికి అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని అందిస్తోంది. సృజనాత్మక ఆలోచనను, తార్కిక నిర్ణయాలను, విద్యార్థులలో వినూత్నతను, భాషాపరమైన ఇబ్బందులను తొలగించడాన్ని, దివ్యాంగులు సాంకేతికత వాడకాన్ని ప్రోత్సహిస్తోంది.
- అందరికీ విద్య అనే దానిపై కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం, 3 నుంచి 18 ఏళ్ల వారందరికీ విద్యా హక్కును కల్పించింది. అంతకుముందు ఇది 6 నుంచి 14 ఏళ్ల మధ్యలో ఉండేది. అదే సమయంలో 2030 నాటికి యువతలో 100 శాతం అక్షరాస్యతను సాధించాలని ఈ పాలసీ లక్ష్యంగా పెట్టుకుంది.
- పాఠశాల విద్యా ప్రాథమిక రూపంలో కీలకమైన మార్పు చేపట్టింది. పాఠశాల పాఠ్యప్రణాళికలో 10+2 విధానాన్ని తీసివేసి, 5+3+3+4 అనే పాఠశాల విద్యా విధానాన్ని ప్రవేశపెట్టింది. ■

### కరోనా సమయంలో ఈ-లెర్నింగ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న కీలక చర్యలు...

**దీక్షా:** ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పలు భాషల్లో 80,000కు పైగా ఈ-బుక్‌లను సీబీఎస్ఈ, ఎన్‌సీఈఆర్‌టీలు తయారు చేశాయి.

**ఈ-పాఠశాల:** ఎన్‌సీఈఆర్‌టీ 1886 ఆడియోలను, 2000 వీడియోలను, 696 ఈ–బుక్‌లను, 504 ఫ్లిప్ పుస్తకాలను పలు భాషల్లో 1 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం తెచ్చింది.

**స్వయంప్రభ:** 32 డీ2హెచ్ టీవీ ఛానళ్లు 24/7 గంటల పాటు ఎడ్యుకేషనల్ కంటెంట్‌ను(విద్యా సమాచారాన్ని) అందించడానికే దృష్టిపెట్టాయి. దీంతో ఇంటర్నెట్ అందుబాటులో లేని వారికి తోడుగా నిలుస్తూ, వారికి విద్యను అందించాయి.

**నేషనల్ రిపోజిటరీ ఆఫ్ ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సస్(ఎన్‌ఆర్‌ఒఈఆర్):** పలు భాషలకు చెందిన మొత్తంగా 14,527 ఫైళ్లు ఉంటాయి. వాటిలో 401 సేకరణలు, 2,779 పత్రాలు, 1,345 ఇంటరాక్టివ్, 1,664 ఆడియోలు, 2,586 చిత్రాలు, 6,153 వీడియోలున్నాయి.



# అన్ని రంగాల్లో
## డిజిటల్ సాధికారత

కరోనా సంక్షోభ కాలంలో ప్రజలు ఎక్కువగా డిజిటల్ టెక్నాలజీనే వాడారు. డిజిటల్ టెక్నాలజీకి పటిష్టమైన విధానాన్ని అభివృద్ధి చేయడం కోసం 2015 నుంచి కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇదే ఇప్పుడు బలమైన సమాజానికి జీవనాధారంగా మారింది. కార్మిక రంగంలో దీన్ని తీసుకుంటే, ఇది మహిళల జీవితాలను సులభతరం చేసింది, పరిపాలన విభాగాలు గ్రామాలకు, పేద ప్రజలకు తేలికగా చేరువయ్యేలా చేస్తోంది. వినియోగదారులను సంరక్షిస్తోంది. రాజకీయాలకు, పాలనకు, దౌత్యానికి డిజిటల్ టెక్నాలజీ అనేది ముఖ్య ఆధారమైంది. డిజిటల్ టెక్నాలజీ దేశంలో సరికొత్త శకంగా అవతరించింది.

## కార్మిక సంస్కరణలు: అన్ని సంస్కరణలకు వెన్నుముక

50 కోట్ల మంది కార్మికులకు 73 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత భారత్‌లో అతిపెద్ద సంస్కరణగా నాలుగు కార్మిక నియమాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. కార్మికులకు వరంగా ఈ కార్మిక నియమాలున్నాయి. మన దేశంలో ఇన్ని రోజులు అమల్లో ఉన్న చాలా కార్మిక చట్టాలు కూడా బ్రిటీష్ కాలం నాటివి. కంపెనీల, కార్మికుల ప్రయోజనాలను కాపాడటం కాకుండా.. పెద్ద మొత్తంలో కాగితపు పని వీటిలో మిళితమై ఉండేది. ఆ చట్టాల్లో ఒకే పనిని వివిధ కాగితాల్లో చూపించాల్సి వచ్చేది. కంపెనీలు కూడా పలు కార్మిక విభాగ కార్యాలయాలను నిర్వహించాల్సి వచ్చేది. సుమారు 36 చట్టాలు 1458 సెక్షన్లుగా, 937 అంశాలుగా వర్గీకరించబడి ఉన్నాయి. కానీ నవ భారతంలో తీసుకొచ్చిన సరికొత్త కార్మిక కోడ్ డిమాండ్ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు, వృద్ధికి ఊతమిచ్చేలా ఉంది.

### అత్యంత సమగ్రమైన, ప్రభావవంతమైన సంస్కరణ..

**29** కోట్ల మంది కార్మికుల కుటుంబం

**50** కోట్ల మంది కార్మికులు దేశవ్యాప్తంగా

అన్ని కార్మిక చట్టాలు ఇప్పుడు నాలుగు కోడ్‌లకు అనుసంధానమై ఉన్నాయి. ఇలా చేయడం ద్వారా మొట్టమొదటిసారి కార్మికులందరూ కనీస వేతనాలను అడిగే హక్కును కలిగి ఉన్నారు. ప్రతి ఒక్కర్ని సామాజిక భద్రత కిందకు తీసుకురావడం ద్వారా వారికి బీమా, పింఛను, గ్రాట్యుటీ, ప్రసూతి ప్రయోజనాలు, పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ వంటి వాటిని అందించవచ్చు.

### ఇఎస్ఐ, పింఛను..

క.रा.बी.नि. ESIC

ప్రస్తుతం అన్ని సౌకర్యాలు కూడా ఆన్‌లైన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంటున్నాయి. ఎక్కడి నుంచైనా ఎవరైనా ఈ సమాచారాన్ని పొందవచ్చు.



### కుటుంబ తరహాలో..

సంఘటిత, అసంఘటిత కార్మికులకు, వారి కంపెనీలకు మధ్య ఒక కుటుంబ తరహాలో వాతావరణం కల్పించేలా మొట్టమొదటిసారి ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది.




### శ్రమ్ సువిధ పోర్టల్..

శ్రమ్ సువిధ పోర్టల్ ద్వారా పరిశ్రమలు తేలికగా రిటర్నులు దాఖలు చేసుకునేలా వీలుకల్పిస్తుంది.

# తక్కువ ప్రమేయం ఉన్న ప్రభుత్వం సమర్ధవంతమైన పాలన

తక్కువ ప్రమేయం ఉన్న ప్రభుత్వం, సమర్ధవంతమైన పాలనలో డిజిటల్ విదానంలో చెల్లింపుల వల్ల సామాన్యులు అనేక ఫారాలు నింపే బెడద తప్పుతుంది. సామాన్య ప్రజలు డిజిటల్‌ను అందిపుచ్చుకున్నారు.



**1842** | **పురాతన చట్టాలు రద్దు**

మంత్రిత్వ విభాగాలను, పథకాలను పునరుద్ధరించడం ద్వారా పనిని వేగవంతం చేసింది ప్రభుత్వం. నిర్దిష్ట స్థాయి కంటే దిగువనున్న ఉద్యోగాలలో ఇంటర్వ్యూలను తీసివేయడం, డాక్యుమెంట్ ధృవీకరణ స్థానంలో స్వీయ ధృవీకరణ తీసుకురావడం వంటి వాటిని తీసుకొచ్చింది. డిజిటల్ ఫోరమ్ ద్వారా ప్రజలతోనే నేరుగా సంప్రదింపులు జరపడం ప్రారంభించింది.



ఉమాంగ్ యాప్, డిజిలాకర్ వంటి సౌకర్యాల ద్వారా ప్రజలకు సులభతరమైన, పారదర్శకమైన డిజిటల్ సిస్టమ్‌ను అందజేస్తోంది.




రీఫండ్స్ ప్రొవిజన్లు అయినా లేదా ఐటీ రిటర్నులకు చెందిన అప్పీళ్లయినా ప్రస్తుతం ప్రతి ఒక్కటి కాగితరహితమయ్యాయి. అవినీతికి అడ్డుకట్ట వేస్తూ.. పన్ను చెల్లింపుదారులకు భారీ ఊరటనిస్తోంది.

**వలస కార్మికులు..**

వలస కార్మికుల కోసం ప్రభుత్వం జాతీయ డేటాబేస్‌ను రూపొందించింది. వారి ప్రయోజనాలను కాపాడేందుకు కార్మిక కోడ్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

**06**

కోట్ల మంది ప్రజలకు ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా డిజిటల్ అక్షరాస్యతను అందించింది.

**డిజిటల్ లైఫ్ సర్టిఫికేషన్..**

పదవీ విరమణ తర్వాత పింఛను పొందేలా లైఫ్ సర్టిఫికేషన్‌ను ఇచ్చే సౌకర్యాన్ని డిజిటల్ సర్టిఫికేషన్ కల్పిస్తోంది.

**వినియోగదారుల హక్కులు డిజిటల్‌గా..**

వినియోగదారులు ప్రస్తుతం తమ ఫిర్యాదులను తేలికగా వినియోగదారుల కమ్యూనిటీ, గామా పోర్టల్, కన్ఫోనెట్ యాప్‌లో నమోదు చేసుకోవచ్చు.

## ప్రతి ఒక్క గ్రామానికి ఆప్టికల్ ఫైబర్..

నేటి నవ భారతంలో గ్రామాల పురోగతి ఏ మేర సాధ్యమైందో తేలికగా తెలుసుకోవచ్చు. నగరాలతో పోలిస్తే గ్రామాల్లోనేఎక్కువ మంది ఇంటర్నెట్ యూజర్లున్నారు. అండమాన్, నికోబార్ ద్వీపాల్లో అండర్‌వాటర్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ కనెక్టివిటీ ద్వారా 4జీ మొబైల్ సేవలను అందిస్తోంది ప్రభుత్వం. టెలి ఎడ్యుకేషన్, టెలి హెల్త్, ఈ-గవర్నెన్స్ సర్వీసులను, టూరిజాన్ని ఈ ద్వీపాల్లో అందిస్తోంది. వీటి కోసం రూ.1,224 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.

**దేశంలో 6 లక్షల గ్రామాల్లో ఆప్టికల్ ఫైబర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.**

ఇప్పటి వరకు **1.58** లక్షల గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ఆప్టికల్ ఫైబర్‌ను ఇన్‌స్టాల్ చేసింది.

**3.74 లక్షల కామన్ సర్వీసు సెంటర్ల(సీఎస్‌సీ) ద్వారా పలు ప్రభుత్వ సేవలను డిజిటల్‌గా అందిస్తోంది.** ■





# సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్

**నగరాలకు సమానంగా గ్రామాల అభివృద్ధి జరగడం, పేద వారికి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంచడం, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు సంస్కరణాత్మక చర్యలు చేపట్టడంవంటివన్నీ సులభతర జీవన ప్రమాణాల కోసం ప్రభుత్వం చేపడుతోన్న కార్యక్రమాలకు చిహ్నాలుగా నిలుస్తున్నాయి.**

"మీకు నేను చెప్తా వినండి, ఎవరికైతే నేను తెలుస్తానో, వారే నన్ను అర్థం చేసుకోగలరు. నా కోసం నేను లేదా నా సన్నిహితుల కోసమో నేను జీవించడం లేదు. పేద ప్రజల సంక్షేమం కోసం నేను ఇక్కడ ఉన్నాను. పేదరికంలో నేను పుట్టాను. పేదరికంలోనే పెరిగాను. పేద ప్రజల బాధ నాకు తెలుసు" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన తీసుకునే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు, విధానాలకు ఇది నిజంగా అద్దం పడుతోంది. సమతుల అభివృద్ధి కోసం, పలు పథకాలను ఆవిష్కరించారు. వాటిలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదలకు పక్కా ఇళ్ళు, మరుగుదొడ్ల నిర్మాణం, అందరికీ ఎల్‌పీజీ కనెక్షన్లు అందుబాటు, జన్ ధన్ యోజన ద్వారా బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఉపాధి అందించే వారికి ఆర్థికంగా సాయం, ప్రజల ప్రాణాల రక్షణకు బీమా ప్రణాళిక వంటివి ప్రభుత్వ కార్యక్రమాలలో ఉన్నాయి.భారత్‌లోని 80–85 శాతం జనాభా ఆరు లక్షల గ్రామాల్లో నివసిస్తోంది. సమతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ గ్రామాలపై శ్రద్ధ పెట్టింది.

## పేద ప్రజలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు

**పేదల సంక్షేమానికే ముఖ్యమైన ప్రాధాన్యం:** మార్చి 26, 2020న ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రారంభమైన తర్వాత వెంటనే పేద ప్రజల కోసం రూ.1.75 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీలో 5 కిలోల బియ్యాన్ని, పప్పుదినుసులను రేషన్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం, 20 కోట్ల మంది మహిళల ఖాతాలో రూ.500 డిపాజిట్ చేయడం, 8 కోట్ల ఇండ్లకు ఉచితంగా ఎల్‌పీజీ కనెక్షన్, 3 కోట్ల మంది వయో వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు రూ.1000 నెలవారీ పింఛను ఉన్నాయి. అదేవిధంగా వలస కార్మికులను సురక్షితంగా వారి ఇండ్లకు చేర్చింది. కార్మికుల సంక్షేమం కోసం రూ.11 వేల కోట్లను రాష్ట్రాలకు విడుదల చేసింది.

**పేదలకు ఉచితంగా రేషన్‌ను అందుబాటులోకి తేవడం:** మే-జూన్ నెలలో కరోనా మహమ్మారి ఉన్న సమయంలో 80 కోట్ల మంది ప్రజలకు రూ.26 వేల కోట్లతో ఉచిత రేషన్‌ను అందించింది.

**పక్కా ఇళ్ళు:** ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద అర్హులైన 2.14 కోట్ల కుటుంబాలకు 1.93 కోట్ల ఇళ్ళు ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసింది. 1.36 కోట్ల ఇళ్ళు నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. అమృత్ మహోత్సవ్ కంటే ముందే ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్ళు నిర్మించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం వాస్తవంలోకి తెస్తోంది.

**ఉజ్వల యోజన:** జనాభాలో 99.6 శాతం మందికి ఎల్‌పీజీ కనెక్షన్లను అందించే క్రమంలో భాగంగా 8 కోట్ల మంది పేద ప్రజలకు ఈ కనెక్షన్లను ఇప్పటికే అందించింది.

**ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఏర్పాటు:** స్వచ్ఛ్ భారత్ మిషన్ కింద 11 కోట్ల మరుగుదొడ్లను ప్రభుత్వం నిర్మించింది.

**గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్:** వలస కార్మికులకు వారి గ్రామాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

**జీవిత బీమా:** కేంద్ర ప్రభుత్వం రెండు ప్రతిష్టాత్మకమైన బీమా పథకాలు ప్రధానమంత్రి సుకన్య బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనను ప్రారంభించింది. ఈ రెండు బీమా పథకాల ప్రీమియం వార్షికంగా రూ.12, రూ.330గా ఉన్నాయి. ఈ రెండు పథకాల ద్వారా సుమారు 33 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందారు.

**గ్రామాలకు ఇంటర్నెట్ కనెక్షన్లు:** మొట్టమొదటిసారి నగరాల కంటే గ్రామాలే అత్యధికంగా నెట్‌ను వినియోగించాయి. ప్రతి పంచాయతీని ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌తో అనుసంధానించే విషయంపై ప్రభుత్వం నిరంతరం పనిచేసింది.

**స్వామిత్వ పథకం: నా ఆస్తి – నా హక్కు**

- ఈ పథకం కింద, లబ్ధిదారులకు వారి భూములపై యాజమాన్య హక్కులను కల్పిస్తూ అధికారిక పత్రాలను జారీ చేస్తోంది.
- ప్రతి గ్రామంలో భూముల రికార్డులను డిజిటైజేషన్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. నివాసాలకు కూడా డిజిటల్ మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు ప్రభుత్వం పూర్తి తరహాలో పనిచేస్తోంది. భారత్‌లో బ్రిటీష్ పాలన ఉన్న సమయం నుంచి కూడా వీటిపై సరియైన శ్రద్ధ పెట్టలేదు.
- ఏప్రిల్ 2024 నాటికి స్వామిత్వ పథకం కింద 6.62 లక్షల గ్రామాల ప్రజలకు ఆస్తుల యాజమాన్య హక్కులను కల్పించనున్నారు.

**పీఎం స్వానిధి పథకం:** వీధి వర్తకులకు స్వయం ఉపాధి అవకాశాలను, గౌరవాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం వీధి వర్తకులకు ఎంతో ఊరటనిస్తోంది. ఈ పథకం కింద 50 లక్షల మంది వీధి వర్తకులకు రూ.10 వేల రుణాన్ని మంజూరు చేస్తోంది. ఈ రుణం కోసం సుమారు 41 లక్షల మంది వర్తకులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 24 లక్షల మందికి రుణాలు జారీ అయ్యాయి.

**దళారీల నుంచి స్వేచ్ఛా:** రైతులు తమ పంటను వారి సామర్థ్యం మేరకు ఎక్కడైనా అమ్ముకునే అవకాశం తేవడం ద్వారా పటిష్టమైన దళారీల వ్యవస్థను రూపుమాపింది.

**రైతుల ఉత్పత్తుల సంస్థ(ఎఫ్‌పీఓఎస్):** దేశంలోని 86 శాతం చిన్న, మధ్య తరహా రైతులకు ఆర్థిక సాయం చేసేందుకు 10 వేల ఎఫ్‌పీఓఎస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. స్నేహపూర్వకమైన రైతుల విధానాల ద్వారా వారికి రుణ విముక్తి కల్పించేందుకు పలు కార్యక్రమాలను చేపడుతోంది. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెండింతలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ■

“

గత ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం చాలా వాగ్దానాలు చేశారు, కానీ ప్రస్తుత పాలనలో రైతుల సంక్షేమం కోసం అపారమైన పనులను ప్రభుత్వం చేపడుతోంది. ఇది అపూర్వమైనది.

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

**అన్నదాతకు(రైతులకు) సౌకర్యాలను, గౌరవ ప్రదమైన జీవనాన్ని అందించడం...**

**పీఎం కిసాన్ సమ్మాన్ నిధి:** ఈ పథకం కింద ఫిబ్రవరి వరకు రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి లక్ష రూపాయల 13 వేల కోట్లనుబదిలీ చేసింది.

**కిసాన్ రైలు:** కరోనా సమయంలో వ్యవసాయ రంగ ఆదాయాన్ని పెంచేందుకు కిసాన్ రైళ్లను ప్రభుత్వం ప్రారంభించింది.

**రైతులువారి పంటకు వారే యజమానులు :** మండీలకు వెలుపల ఎక్కడైనా రైతులు తాము పండించిన పంటలను అమ్ముకునేందుకు పార్లమెంట్ మూడు వ్యవసాయ చట్టాలను ఆమోదించింది.



**వ్యవసాయ ఉత్పత్తుల ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ఈ-నామ్:**
పలు రాష్ట్రాల్లో ఈ వేదిక ద్వారా రైతులకు, కొనుగోలుదారులకు మధ్య 1.13 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. ఇప్పటి వరకు ఈ వేదికపై కోటి 70 వేల మందికి పైగా నమోదు చేసుకున్నారు.

ఒకే దేశం, ఒకే ఎంఎస్‌పీ, ఒకే డీబీటీ: మొట్టమొదటిసారి ఏ ప్రభుత్వం చేయని విధంగా, ఉత్పత్తి ఖర్చులో ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఎంఎస్‌పీ(కనీస మద్దతు ధర) ఉండేలా ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది.






# స్వావలంబన దిశగా పయనిస్తోన్న ఆర్థిక వ్యవస్థ

**స్థానిక, జాతీయ, ప్రపంచ విధానాలతోనే సామాజిక, ఆర్థిక వ్యూహాలను నిర్ణయించవచ్చు. భారతదేశ పురోగతి, శ్రేయస్సు ఎక్కువగా, సగం మందికి పైగా జనాభాను కార్యాచరణ బృందాలుగా వర్గీకరించడంపైనే ఆధారపడి ఉంది. కరోనా మహమ్మారితో దేశమంతా స్తంభించినప్పుడు, దేశ నాయకత్వమంతా ప్రజల ప్రాణాలే తమకు మొదటి ప్రాధాన్యంగా పిలుపునిచ్చాయి. ఆ తర్వాత 'జాన్ భీ, జహాన్ భీ'అనే మంత్రాన్ని, 'ఆత్మనిర్భర్ లేదా స్వావలంబన' అనే నినాదాన్ని చేపట్టాయి. వాటికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు కూడా తీసుకుంది.**

కరోనా మహమ్మారితో ప్రపంచమంతా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు, భారత్ దేశ ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతిన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు – 23.9 శాతానికి పడిపోయింది. అంతర్జాతీయ సంస్థలన్నీ భారత్ ఆర్థిక వృద్ధి మందగమిస్తుందని తీవ్ర హెచ్చరికలు జారీ చేశాయి. కానీ ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విధానాల ప్రతిఫలంగా, మూడో త్రైమాసికంలోనే వృద్ధి రేటు కోలుకుని మళ్లీ పాజిటివ్‌గా నమోదైంది. ఇదే సమయంలో జీడీపీ సానుకూలంగా నమోదైన ప్రపంచంలోనే రెండో దేశంగా భారత్ నిలిచింది. ఎవరైతే భారత్‌లో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉంటుందని అంచనావేశారోఆ సంస్థలు, వ్యక్తులందరూ మళ్లీ వృద్ధి అంచనాలను సమీక్షించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ రెండు పాయింట్లు పైకి ఎగబాకింది.

## దారి చూపిస్తోన్న ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీ



**లాక్‌డౌన్ కాలంలో ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం 'ఆత్మనిర్భర్ భారత్' ప్యాకేజీని ప్రకటించింది.**

**మూడు దశలలో ప్రకటించిన మొత్తం రూ. 29.87 లక్షల కోట్లు**

ఈ ఆర్థిక ప్యాకేజీ సామాన్య ప్రజలు, పేదవారు, రైతులు, వలస కూలీలు, ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం తీసుకొచ్చింది.

భారత జీడీపీలో ఈ ప్యాకేజీ **15 శాతం** గా ఉంది. ఇది కేవలం ఆర్థిక వ్యవస్థను ఆదుకోవడమే కాకుండా.. భారత్ స్వావలంబన దిశగా పయనించేందుకు మార్గం చూపుతుంది.

# నాలుగవ పారిశ్రామిక విప్లవానికి నాయకత్వం వహించేందుకు

# సిద్ధమైన భారత్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్ చెయిన్, బిగ్ డేటాలు మన దేశాన్ని సరికొత్త ఎత్తులకు తీసుకెళ్తున్నాయి. పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించేందుకు ప్రస్తుత తరం టెక్నాలజీలు ఎంతో ముఖ్యమైనవి. వీటి ద్వారానే భారతదేశం దీర్ఘకాలంలో స్వావలంబన కలను నెరవేర్చుకోగలదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, “తొలి, రెండో పారిశ్రామిక విప్లవాలు జరిగినప్పుడు, భారత్ బానిసగా ఉండేది. మూడో పారిశ్రామిక విప్లవ సమయంలో భారత్ స్వాతంత్ర్యం సంపాదించుకుని తనకంటూ ఒక స్థానం సంపాదించుకునేందుకు తీవ్ర పాట్లు పడుతుంది. కానీ ఇప్పుడు భారత్ పూర్తి సంసిద్ధంగా ఉంది. ప్రస్తుతం దేశ జనాభాలో 50 శాతం మంది 27 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారే ఉన్నారు. నాలుగవ పారిశ్రామిక విప్లవంలో కీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉంది.” అని అన్నారు.




**93 శాతం**

పెరిగిన టెలికమ్యూనికేషన్స్ సౌకర్యం. 50 కోట్ల మందికి పైగా భారతీయులు మొబైల్ ఫోన్లు వాడుతున్నారు.

భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ ఇంటర్నెట్ వినియోగదారిగా ఉంది. రేట్లు చాలా తక్కువగా ఉన్నాయి. గత నాలుగేళ్లలో మొబైల్ డేటా వాడకం 30 రెట్లకి పైగా పెరిగింది.

దీంతోభారత్ ప్రపంచపు నాలుగవ పారిశ్రామిక విప్లవానికి నేతృత్వం వహించేందుకు పూర్తి సంసిద్ధంగా ఉంది.

**120 కోట్ల మంది భారతీయులకు ఆధార్ ఉంది.**

**1.58 లక్షల**



గ్రామ పంచాయతీలు ప్రస్తుతం ఆప్టికల్ ఫైబర్‌ను వాడుతున్నాయి. 2014లో వీటిలో కేవలం 59 శాతం వరకు మాత్రమే ఆప్టికల్ ఫైబర్ వాడేవి.

నూతనావిష్కరణ విషయంలో దేశ స్థిరంగా ముందుకు వెళ్తోంది. ప్రపంచ నూతనావిష్కరణల సూచీలో భారత్ 52వ ర్యాంకును పొందింది. ఏడేళ్లలో ఈ ర్యాంకును మెరుగుపర్చుకుంది.

## జీఎస్‌టీ

ఒకే దేశం–ఒకే పన్ను విధానం కింద ప్రభుత్వంపన్ను విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణను చేపట్టింది. వస్తువుల, సేవల పన్ను(జీఎస్‌టీ)ను తీసుకొచ్చింది. ఆర్థిక వ్యవస్థను సరికొత్త స్థాయిలకు తీసుకెళ్లేందుకు ఇది సహకరిస్తోంది. నికర పన్నుల నుంచి పారిశ్రామిక వర్గాలకు, వర్తకులకు ఊరట లభిస్తోంది. ఆదాయాలు కోల్పోవడం కూడా తగ్గింది.

మార్చి 2021లో రూ.1.23 లక్షల కోట్ల జీఎస్‌టీ వసూలయ్యి రికార్డు సృష్టించాయి. జీఎస్‌టీ వసూళ్లు రూ.లక్ష కోట్ల మార్కును దాటడం వరుసగా ఇది ఆరోసారి.

నిజాయితీ గల పన్ను చెల్లింపుదారులను గౌరవించేందుకు ప్రభుత్వం మొట్టమొదటిసారి ఫేస్‌లెస్ అసెస్‌మెంట్‌ను ప్రవేశపెట్టింది. ‘వివాద్ సే విశ్వాస్’ అనే పథకం కింద నిలిచిపోయిన పన్ను కేసులను పరిష్కరిస్తోంది.

### ఎంఎస్ఎంఇ (కుటీర, చిన్న, మధ్య తరహా సంస్థల) నిర్వచనం మార్పు...

ప్రపంచం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడు, భారత్ దాని నుంచి బయటపడగలిగింది. ఎందుకంటే భారత ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా వ్యవసాయం, చిన్న, మధ్య తరహా సంస్థలు నిలిచాయి. ఆర్థిక వ్యవస్థలో 29 శాతం వాటాను కలిగి ఉన్న ఎంఎస్ఎంఈ రంగ నిర్వచనాన్ని ప్రభుత్వం మార్చింది. దీంతో జీడీపీలో దీని వాటాను 50 శాతం వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల విలీనం..

తీవ్ర ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటోన్న ఈ సమయంలో బ్యాంకుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు 27 బ్యాంకులను విలీనం చేసి, 12 బ్యాంకులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదేవిధంగా పెరుగుతోన్న రుణ లోటును కూడా తగ్గించాలనుకుంది. మార్చి 2018లో 11.5 శాతంగా ఉన్న ఎన్‌పీఏలు మార్చి 2019 నాటికి 9.3 శాతానికి తగ్గాయి. మార్చి 2020 నాటికి ఇవి 8.5 శాతానికి దిగొచ్చాయి.

### పరిశ్రమల కోసం తొలిసారి పీఎల్ఐ పథకం..

ఇప్పటి వరకు ప్రభుత్వాలు కేవలం చౌక రుణాలు, విద్యుత్, నీరు వంటి వాటిని మాత్రమే పరిశ్రమలకు అందించేవి. కానీ తొలిసారి కేంద్ర ప్రభుత్వం, ప్రోత్సాహక ఆధారిత ప్యాకేజీని 13 రంగాల్లోని పరిశ్రమలకు ప్రకటించింది. ఇవి తయారీలో మెరుగైన పనితీరును కనబరుస్తున్నాయి. రూ.1.97 లక్షల కోట్ల పీఎల్ఐ వచ్చే ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల తయారీ ఉత్పత్తిని అందించనుంది. అంతేకాక కోటి కొత్త ఉద్యోగాలను సృష్టించనుంది.

# సరికొత్త మార్గాన్ని చూపుతోన్న ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ(డిబిటి), డిజిటల్ ఆర్థిక వ్యవస్థ...



మంత్రిత్వ శాఖలకు చెందిన 318 పథకాలలో **54** పథకాల బకాయిలను నేరుగా డిబిటి ద్వారా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు.

**రూ. 15.16** లక్షల కోట్లను డిబిటి ద్వారా నేరుగా ఖాతాల్లోకి జమ చేస్తున్నారు. డీబీటీ ద్వారా రూ.1.78 లక్షల కోట్లు ఆదా అయ్యాయి.



**ఆదాయపు పన్ను చెల్లింపుదారుల సంఖ్య 2.5 కోట్లకు పెరిగాయి.**

**ఇవాళ, దేశంలో 120 కోట్ల మందికి పైగా ప్రజలకు ఆధార్ కార్డులున్నాయి. ఆధార్ ద్వారా ప్రత్యక్ష ప్రయోజనాలు బదిలీ లేదా డిబిటి అనేది ప్రభుత్వ పథకాలకు కీలకమైనదిగా ఉంది.**

లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే వేస్తున్నారు. దీంతో అవినీతికి ఆస్కారం ఉండటం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఖర్చు పెడుతోన్న 100 పైసల్లో 100 పైసలు ప్రజలకు చేరుకుంటున్నాయి.



ప్రభుత్వం విదేశీ పెట్టుబడుల నిబంధనలను సరళీకరించింది. రక్షణ, బీమా, రైల్వే వంటి రంగాల్లో విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచింది. దీంతో దేశంలో తయారీ రంగం వృద్ధి సాధించడమే కాకుండా.. కొత్త ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

**జన్ ధన్..**

**42** కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను ఆరేళ్లలో తెరిచింది.

**64** శాతం ఖాతాలు గ్రామీణ ప్రాంతాల్లో తెరవగా..55 శాతం ఖాతాదారులు మహిళలే ఉన్నారు.

**రూ 1, 45,000** కోట్లను ప్రస్తుతం డిపాజిట్ చేశారు.



**స్టాండప్ ఇండియా పథకం కింద రూ.25,000 కోట్లకు పైగా సహకారాన్ని అందించింది.**



**రూ. 28 కోట్లకు పైగా రుణాలను ముద్ర యోజన కింద ఇప్పటి వరకు జారీ చేసింది.**

**జన్ ధన్ యోజన కింద, ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికీ బ్యాంక్ ఖాతాను తెరిచింది.**

- ఎఫ్‌డీఐల చరిత్రలో అత్యధికంగా ఏప్రిల్ 2020 నుంచి జనవరి 2021 వరకు 72.12 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి.
- నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా మారేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. దేశీయ ఆర్థిక వ్యవస్థను డిజిటల్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోంది.
- డిజిటల్ చెల్లింపులు చేసేందుకు బీమ్ యాప్ 170 బ్యాంకులకు అందుబాటులో ఉంది.
- భారత్‌లో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ఈ బడ్జెట్‌లో రూ.1500 కోట్ల కేటాయింపులు చేసింది ప్రభుత్వం. 2020లో డిజిటల్ లావాదేవీల విషయంలో భారత్ అమెరికా, చైనాలను అధిగమించింది.
- ఆగస్ట్ 2016 నుంచి మార్చి 2021 వరకు బీమ్ యాప్ ద్వారా 4 లక్షల కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయి.

## బడ్జెట్ తర్వాత వాటాదారులతో సంప్రదింపులకు నూతనారంభం..

ప్రతి ఏడాది సాధారణ బడ్జెట్ వస్తూనే ఉంటుంది. కానీ మొట్టమొదటిసారి క్షేత్ర స్థాయిలో బడ్జెట్‌ను అమలు చేసేందుకు నిపుణులతో ప్రభుత్వం సంప్రదింపులు జరపడం ప్రారంభించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనే నేరుగా తొమ్మిది రంగాలకు చెందిన నిపుణులతో బడ్జెట్ అమలుపై చర్చించి సరికొత్త సంప్రదాయానికి తెరతీశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, ప్రైవేట్ రంగానికి ఉన్న అంతరాయాన్ని తొలగిస్తున్నారు. అంతేకాక క్షేత్ర స్థాయిలో బడ్జెట్‌ను అమలు చేస్తున్నారు. 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించేందుకు భారత్‌ను స్వావలంబనగా మార్చడం కీలకమైన మైలురాయిగా ఉంది. ■

# భారత్ లో మొదటి సారి నూతన సాంకేతికత ఉపయోగించి యూరియా ఉత్పత్తి

దేశంలో సాంకేతిక పురోగతిని పెంచే క్రమంలో భాగంగా, నూతన మార్గంలో యూరియాను ఉత్పత్తి చేసేందుకు మంత్రి మండలి కమిటీ ఆమోదం తెలిపింది. ఆత్మనిర్భర్ భారత్ దిశగా పయనించేందుకు బొగ్గు గ్యాసిఫికేషన్ మార్గంలో యూరియా ఉత్పత్తికి మంత్రి మండలి పచ్చజెండా ఊపింది. ఇంధన భద్రతా రంగంలో సరికొత్త కథను లిఖించేందుకు, దేశంలోయూరియా ఉత్పత్తిలో స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దాంతో పాటు బెంగళూరు మెట్రో రైలు ప్రాజెక్టుకు, ఆర్థిక బిల్లులో సవరణలకు కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది.



- **నిర్ణయం:** తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(టీఎఫ్ఎల్) బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా యూరియాను ఉత్పత్తి చేసేందుకు, రాయితీ పాలసీని మంత్రి మండలి ఆమోదించింది.
- **ప్రయోజనాలు:** టీఎఫ్ఎల్ యూరియా ప్రాజెక్టు అంచనా ఖర్చు రూ.13,277.21 కోట్లుగా ఉంది.
- ఈ ప్రాజెక్టు 'మేకిన్ ఇండియా'కార్యక్రమానికి, 'ఆత్మనిర్భర్ భారత్' ప్రచారానికి ఊతమందిస్తుంది.
- రైతులకు రసాయనాల అందుబాటును మెరుగుపరిచేందుకు ఈ ప్రాజెక్టు సహకరించనుంది. దీంతో తూర్పు ప్రాంత అభివృద్ధికి చేయూతనివ్వనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దేశంలోని తూర్పు ప్రాంతంలో యూరియా సరఫరా కోసం రవాణా రాయితీని ఆదా చేస్తుంది.
- యూరియా దిగుమతులను ఏడాదికి 12.7 లక్షల మిలియన్ టన్నులకు తగ్గించేందుకు, విదేశీ కరెన్సీని ఆదా చేసేందుకు ఈ ప్రాజెక్టు సహకరించనుంది.
- **నిర్ణయం**: బెంగళూరు మెట్రో రైలు ప్రాజెక్టు ఫేస్ 2ఏ ను మంత్రి మండలి ఆమోదించింది. ఇది బెంగళూరులో పట్టణ రవాణా వ్యవస్థను క్రమబద్ధీకరిస్తోంది. దీంతో ముఖ్యమైన అభివృద్ధి పథకాలపై శ్రద్ధ వహిస్తున్నట్టు ప్రభుత్వం నిరూపిస్తోంది. ఇటీవలి కాలంలో నగరంలో పెద్ద ఎత్తున ప్రైవేట్ వాహనాలు, భారీ నిర్మాణాలు బాగా పెరుగుతున్నాయి.
- **ప్రయోజనాలు:** ఫేస్ 2ఏ సెంట్రల్ సిల్క్ బోర్డు జంక్షన్‌ను కే.ఆర్ పురంతో కలుపుతోంది. ఫేస్ 2బీ కే.ఆర్ పురంను హెబ్బల్ జంక్షన్ ద్వారా ఎయిర్‌పోర్టును అనుసంధానిస్తోంది.
- ఈ ప్రాజెక్టు దూరం 58.19 కి.మీలుగా ఉంది. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం మొత్తం రూ.14,788 కోట్లను ఖర్చు పెడుతుంది.
- ఈ ప్రాజెక్టు అమలుతో బెంగళూరులో అత్యంత అవసరమైన అదనపు ప్రజా రవాణా మౌలిక సదుపాయాలను అందించనుంది.

---

- **నిర్ణయం:** వాటాదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఆర్థిక బిల్లు 2021కు ప్రభుత్వం సవరణలు చేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.
- **ప్రయోజనాలు:** పన్ను ప్రతిపాదనల కోసం ప్రభుత్వం 2021ఆర్థిక బిల్లుకు సవరణలు చేసింది. ఈ పన్ను ప్రతిపాదనలు ప్రభుత్వానికి సరియైన సమయానికి ఆదాయాలను అందించనున్నాయి. అంతేకాక ప్రస్తుత ప్రొవిజన్లను ఈ బిల్లు క్రమబద్ధీకరిస్తుంది.
- ఆర్థిక బిల్లులో ప్రతిపాదించిన మార్పులపై వాటాదారుల అభిప్రాయాలకు అనుగుణంగా ఈ సవరణలను చేపట్టింది.
- 2021 ఆర్థిక బిల్లులో చేపట్టిన సవరణలు పన్ను చెల్లింపుదారులందరికీ ఈక్విటీని, సమగ్రతను అందిస్తాయి. ●

# రక్షణ రంగంలో సమూల మార్పులు

## ॥ मरमानम मांड वडिच्चेलव् तेट्रम येना नानो येमम पडईक्कु ॥

**ప్రతిష్ట, వీరత్వం, హుందాతనం, విశ్వాసం – ఏ దేశ సైన్యానికైనా ఉండవలసిన లక్షణాలు**

ప్రముఖ తమిళ కవి తిరువల్లూవార్ చెప్పిన ఈ ప్రముఖ సందేశాలను భారతదేశ సైన్యం అనుసరిస్తోంది. ముందటి ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పెంచుతూ రక్షణ రంగానికి మరింత ప్రోత్సహమిస్తోంది. కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలకు, ఆధునీకరణలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.




దేశీయంగా తయారు చేసిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్‌ను రూ.**48,000** కోట్లకు కొనేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టాప్ **25** ఆయుధాల ఎగుమతిదారుల జాబితాలో భారత్ ఒకటిగా ఉంది.

భారీ మంత్రిత్వ శాఖలలో ఒకటైన రక్షణ రంగం ప్రాజెక్టుల ఆమోదాల విషయంలో అసమర్థత వల్ల రక్షణ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. రక్షణ మంత్రిత్వ శాఖ కేవలం దేశ రక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా.. సైన్యం, నావికాదళం, వైమానిక దళానికి, తీర రక్షక దళానికి చెందిన 1.5 మిలియన్ మంది సాయుధ దళాల సంక్షేమానికి కూడా బాధ్యత వహించవలసి ఉంది. సంప్రదాయంగా రక్షణ మంత్రిత్వ శాఖకు వార్షిక బడ్జెట్‌లో అత్యధిక వాటాను ఇస్తారు. కానీ ఆ మొత్తం సరిగ్గా వినియోగింపబడలేదు. ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2014లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రక్షణ మంత్రిత్వ శాఖలో సమూల మార్పులకు పెద్దపీట వేశారు. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా సైనిక మౌలిక సదుపాయాల్లో వేగవంతమైన అభివృద్ధిని చేపట్టింది. శత్రు దేశాలు భారత్ విషయంలో మరోసారి ఆలోచించే విధంగా విధానాలను రూపొందిస్తోంది మోదీ ప్రభుత్వం.

**స్వదేశీని ప్రోత్సహించేందుకు రక్షణ సామాగ్రి సేకరణ విధానం :**

2016లో ప్రకటించిన రక్షణ సామాగ్రి సేకరణ విధానం మరింత

### రక్షణ రంగాన్ని స్వావలంబనగా మార్చే కార్యక్రమం..




చిన్న తరహా పరిశ్రమలతో అంకురాలను అనుసంధానించే కార్యక్రమాన్ని ఆవిష్కరించింది.

మేక్ ఇన్ ఇండియా కింద సైనిక, పరికరాల తయారీని ప్రారంభించింది.

రూ.**52,000** కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను తయారీ కోసం కేటాయింపు




తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో రెండు రక్షణ కారిడార్ల ఏర్పాటు

సైన్యాన్ని ఆధునీకరించడానికి 2021–22 ఏడాది బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని 18.75 శాతం పెంచింది. ఏదైనా కొత్త ఆయుధం కొనుగోలుకు రూ.500 కోట్ల వరకు ఖర్చు పెట్టేందుకు సైన్యానికి చెందిన మూడు సాయుధ దళాలకు అనుమతి లభించింది.

## సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి

| 2008 నుంచి | 2014 వరకు |
| --- | --- |
| 3600 కి.మీ రహదారి | 7270 వంతెనలు |
| **2014-2020** | |
| 4700 కి.మీ రహదారి | 14953 వంతెనలు |

### ప్రాణాంతక ఆయుధాల కొనుగోలు..

భారత్ ఈ ఏడాది రష్యా నుంచి ఎస్–400 వాయు రక్షణ వ్యవస్థను పొందనుంది. కలాష్నికోవ్ ఏకే–203 రైఫిల్స్‌ను దేశీయంగా తయారు చేసింది. అల్ట్రా–లైట్ హోవిట్జర్ ట్యాంకులను, స్కార్పీన్ జలాంతర్గాములను దేశంలోనే తయారవుతున్నాయి.



### సీడీఎస్ పదవి ఏర్పాటు..



రక్షణ సిబ్బంది చీఫ్ పదవిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ పదవి ఏర్పాటు చేయాలని రెండు దశాబ్దాలకు పైగా డిమాండ్ ఉంది. భారత తొలి సీడీగా జనరల్ బిపిన్ రావత్ పదవీ బాధ్యతలు చేపట్టారు.

### ఉగ్రవాద కార్యకలాపాల కట్టడి

జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత, ఉగ్రవాద కార్యక్రమాలు భారీగా తగ్గాయి.




**మరింత కఠినంగా యుఎపిఎ:** ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా నిర్మూలించేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ)కు చెందిన బిల్లులో సవరణలు చేయడం ద్వారా పూర్తి అధికారాలను ఇచ్చింది. ఈ సవరణ ద్వారా చట్టవిరుద్ధ కార్యక్రమాల (నివారణ) చట్టం-యుఎపిఎను మరింత కఠినంగా మార్చింది.

**డిఆర్‌డిఒ బడ్జెట్ పెంచడం:** ఈ ఏడాది డిఆర్‌డిఒ కు కేటాయించిన మూలధన కేటాయింపులను 8 శాతం వరకు పెంచింది. రక్షణ రంగంలో పరిశోధనను ప్రోత్సహించేందుకు ఈ కేటాయింపులను పెంచింది.

ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ విధానంలో దేశంలో రక్షణ ఉత్పత్తుల తయారీని ప్రోత్సహిస్తోంది. ఈ విధానం ద్వారా రక్షణ ఉత్పత్తులను ఇక్కడే డిజైన్ చేసి, అభివృద్ధి చేయడం, ఉత్పత్తి చేయడానికి భారతీయ కంపెనీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. రక్షణ ఉత్పత్తుల కొనుగోలులో కూడా మన దేశ కంపెనీలకే తొలి ప్రాధాన్యం కల్పిస్తోంది.

నిధులు కేటాయింపులకు పలు ప్రణాళికలను గుర్తించడం మరో పెద్ద సవాలుగా ఉంది. అలాగే విధాన పర నిర్ణయాలను అత్యవసరంగా తీసుకోవాల్సి వచ్చింది. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల కొరతతో ఇబ్బంది పడుతోన్న సైనిక సిబ్బంది కోసం 50,000 బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను కొనుగోలు చేసింది. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు సరిపడా లేకపోవడంతో అంతకుముందు మన జవాన్లకు ఉగ్రవాద నిరోధ కార్యక్రమాల్లో పాల్గొనాలంటే కత్తి మీద సాములాగా ఉండేది.

రెండు దశాబ్దాల పాటు వేచి చూసిన తర్వాత, సైనిక సిబ్బంది కోసం హెల్మెట్లను సేకరించే ప్రక్రియకు ఆమోదం తెలిపారు. అంతకుముందు ఈ హెల్మెట్ల విషయంలో తీవ్ర కొరతను ఎదుర్కొన్నారు. రూ.180 కోట్ల ఖర్చుతో 1.58 లక్షల హెల్మెట్లను తయారు చేసే ఒప్పందాన్ని కాన్పూర్‌కు చెందిన ఎంకేయూ పరిశ్రమకు ఇచ్చారు.

2016 ఏడాది సైన్యానికి చారిత్రాత్మకమైనదిగా ఉంది. వైమానిక దాడులు జరిపిన తర్వాత, పాకిస్తాన్ నుంచి ఏదైనా సంఘటనలు జరిగినా వాటిని నిరోధించే లక్ష్యంగా వైమానిక దళం పనిచేసింది. వేగవంతమైన విధానంలో రూ.20,000 కోట్ల విలువైన రక్షణ రంగ ఒప్పందాలను కుదుర్చుకునేందుకు సాయుధ దళాల భద్రతా విషయాలను పర్యవేక్షించే మంత్రి మండలి కమిటీ ఆమోదం తెలిపింది.

దేశంలో సరిపడా ప్రమాదకరమైన ఆయుధాలు, మందుగుండు సామాగ్రి నిల్వలు లేవని మాజీ కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ పార్లమెంట్‌లో విడుదల చేసిన నివేదికలో పేర్కొన్నారు. ఈ పరిస్థితి మార్చి 2013 నాటికి తీవ్ర ఆందోళనకరంగా ఉందన్నారు. కానీ ఇటీవల కాలంలో ప్రభుత్వం తీసుకుంటోన్న ప్రయత్నాలు దేశంలో సైనిక వ్యవస్థను చాలా శక్తివంతంగా మార్చాయి. 43 ఏళ్ల వేచి చూసిన తర్వాత, ఒకే ర్యాంకుఒకే పింఛనును ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ■




# ప్రపంచ వేదికపై మెరిసిన భారత్

**సార్వత్రిక ఎన్నికల్లో అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత 2014లో అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత మోదీ సరికొత్త స్నేహితులను చేసుకుంటూ భారత విదేశీ విధానాన్ని పునరుజ్జీవింపచేశారు. ఇదే సమయంలో పాత మిత్ర దేశాలతో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేశారు. 21వ శతాబ్దంలో దేశ ప్రయోజనాలను అర్థం చేసుకున్న ప్రధాన మోదీ 'ఇండియా ఫస్ట్' అనే విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ప్రధాని విదేశాంగ విధానంలో చేపట్టిన రెండు సూత్రాలు – 'యాక్టింగ్ ఈస్ట్', 'లుకింగ్ ఈస్ట్'లు భారత ప్రపంచ ఆశయాలకు సరికొత్త రూపాన్ని ఇచ్చాయి.**

2014 నుంచి 'పొరుగుకు ప్రాథమ్యం(నైబర్ ఫస్ట్)' అనే విధానం అమలు చేయడం ద్వారా, మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఇతర దేశాలకు చేరువవుతోంది. ఇదే పంథాల్లో ముందుకు వెళ్తూ, 'ఎక్స్‌టెండెడ్ నైబర్‌హుడ్' విధానం ద్వారా కూడా ఇతర దేశాలతో ఉన్న సంబంధాలను మెరుగుపరుచుకుంటోంది.

వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను గణనీయంగా మెరుగుపరుచుకుంటూ, ఆ తర్వాత కాలంలో లబ్ది పొందాలనిమోదీ పాలన ఆలోచన చేస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో 'వసుదైవ కుటుంబకమ్'(ప్రపంచమే కుటుంబం) అనే పురాతన విధానాన్ని తిరిగి ఆవిష్కరించి ప్రపంచ అధినేతగా భారత్ నిలబడింది.

**ద్వైపాక్షిక సంబంధాల్లోకి తిరిగి జీవితాన్ని చొప్పించడం..**

కరోనా సమయంలో ఎక్కడికక్కడ ప్రపంచమంతా స్తంభించిపోయినప్పుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ కమ్యూనిటీ తరఫున నిలబడుతూ ప్రపంచ సమస్యలను పలు వర్చ్యువల్ సమావేశాల్లో చర్చించారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, గల్ఫ్, పశ్చిమ ఆసియా దేశాలతో భారత్‌కున్న సంబంధాలను మరింత బలోపేతం చేశారు. జీ–20, నామ్ సదస్సులలో పాల్గొన్నారు.

- కరోనా మహమ్మారి సమయంలో, బంగ్లాదేశ్‌తో తమకున్న స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేసేందుకు, తన జాతీయ దినోత్సవం సందర్భంగా ఆ దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. బంగ్లాదేశ్ పర్యటన కూడా చేపట్టారు.
- బంగ్లాదేశ్, నేపాల్‌తో సరిహద్దు సహకారాన్ని మరింత పెంచుకోవడమే లక్ష్యంగా ఎన్నో ప్రయత్నాలను చేపడుతున్నారు.
- మాల్దీవూస్ పర్యాటన సందర్భంగా, ఆయనకు అత్యున్నత పౌర పురస్కారం 'రూల్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్' లభించింది. అదేవిధంగా యూఏఈ పర్యటనలో అక్కడి అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్

ఆఫ్ జాయేద్' కూడా దక్కింది.

- ఎనిమిదోసారి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ తాత్కాలిక సభ్య దేశంగా చోటు దక్కించుకుంది.
- ఏప్రిల్‌లో శ్రీలంకలో ఉగ్రవాదుల దాడి జరిగిన తర్వాత అక్కడి ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీలంకలోని సెయింట్ ఆంటోని చర్చిని సందర్శించారు. ఉగ్రవాదుల బాంబు దాడి జరిగిన ప్రదేశాల్లో ఇదీ ఒకటి.
- 'వుహాన్ స్పిరిట్', 'చెన్నై కనెక్ట్' అనే కార్యక్రమాలతో చైనాతో సంబంధాలను మరింత మెరుగుపరుచుకునేందుకు కృషి చేస్తోంది.
- ఎస్‌సీఓ సదస్సు, జపాన్‌లోని జీ20 సదస్సు, బ్రెజిల్‌లోని బ్రిక్స్ సదస్సు, రష్యాలోని ఆర్థిక ఫోరమ్ సమావేశం వంటి ప్రపంచ సదస్సులలో ప్రధాని మోదీ తన సత్తాను చాటుతున్నారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయిల్, ఫ్రాన్స్, యూకే, జపాన్, అమెరికా, దక్షిణ కొరియాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసిన తర్వాత, ఇరాన్, సౌదీ అరేబియావంటి పశ్చిమ ఆసియా దేశాలతో కూడా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేశారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో కూడా భాగస్వామ్యం మరింత బలంగా మారింది.
- పలు ప్రయత్నాల తర్వాత గత కొన్నేళ్లలో ఇరాన్‌తో సంబంధాలు కూడా పూర్తిగా మారిపోయాయి. భారత్ ఇరాన్‌తో సంబంధాలను మరింత సుస్థిరం చేసుకోవడానికి చబహర్‌పై చరిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకుంది.
- పాలస్తీనాతో సంబంధాలు కూడా మెరుగైన స్థాయిలోనే ఉన్నాయి. 2018లో పాలస్తీనాను సందర్శించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గ్రాండ్ కాలర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ పాలస్తీనా అవార్డును కూడా ప్రదానం చేశారు.
- ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ, ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం(ఆర్‌సిఇపి) సభ్యురాలిగా చేరేందుకు భారత్ నిరాకరించింది. ■

## ఉగ్రవాదంపై పోరులో పాకిస్తాన్ బహిష్కరణ...

- ఉగ్రవాదులకు నిధులు అందకుండా చేసే అంతర్జాతీయ సంస్థ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఎటీఎఫ్) ద్వారా పాకిస్తాన్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టించడంలో భారత్ కీలక పాత్ర పోషించింది. ఆసియా–పసిఫిక్ సబ్ గ్రూప్లో కూడా పాకిస్తాన్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టించింది.
- కుల్‌భూషణ్ జాదవ్‌ను భారత రాయబారి కలుసుకునేందుకు అవకాశం కల్పిస్తూ అంతర్జాతీయ న్యాయస్థానంలో మన దేశం విజయం సాధించింది.

## చేయూతనిస్తోన్న భారత్



2015లో నేపాల్ భూకంపం బారిన పడినప్పుడు భారత్ వెంటనే ప్రత్యేక విమానం ద్వారా సహాయ సహకారాలను అందించింది. అంతేకాక 67 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం కూడా చేసింది.



ఇండోనేషియాలో సునామీ, భూకంపం వచ్చినప్పుడు కూడా 'ఆపరేషన్ సముద్ర మైత్రి' ద్వారా బాధితులకు భారత్ సాయమందించింది.



ఇడాయి తుఫాను తర్వాత మొజాంబిక్ ఒప్పందానికి సహాయం చేయడంలో భారత్ మద్దతునిచ్చింది.

### వ్యాక్సిన్ మైత్రి

కరోనా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసిన భారత్, ఇతర దేశాలకు కూడా వ్యాక్సిన్ మోతాదులను సరఫరా చేస్తూ సాయమందిస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో కూడా భారత్ ఇతర దేశాలకు ఔషధాలను, ఇతర సహాయ సహకారాలను అందించింది. కొన్ని దేశాలు భారత్‌ను 'హనుమాన్'గా అభివర్ణించాయి. 'వ్యాక్సిన్ మైత్రి' ద్వారా భారత్ 95 దేశాలకు ఆరు కోట్లకు పైగా కరోనా వ్యాక్సిన్ మోతాదులను సరఫరా చేసింది.

### అంతర్జాతీయ సౌర కూటమి(ఐఎస్ఎ)

ఫ్రాన్స్ మద్దతుతో భారత్ ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ ను ఏర్పాటు చేసింది. భారత్ లో ఉన్న తొలి అంతర్జాతీయ సంస్థ సెక్రటేరియట్ ఈ సంస్థకు చెందినదే.

### అంతర్జాతీయ యోగా దినోత్సవం..

పురాతన కాలం నాటి భారతీయ యోగా సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపబడింది. జూన్ 21ను ప్రపంచమంతా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటోంది.

### క్వాడ్..

అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కూడిన క్వాడ్‌లో భారత్ అతి ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిగా ఉంది. ఆసియా, పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మక పరంగా ఈ భాగస్వామ్యం చాలా ముఖ్యమైనది.

### 2+2 డైలాగ్..

భారత్, అమెరికాలు 2018లో 2+2 మంత్రివర్గ చర్చలు ప్రారంభించాయి. అక్టోబర్ 2020లో మూడో ఎడిషన్‌కు చెందిన 2+2 డైలాగ్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ మంత్రుల సదస్సులో అమెరికాతో భారత్ చాలా ఒప్పందాలు కుదుర్చుకుంది.




# శతాబ్దాల నిరీక్షణకు తెర..

**ఎన్నో ఏళ్లుగా నిరీక్షించిన అయోధ్య రామ మందిరం నిర్మాణానికి పచ్చజెండా ఊపుతూ నవంబర్ 9, 2019న సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు దేశమంతా స్వాగతిస్తోందని తెలుపుతూ దేశ ప్రజల ఆనందోత్సవాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాలుపంచుకున్నారు. ఈ తీర్పును భారత్‌కు సరికొత్త ఉషోదయంగా అభివర్ణించారు. రామ మందిరం నిర్మాణమైనా లేదా కర్తార్‌పూర్ కారిడార్ అయినా లేదా కాశీ విశ్వనాథ్ కారిడార్ అయినా, జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అయినా, త్రిపుల్ తలాక్‌పై నిషేధమైనా, పౌరసత్వ సవరణ చట్టమైనా.. భారత్ వేగవంతమైన పురోగతికి మార్గనిర్దేశం చేస్తున్నాయి.**

గత ఏడాది ఆగస్ట్ 5న రామ మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏం చెప్పారంటే, ''దళితులు–వెనుకబడిన ప్రజలు–గిరిజనులు, సమాజంలో ప్రతి వర్గం స్వాతంత్ర్య సమరంలో గాంధీజీకి సహకరించిన మాదిరిగా, ప్రజలందరి సహకారంతో రామ మందిర నిర్మాణం ధర్మబద్ధంగా ప్రారంభమైంది. " అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాముడు భారత దేశ ఆదర్శాలకు ప్రతీకని అన్నారు. భారతీయులకు రాముని పట్ల అచంచలమైన విశ్వాసం ఉందనీ అన్నారు. మానవ జాతి రాముని మార్గాన్ని అనుసరించిన వేళ అభివృద్ధి జరుగుతోందనీ, ఆ మార్గాన్ని విడనాడిన వేళ విధ్వంసం జరిగిందనీ మోదీ అన్నారు. ప్రతి ఒక్కరి భావాలను మనం గౌరవించాల్సి ఉంది. ప్రతి ఒక్కరి సహకారం, విశ్వాసంతో మన అభివృద్ధి జరుగుతుంది. రామ రాజ్యానికి చెందిన ఈ భావన, దేశ సాంస్కృతిక వారసత్వాన్ని మార్చింది. గత కొన్నేళ్లలో తీసుకున్న కీలక నిర్ణయాలు ప్రభుత్వ అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.



## అయోధ్య తీర్పు

ఈ చారిత్రాత్మక సందేశం దేశ సామాజిక సామరస్యం, సద్భావనను ప్రతిబింబిస్తోంది.



**492**

ఏళ్ల నుంచి నిలిచిపోయి ఉన్న అయోధ్యలో రామ మందిరం నిర్మాణం తీర్పు నవంబర్ 9, 2019న వెలువడింది. రామ మందిరం నిర్మాణం చేపట్టవచ్చని చెబుతూ సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు చెప్పింది.

- ఆగస్ట్ 5, 2020న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ మందిర నిర్మాణంతో అయోధ్యకు సరికొత్త శోభ తేవడమే కాక, ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టనుంది.
- ప్రతి రంగంలో అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఊహించిన మాదిరిగానే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు అయోధ్యలో కొలువైన భగవంతుడు రాముడిని, జానకి మాతను సందర్శించేందుకు పెద్ద ఎత్తున వస్తారు.

## 1 దేశం చట్టం చిహ్నం

### వాస్తవ రూపం దాల్చింది

**ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు, రెండు జాతీయ పతాకాలు ఉండాల్సినవసరం లేదని డాక్టర్. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చెప్పిన సిద్ధాంతం 72 ఏళ్ల తర్వాత వాస్తవ రూపం దాల్చింది. ఆర్టికల్ 370, 35ఏ రద్దుచేసిన తర్వాత, ప్రస్తుతం జమ్ము కశ్మీర్ కూడా మిగతా భారతదేశంలో జరుగుతోన్న వేగవంతమైన అభివృద్ధికి నోచుకుంది.**



- జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ను రద్దు చేసే నిర్ణయం ఆగస్ట్ 5, 2019న తీసుకున్నారు. 60 ఏళ్లకు పైగా కొనసాగిన ఈ పక్షపాతానికి ఎట్టకేలకు తెరపడింది.
- ఇది మిగతా భారతదేశంతో పాటు జమ్ము కశ్మీర్‌ను ఏకీకృతం చేసింది.
- ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మొత్తం ప్రాంతమంతా రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా–జమ్ముగా, కశ్మీర్‌గా(శాసనసభతో కూడిన), శాసనసభ లేకుండా లధాఖ్‌గా ఏర్పాటు చేసింది.
- పార్లమెంట్‌లో రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ బిల్లును ఆమోదించింది. 70 ఏళ్లుగా లధాఖ్‌లో ఉన్న డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది.
- ప్రస్తుతం జమ్ము, కశ్మీర్, లధాఖ్‌లో సామాజికంగా, ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందుతోన్న ప్రాంతాలుగా ఉన్నాయి. కొత్త నివాస చట్టాన్ని ప్రవేశపెట్టారు. అక్కడి స్థానిక ప్రజలకు ప్రజాస్వామ్య హక్కులు కల్పించబడ్డాయి.

## పక్షపాత విధానం త్రిపుల్ తలాక్‌కు ముగింపు



- దేశ పార్లమెంట్ చరిత్రలో జూలై 30, 2019 ఒక మైలురాయిగా నిలిచింది. పార్లమెంట్ త్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేసింది. త్రిపుల్ తలాఖ్ నుంచి ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించడం ప్రభుత్వ ఉద్దేశ్యాలలో ఒకటిగా ఉంది. మహిళల అనుమతి లేకుండా ఏకపక్షంగా విడాకులు ఇచ్చేలా ఈ త్రిపుల్ తలాఖ్ రాజ్యాంగ విరుద్ధమని ప్రభుత్వం పేర్కొంది.
- త్రిపుల్ తలాఖ్ రద్దును పార్లమెంట్‌లో ఆమోదించిన తర్వాత మాట్లాడిన హోమ్ మంత్రి అమిత్ షా, రాజా రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ వంటి సంస్కర్తల మాదిరిగా చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరును గుర్తుంచుకుంటారని చెప్పారు. ■

## కర్తార్‌పూర్ కారిడార్

- కర్తార్‌పూర్ కారిడార్ గత ఏడాది ప్రారంభమైంది. ఇది భారత్‌లోని గురుదాస్‌పూర్‌లో డేరా బాబా సాహిబ్‌ను పాకిస్తాన్‌లో గురుద్వారా కర్తార్‌పూర్ సాహిబ్‌ను కలుపుతోంది.
- సిక్కు మత వ్యవస్థాపకుడు, గురు నానక్ దేవ్ జీ తన చివరి రోజుల్లో కర్తార్‌పూర్‌లోనే నివసించారు. సిక్కు అనుచరులకు మాత్రమే అందుబాటులో ఉన్న పవిత్రమైన స్థలం ఇది.
- నవంబర్ 9, 2019న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించారు. దీన్ని రూ.120 కోట్ల ఖర్చుతో నిర్మించారు.
- ఏ మతానికి చెందిన భారతీయ యాత్రికులైనా ఈ కారిడార్ ద్వారా పవిత్ర స్థలం కర్తార్‌పూర్‌ను సందర్శించవచ్చు. ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఎలాంటి వీసా అవసరం లేదు.



## పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లలో ఊచకోతకు గురైన మైనార్టీలకు రక్షణ కల్పించే చట్టం సిఎఎ



- పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో ఊచకోతకు గురైన మైనార్టీలకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఉన్న అడ్డంకులను పౌరసత్వ సవరణ చట్టం తొలగిస్తోంది. అంతేకాక, రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న కార్యక్రమాలలో పాల్గొనని శరణార్థులకు కూడా సహేతుకమైన కారణాలపై పౌరసత్వాన్ని అందిస్తోంది. దేశం ఇప్పటికే బంగ్లాదేశ్ రచయిత తస్లీమా నస్రీన్‌కు ఆశ్రయం కల్పించింది.

- పౌరసత్వ చట్టానికి సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. భారతదేశానికి పొరుగున్న దేశాలు–పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లలో వివక్షతకు గురైన మైనార్టీల హక్కులు, గౌరవాన్ని రక్షించేందుకు ఎన్నో దశాబ్దాలుగా ఉన్న సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించింది.

- ఈ చారిత్రాత్మకమైన బిల్లును 2019 డిసెంబర్ 9న లోక్‌సభ, 2019 డిసెంబర్ 11న రాజ్యసభలు ఆమోదించాయి. అదే ఏడాది డిసెంబర్ 12న ఈ బిల్లును రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆమోదించారు. దీంతో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల నుంచి వచ్చే హిందూ, సిక్కు, బౌద్ధులు, పార్శీలు, జైనులు, క్రైస్తవులకు భారత పౌరసత్వం ఇచ్చేందుకు అనుమతి ఉంటుంది.




- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల ప్రాజెక్టులలో కేదరనాథ్ నగరాన్ని సుందరీకరించడం కూడా ఉంది. గత కొన్నేళ్ల క్రితం ప్రకృతి ప్రకోపానికి గురైన ఈ ప్రాంతం ప్రస్తుతం తన శోభను సంతరించుకుంటోంది.
- 2013లో జూన్ 16–17న రాత్రిపూట హఠాత్తుగా వచ్చిన తుఫానుతో భారీ వరదలు సంభవించాయి. విరిగిపడిన కొండచరియలు వేల మంది జీవితాలను అతలాకుతలం చేశాయి. చాలా మంది తమ ఇండ్లను, ఆస్తులను కోల్పోయారు. విరిగిపడిన కొండచరియలతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది.

## కాశీ విశ్వనాథ్ కారిడార్

నిర్మాణంలో ఉన్న ఈ కారిడార్ శ్రీ కాశీ విశ్వనాథ్ భక్తుల విశ్వాసానికి ప్రతీకగా రూపొందుతోంది.



- హిందూ విశ్వాసాలకు అతిముఖ్యమైన గమ్యస్థానంగా శ్రీ కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని ఆది శంకరాచార్య నిర్మించారు. 'మా గంగా', 'కాశీ విశ్వనాథ్'లను అనుసంధానించడానికి ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన ప్రయత్నాలు జరుగుతున్నాయి.

- ఈ ప్రాజెక్టు ద్వారా కేవలం ఈ ప్రాంతాలను కలుపడమే కాదు, మొత్తం వారాణసిలో వేగవంతమైన అభివృద్ధి జరుగుతోంది. ఈ ప్రాజెక్టు సంకల్పించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఆలయాన్ని పునరుద్ధరిస్తున్నారు.

- బాబా విశ్వనాథ్ ఆలయాన్ని గంగాతో అనుసంధానించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీ కాశీ విశ్వనాథ్ తీర్థయాత్ర ప్రాజెక్టుకు మార్చి 8, 2019న శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కింద, 50,261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 24 భవన్లుగా వ్యాపించి ఉంది.

### ఐదు దశాబ్దాల తర్వాత బోడో ఒప్పందంతో శాంతి

- సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ స్ఫూర్తితో బోడో సమస్యను ప్రభుత్వం పరిష్కరించింది. పలు ఒప్పందాల ద్వారా 50 ఏళ్లకు పైగా ఉన్న అస్థిరత్వాన్ని తొలగించింది.
- ఈ ఒప్పందంలో అస్సాం ప్రాదేశిక సమగ్రత కోసం ప్రత్యేక శ్రద్ధను తీసుకుంది ప్రభుత్వం. బోడో ప్రాంత అభివృద్ధి కోసం రూ.1,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రధాన స్రవంతిలో ఉన్న 1615 మంది బోడో తీవ్రవాదులు లొంగిపోయారు.

### రెండు దశాబ్దాల కిందటి బ్రూ-రియాంగ్ శరణార్థుల సమస్యకు పరిష్కారం

- రెండు దశాబ్దాల కిందటి బ్రూ–రియాంగ్ శరణార్థుల సమస్యను పరిష్కరించి, మిజోరాం, త్రిపురలతో కేంద్ర ప్రభుత్వం త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంది.
- సుమారు 34 వేల మంది నిర్వాసితులు అస్సాంలో స్థిరపడేందుకు అనుమతి లభించింది. త్రిపుర పునరుద్ధరణకు, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.600 కోట్లను ఇచ్చింది.

---

ఐక్యమత్యంతో ప్రతి ఒక్కరూమలుచుకుంటే, దేశం కూడా అభివృద్ధి సాధించి, మరిన్ని తరాలకు స్ఫూర్తిదాయకంగా, మార్గదర్శకంగా నిలవనుంది. ■



7 సంవత్సరాలు

నవ భారత నిర్మాణంలో

**ఒకే దేశం,**
**ఒకే సేవ**

# సౌకర్యాలను తేలికగా అందించేందుకు సేవల ఏకీకరణ..

దేశంలోని యువతకు మెరుగైన నగరాలు మాత్రమే కాదు, ఉన్నతమైన గ్రామాలు, పట్టణాలు కూడా కావాల్సి ఉంది. వివిధ రకాలసౌకర్యాలను ఏకీకరించడం, వాటిని ఏకీకృతం చేసి ఒకే పేరు కిందకు అంటే ఒకే దేశం, ఒకే సేవగా తీసుకురావడం జరిగింది. అధునాతన పట్టణ కేంద్రాలను నిర్మించడం మాత్రమే కాక, గ్రామాలకు కూడా సులభతర జీవనాన్ని అందించే సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. దేశ అభివృద్ధి పయనానికి సహకారాన్ని అందిస్తోంది.





## ఒకే దేశం, ఒకే మొబిలిటీ కార్డు

ప్రజా రవాణా వ్యవస్థ మెట్రో, క్యాబ్, బస్సు, రైళ్లలో ప్రయాణించేటప్పుడునేషనల్ కామన్ మొబిలిటీ కార్డు(ఎన్‌సీఎంసీ) ప్రయాణికులకు ఇంటిగ్రేటెడ్ యాక్సస్ కల్పిస్తోంది.



## ఒకే దేశం, ఒకే మార్కెట్

ఈ–నామ్ లాంటి కొత్త వ్యవసాయ సంస్కరణలు, విధానాలతో, ఒకే దేశం, ఒకే వ్యవసాయ మార్కెట్ దిశగా దేశం పయనిస్తోంది.





## ఒకే దేశం, ఒకే రేషన్ కార్డు

పౌరులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రదేశానికి తరలి వెళ్లినప్పుడు, కొత్త రేషన్ కార్డులు పొందడంలో ఉన్న సమస్యలను తొలగిస్తోంది ప్రభుత్వం. లబ్ధిదారులు దేశంలో ఎక్కడి నుంచైనా ధరల దుకాణాల వద్ద తమ ఆహార ధాన్యాల కోటాను ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఈ–పీఓఎస్) నుంచి పొందవచ్చు.



## ఒకే దేశం, ఒకే పవర్ గ్రిడ్

దేశంలో ప్రతి ప్రాంతంలో అవసరమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు ఒకే దేశం, ఒకే పవర్‌గ్రిడ్ అనే కీలక సంస్కరణను ప్రవేశపెట్టింది.

## ఒకే దేశం, ఒకే గ్యాస్ గ్రిడ్

**గ్యాస్ ఆధారిత వంట విధానాన్ని అందించేందుకు దేశంలోని పలు ప్రాంతాలకు సజావుగా గ్యాస్ కనెక్టివిటీని అందిస్తోంది. ఈ పథకం దేశంలోని ప్రతి ఇంటికి ఎల్‌పీజీ గ్యాస్‌ను, వాహన ఇంధనంగా సీఎన్‌జీ గ్యాస్‌ను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఒకే దేశం, ఒకే గ్యాస్ గ్రిడ్ రసాయనాలు తక్కువ ఖర్చుకు లభించేలా కూడా సాయం చేస్తున్నాయి. అదేవిధంగా విద్యుత్, రసాయనాలు లాంటి పరిశ్రమలు కూడా లబ్ది పొందుతున్నాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. విదేశీ మారకపు ఖర్చు తగ్గుతుంది.**





## ఒకే దేశం, ఒకే ఫాస్టాగ్

దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారుల్లో సజావుగా ప్రయాణించేందుకు దీన్ని తీసుకొచ్చింది.



## ఒకే దేశం, ఒకే ఆరోగ్య బీమా

దేశంలో కోట్ల మంది ప్రజలకు రూ.5 లక్షల వరకు ప్రయోజనాలను అందిస్తోంది.





## ఒకే దేశం, ఒకే పన్ను

ఒకే దేశం, ఒకే పన్ను. అదే జీఎస్టీ, ఇది పన్ను విధానంలో ఉన్న సమస్యలను నిరోధించి, పరోక్ష పన్ను విధానంలో ఏకరూపతను తీసుకొచ్చింది.



## ఒకే దేశం, ఒకే పరీక్ష

జాతీయ నియామక సంస్థ(ఎన్ఆర్ఏ) ద్వారా పరీక్షలు నిర్వహించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల ప్రక్రియల్లో సంస్కరణలకు తెరతీసింది.



**“ప్రతి భారతీయుడు ఒకే దేశం, ఒకే రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారు. సర్దార్ పటేల్ కల “ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్”ను నెరవేర్చేందుకు మేము ప్రయత్నిస్తున్నాం. దేశ ఐక్యతను బలోపేతం చేసేందుకు ఇలాంటి వ్యవస్థలను మనం అభివృద్ధి చేయాల్సి ఉంది. ఒక ఉమ్మడి ప్రయోజనం కోసం అందరిన్నీ ఏకం చేసేలా పనిచేయాలి. ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలి.**

**– ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**




# భారతీయ మహా నాయకుల వారసత్వానికి గౌరవం

**ప్రభుత్వం మన దేశానికి చెందిన గుర్తింపు ఎరుగని నాయకుల గురించి, అసలు సిసలైన స్ఫూర్తిదాయకమైన నాయకుల గురించి ప్రజలకు తెలియజేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం వారిని వెలుగులోకి తెచ్చేలా పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను చేపడుతోంది. దేశానికి, సమాజానికి నిస్వార్థమైన సేవలందించిన నిజమైన యోధుల త్యాగాలను, సిద్ధించిన కార్యాలను ప్రజలకు తెలియజేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.**

2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్రిటన్‌లో పర్యటించినప్పుడు కవి బసవేశ్వర విగ్రహాన్ని ప్రారంభించారు. ఇది నిజంగా ఒక ముఖ్యమైన సందర్భంగా కొనియాడారు. కర్నాటకకు చెందిన భగవాన్ బసవేశ్వరను భారతదేశానికి చెందిన గొప్ప సంస్కృతికి చిహ్నంగా కొలుస్తారని ప్రశంసించారు. ఆయన సమాజంలో జ్ఞానోదయం కల్పించేందుకు ఎంతో కృషి చేశారని, 12వ శతాబ్దంలోనే మహిళల సాధికారికత కోసం పోరాడారని పేర్కొన్నారు.

భగవాన్ బసవేశ్వర విగ్రహాన్ని విదేశీ నేలపై ప్రతిష్టించడంఅనేది దేశ గొప్ప సంస్కృతితో సంబంధం ఉన్న హీరోలను, భారతీయ విలువలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చేసిన కృషికి ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. విశేషమేమిటంటే, భగవాన్ బసవేశ్వర మాదిరిగా భారతీయ చరిత్రలోని మన నిజమైన జీవిత హీరోలకు సరియైన స్థానం కల్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వానికి చెందిన ప్రతి పనిలో కూడా 'భారత్‌కే తొలి ప్రాధాన్యం' అనే సిద్ధాంతాన్నే పాటిస్తోంది. పార్టీ, భావాజలం, కుటుంబం వంటి వాటిని ప్రభుత్వం దగ్గరకు కూడా రానీయడం లేదు. మంచి పనులను ప్రోత్సహించేందుకు సంస్థాగత మార్పులు చేపడుతోంది.

**ప్రధాన మంత్రుల స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ మ్యూజియానికి రూ.226 కోట్లు ఖర్చు**

దేశ విధానాలలో సమూల మార్పులు తీసుకురావడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషిస్తున్నారు. దేశ ప్రజల కోసం పలు పథకాలను ప్రవేశపెడుతున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగానే దేశానికి ప్రధాన మంత్రులుగా సేవలందించిన వారి జీవితాలను ఆధారంగా చేసుకుని స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్-మ్యూజియాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. దీని కోసం ప్రభుత్వం రూ.226 కోట్లను కేటాయించింది. ఈ మ్యూజియం జాతి నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన పలువురు ప్రధాన మంత్రుల గురించి ప్రజలకు తెలియజేయనుంది.

**బీఆర్ అంబేద్కర్ భావజాలాలతో అనుసంధానమైన పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది**

భారత రాజ్యాంగం లిఖించిన వారిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒకరు. ప్రతి ఒక్కరికీ సమానత్వం కోసం, గుర్తింపు కోసం ఎంతో ప్రయత్నించారు. ఆయన వారసత్వాన్ని కాపాడే లక్ష్యంతో, జాతి నిర్మాణాన్ని ప్రభుత్వం

# గుర్తింపు ఎరుగని నాయకులకు నవ భారతంలో 'పద్మా'లు




దేశంలో వీఐపీ సాంస్కృతికి తెరదించుతూ మోదీ ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చింది. పద్మ లాంటి పురస్కారాలను సామాన్య ప్రజానీకానికి చేరువ చేస్తోంది. ఈ పురస్కారాల ప్రక్రియను సులభతరం చేసింది. లాబీయింగ్ ద్వారా కాకుండా వ్యక్తుల ప్రతిభ ఆధారితంగా గుర్తింపునిస్తూ ఈ పురస్కారాల్లో పారదర్శకతను తెచ్చింది. దేశంలో సామాన్య ప్రజలను నిజమైన హీరోలుగా ప్రభుత్వం గుర్తిస్తోంది. ఏ వార్తాపత్రికలో లేదా న్యూస్ ఛానల్‌లో కూడా వీరి విజయాలు ప్రధాన వార్తలుగా రాలేదు. అస్సాంకు చెందిన బిరుబాలా రాధా, తమిళనాడుకు చెందినపప్పామ్మాల్, డాక్టర్ టీ. వీరరాఘవన్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నారాయణ్ దేవ్‌నాథ్, లధాఖ్‌కు చెందిన సుల్ట్రిమ్ ఛోంగోర్ వంటి గుర్తింపు ఎరుగని చాలా మందికి వారి ప్రతిభను, విజయాలను గుర్తించి పద్మా పురస్కారాలతో ప్రభుత్వం సత్కరించింది.

చేపడుతోంది. ఆయనకు చెందిన ఐదు చరిత్రాత్మక ప్రాంతాలను 'పంచతీర్థ్'గా అభివృద్ధి చేయాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా 2015లోనే ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించాలని ప్రకటించింది. రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషికి గుర్తింపుగా, భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తోంది.

**నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వారసత్వాన్ని పునరుద్ధరించడం**

నేతాజీ సుభాష్ చంద్ర బోస్ నినాదం ఏమిటంటే, 'మీరు నాకు రక్తమిస్తే, నేను మీకు స్వాతంత్య్రం ఇస్తాను'. ఇది ఇప్పటికీ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తోంది. 2018లో ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, స్వేచ్ఛా భారత్‌కు లేదా నేతాజీ నిర్మించిన అజాద్ హింద్ గవర్నమెంట్‌కు 75వ వార్షికోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలు దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఇన్నేళ్లకు భారతదేశానికి చెందిన అత్యంత ప్రియమైన నాయకుడి వారసత్వానికి గుర్తింపు లభించింది. 2019లో గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో అజాద్ హింద్ ఫౌజ్‌కు చెందిన నలుగురు సభ్యులు పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌కు చెందిన పత్రాలను వెలికితీయాలని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన కుటుంబ సభ్యుల నుంచి ఈ డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. 2014లో ప్రధాని మోదీ జపాన్‌లో పర్యటించినప్పుడు, నేతాజీ ప్రాణ మిత్రుడు సైచిరో మిసుమితో సమావేశమయ్యారు.

**సర్దార్ పటేల్: సమైక్య భారత్ కోసం పోరాడిన నాయకుడు**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని కెవాడియాలో 'స్టాట్యూ ఆఫ్ యునిటీ'ని ఏర్పాటు చేశారు. సమైక్య భారత్ కోసం పోరాడిన ఉక్కు నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఘనతకు గుర్తింపుగా ఈ స్టాట్యూ ఆఫ్ యునిటీని ఏర్పాటు చేశారు. ఈ 600 అడుగుల భారీ విగ్రహం



ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహం. గుజరాత్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నరేంద్ర మోదీ 2013లో ఈ స్టాట్యూకి శంకుస్థాపన చేశారు. స్వాతంత్య్ర భారత్‌లో తొలి హోమ్ మంత్రిగా సర్దార్ వల్లాభాయ్ పటేల్ బాధ్యతలు నిర్వహించారు. కానీ అధునాతన భారత్‌ను నిర్మించడంలో ఆయన సహకారాన్ని అంతకుముందు ప్రభుత్వాలు పూర్తిగా గుర్తించలేకపోయారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ చర్యల ద్వారా సర్దార్ వల్లాభాయ్ పటేల్ వారసత్వాన్ని పునరుద్ధరిస్తోంది.

**వీర్ సావర్కర్ : బ్రిటిష్ వారిని ఎదిరించిన చిచ్చర పిడుగు**

దేశంలో అత్యుత్తమ సమర యోధుల్లో వీర్ సావర్కర్ ఒకరు. ఆయనకు సరియైన గుర్తింపు ఇవ్వడం కోసం నిరంతరాయంగా ప్రభుత్వం పనిచేస్తోంది. గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయ పార్టీల చేత నిర్లక్ష్యానికి గురైన వీర్ సావర్కర్‌ను, ఆయన వారసత్వాన్ని మళ్లీ వెలుగులోకి తీసుకొచ్చేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆయన తన వయసులో అండమాన్ నికోబార్‌లో సెల్యూలార్ జైలులోనే ఎక్కువ కాలం గడిపారు.

అదేవిధంగా భారత్ స్వాతంత్య్రం కోసం పోరాడిన ఇతర ప్రముఖుల వారసత్వాన్ని తిరిగి ఆవిష్కరించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. వారిలో ఛత్రపతి శివాజీ మహారాజా, బిర్సా ముండా, ధీన్‌బందు సర్ ఛోటు రామ్‌లున్నారు.■



# భారత స్వాతంత్ర్య విప్లవోద్యమానికి మార్గదర్శులు



**భారత స్వాతంత్ర్య సమరంలో ఎన్నో సంఘటనలు మనకు స్ఫూర్తిని, ఉత్తేజాన్నీ ఇస్తాయి. ఇటువంటి సంఘటనలను అమృత్ మహోత్సవ్ వెలుగులోకి తెచ్చి మన సంస్కృతిలోని వైవిధ్యాన్నీ, గొప్పతనాన్నీ చాటుతుంది.**

భగవద్గీతలో శ్రీ కృష్ణ భగవానుడు - సమ దుఃఖ సుఖం, ధీరం, సః అమృతత్వాయ కల్పతే అన్నాడు. కష్ట సుఖాలను ఎవరైతే ఒకేవిధంగా స్వీకరిస్తారో అట్టి వారు మోక్షం పొందడానికి అర్హులవుతారు, అని దీని అర్థం. అమృత్ మహోత్సవ్ నుంచి భారత్ ఉజ్వల భవిష్యత్‌ను పొందేందుకు ఇది మనకు ప్రేరణగా నిలుస్తోంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో సంఘటనలు, ఎన్నో పోరాటాలు మనల్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. 1857లో జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటం, మహాత్మాగాంధీ విదేశాల నుంచి తిరిగి రావడం, సత్యగ్రహ్ ద్వారా దేశ శక్తి ఏమిటో నిరూపించడం, లోకమాన్య తిలక్ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునివ్వడం, నేతాజీ సుభాష్ చంద్ నేతృత్వంలో అజాద్ హిందూ ఫౌజ్ ఢిల్లీ మార్చ్, 'దిల్లీ ఛలో' అనే నినాదం ఇప్పటికీ భారత్ మర్చిపోలేదు.

> ''శతాబ్దాలుగా భారత స్వాతంత్ర్య కోసం లక్షల మంది ప్రజలు వేచిచూసిన సమయాన్ని మనం తలుచుకుంటే, 75 ఏళ్ల స్వాతంత్ర్యం ఎంత చరిత్రాత్మకమైనదో, ఎంత మహిమాన్వితమైనదో మనకు అర్థమవుతుంది. ఈ పండుగ భారత దేశ సంప్రదాయాన్ని, స్వాతంత్ర్య పోరాట ప్రతిరూపాన్ని, స్వతంత్ర భారత పురోగతిని తెలియజేస్తుంది''
>
> – **ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



**శ్యామ్‌జీ కృష్ణ వర్మ - తుది శ్వాస వరకు దేశం కోసం పోరాడిన విప్లవకారుడు**

శ్యామ్‌జీ కృష్ణ వర్మ అక్టోబర్ 4, 1857లో గుజరాత్‌లోని కుచ్ జిల్లా మాండ్వి పట్టణంలో జన్మించారు. 1857 తిరుగుబాటు గురించి వింటూ శ్యామ్‌జీ కృష్ణ పెరిగారు. ఆయనకు 20 ఏళ్ల వయసు వచ్చినప్పటి నుంచే విప్లవాత్మక కార్యకలాపాల్లో పాల్గొన్నారు. తదుపరి చదువుల కోసం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లిన శ్యామ్‌జీ అక్కడ నివాసం కోసం ఎంతో వెతికారు. కానీ వివక్ష కారణంగా ఆయనకు ఎక్కడా కూడా నివాసం దొరకలేదు. దీనిపై కోపోద్రిక్తులైన శ్యామ్‌జీ కృష్ణ లండన్‌లో ఒక ఇల్లు కొన్నారు. ఆ ఇంటినే భారతీయ విద్యార్థులకు నివాసంగా మార్చారు. ఆ ఇంటి పేరును 'ఇండియా హౌస్'గా మార్చారు. ఆ తర్వాత అదే ఇండియా హౌస్ ఇంగ్లాండ్‌లో విప్లవాత్మక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. గాంధీ, లెనిన్, లాలా లజ్‌పత్ రాయ్, గోపాల కృష్ణ గోఖలే, సావర్కర్, మదన్ లాల్ ధింగ్రా వంటి ప్రముఖులందరూ కూడా ఈ హౌస్‌ను సందర్శించారు. లోక్‌మాన్య తిలక్, దయానంద్ సరస్వతి వంటి వారిచేత వర్మ బాగా స్ఫూర్తి పొందారు. శ్యామ్‌జీ తన మొత్తం జీవితాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటానికి అంకితమివ్వడమే కాకుండా.. చాలా మందికి స్ఫూర్తిదాయకంగా కూడా నిలిచారు. వర్మ నుంచి స్ఫూర్తి పొందిన తర్వాత సావర్కర్ విప్లవకారుడిగా మారినట్టు చరిత్ర చెబుతోంది. మదన్ లాల్ ధింగ్రా కూడా ఆయన విద్యార్థినే. భారత్‌లో, విదేశాల్లో నివసించే చాలా మంది భారతీయులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేలా ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారు. శ్యామ్‌జీ కృష్ణ వర్మ మన నేలతల్లిపై పుట్టిన ధైర్యవంతుడైన పుత్రుడు. ఆయన తన చివరి శ్వాస వరకు బ్రిటీష్‌కు వ్యతిరేకంగా పోరాడారు. శ్యామ్‌జీ కృష్ణ జెనీవాలో మార్చి 31, 1930న కాలం చేశారు.



**రాణి గైడిన్ల్యూ- బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన 'పర్వత పుత్రిక'**

రాణి గైడిన్ల్యూ తనకు 13 ఏళ్ల వయసున్నప్పుడే స్వాతంత్ర్య పోరాటంలో చేరారు. 'హెరాకా ఉద్యమం'లో పాలుపంచుకున్నారు. హెరాకా అనేది సామాజిక–మతపరమైన ఉద్యమం. ఇది తర్వాత రాజకీయ ఉద్యమంగా మారింది. మణిపూర్, నాగా పరిసర ప్రాంతాల నుంచి బ్రిటీష్ వారిని తరిమికొట్టేందుకు ఈ ఉద్యమం చేపట్టారు. 1931లో గైడిన్ల్యూ ఈ ఉద్యమానికి నేతృత్వం వహించి, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలను ప్రోత్సహించారు. భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యమైన గైడిన్ల్యూ.. మహాత్మాగాంధీ సందేశాలను, ప్రసంగాలను దేశంలోని ఈశాన్య ప్రాంత ప్రజలలోకి తీసుకెళ్లారు. ఈ ఉద్యమాన్ని చెదరగొట్టడానికి బ్రిటీషర్లు చాలా గ్రామాలకు నిప్పంటించారు. కానీ ఇవేమీ విప్లవకారుల్ని ఆపలేకపోయాయి. బ్రిటీష్ వారిపై దండయాత్రలు చేశారు. తన 4 వేల మంది మద్దతుదారులు ఉండేందుకు గైడిన్ల్యూ కోటలను కూడా నిర్మించారు. ఈ కోటలు నిర్మాణంలో ఉన్నప్పుడే, బ్రిటీషర్లు ఏప్రిల్ 17, 1932న గ్రామాలపై దాడులు జరిపారు. గైడిన్ల్యూను అరెస్ట్ చేశారు. జీవిత ఖైదు శిక్ష విధించారు. ఆ తర్వాత బ్రిటీష్ హౌస్‌లోని అధికారులతో చర్చలు జరిపిన తర్వాత ఆమెను విడిచిపెట్టారు. 14 ఏళ్ల తర్వాత భారత్ స్వాతంత్ర్యం సంపాదించుకున్న తర్వాత 1947లో ఆమెను జైలు నుంచి విడుదల చేశారు. ■

# బ్రిటిష్ వారిని ఎదిరించిన చిచ్చర పిడుగు వీర సావర్కర్



వినాయక్ దామోదర్ సావర్కర్ భారతీయ చరిత్రలో తలుచుకునే పేర్లలో ఒకరిగా ఉన్నారు. ఒంటికాలిపై పోరాడిన ఫైర్‌బ్రాండ్ ఇతను. 1857 పోరాటం కేవలం తిరుగుబాటు మాత్రమే కాదని, భారతీయ స్వాతంత్ర్య చరిత్రలో తొలి పోరాటంగా ఆయన అభివర్ణించారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహార్ వాజ్‌పేయి ఎప్పుడూ ఒకటి చెబుతుండేవారు. సావర్కర్ పర్వతమైతే, నేను కేవలం అణువు మాత్రమే. సావర్కర్ సింధు అయితే, నేను దానిలో ఒక బిందువు మాత్రమేనని కొనియాడే వారు.

బ్రిటీష్ వారిని దేశం విడిచి వెళ్లగొట్టే పని మాత్రమే కాక శక్తివంతమైన ఆలోచనలతో, అలుపెరగని ప్రయత్నాలతో ప్రజల్లో సాధికారికత తీసుకురావడానికి, జాతీయత పెంచేందుకు పోరాడిన అత్యంత కొద్ది మంది వ్యక్తుల్లో సావర్కర్ ఒకరు. సావర్కర్ మే 28, 1883లో మహారాష్ట్రలోని నాసిక్‌లో భాగూర్ గ్రామంలో దామోదర్ పంత్ సావర్కర్, రాధాభాయిలకు పుట్టారు. ఈయన ప్రఖ్యాత విప్లవకారుడు, సామాజిక ఉద్యమకారుడు, రచయిత, కవీశ్వరుడు, రాజకీయవేత్త, తత్వవేత్త. జాతి పునర్నిర్మాణంలో పలు విషయాల్లో తనకంటూ ఒక పేరును సంపాదించుకున్నారు. పుణేలోని ప్రతిష్టాత్మక ఫెర్గూసన్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆయన లక్ష్యం కేవలం చదువులు పూర్తి చేయడమే కాదు. బ్రిటీషర్ల చెర నుంచి దేశాన్ని కాపాడటమే ఆయన లక్ష్యం. దీని కోసం 1904లో 'అభినవ్ భారత్' అనే సంస్థను కూడా ఏర్పాటు చేశారు. దేశభక్తి, జాతీయవాదం నుంచి స్ఫూర్తి పొందిన ఆయన, స్వదేశీ ఉద్యమం సమయంలో తన గొంతును గట్టిగా వినిపించారు. బెంగాల్ విభజన సమయంలో 1905లో పుణేలో విదేశీ దుస్తులను కాల్చి వేశారు. భారతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో మరో ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించే బాల్ గంగాధర్ తిలక్ అనుమతితో ఉపకార వేతనంపై న్యాయ విద్యను అభ్యసించేందుకు లండన్ వెళ్లారు సావర్కర్.

ఆ సమయంలో 'ఫ్రీ ఇండియా సొసైటీ'ని ఏర్పాటు చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి దీన్ని అంకితం చేశారు. లండన్‌లో ఉన్న సమయంలో, 'స్వాతంత్ర్య పోరాటానికి' ఇండియా హౌస్ కేంద్రంగా ఉండేది. స్వాతంత్ర్య పోరాటాన్ని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ పెద్ద ఎత్తున ప్రారంభించారు. సావర్కర్ ఇండియా హౌస్‌లో ఉంటూ భారత స్వాతంత్ర్య పోరాటంపై భారతీయ విద్యార్థులకు ప్రేరణకల్పించారు.

1908లో ఎన్నో పరిశోధనలు, అధ్యయనాలు చేపట్టిన తర్వాత సావర్కర్ 'భారత స్వాతంత్ర్య యుద్ధ చరిత్ర' అనే పుస్తకాన్ని రాశారు. ఈ పుస్తకంలో 1857లో జరిగిన పోరాటాన్ని భారతీయ స్వాతంత్ర్య చరిత్రలో తొలి సమరంగా పేర్కొన్నారు. ఈ పుస్తకం ప్రజలకు చేరకముందే బ్రిటీషర్లు దీన్ని నిషేధించారు. 1910లో ఆయన సన్నిహితుడు, స్నేహితుడు అయిన మదన్ లాల్ ధింగ్రా ఒక ఇంగ్లీష్ అధికారిని చంపారు. దీనికి ప్రతిగా ఆయనకు మరణశిక్ష విధించారు. మదన్ లాల్ ధింగ్రాను కాపాడే క్రమంలో, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా సావర్కర్ పోరాడారు. ఆయనకు పెరుగుతోన్న మద్దతును, సావర్కర్ చురుకైన రాజకీయ ఆలోచనను గుర్తించిన బ్రిటీష్ ప్రభుత్వం ఆయన్ను వెంటనే అరెస్ట్ చేసి తిరిగి భారత్‌కు పంపించే ప్రయత్నాలు చేసింది. కానీ సావర్కర్ భారత్‌కు వచ్చే మార్గంలోనే నౌకలో నుంచి తప్పించుకుని, ఈత చేసుకుంటూ ఫ్రాన్స్ చేరుకున్నారు. కానీ ఆ తర్వాత మళ్లీ సావర్కర్‌ను అరెస్ట్ చేశారు. కాల పానీగా ప్రసిద్ధి చెందిన 'సెల్యులార్ జైలులో'లో జీవిత ఖైదుగా ఆయనను నిర్భదించారు. మరో కేసులో 1911లో కూడా ఆయనకు రెండోసారి జీవిత ఖైదు శిక్ష విధించారు. రెండు సార్లు జీవిత ఖైదుగా శిక్షలు పడ్డ ఏకైన భారతీయ విప్లవకారుడు సావర్కర్‌నే. పదేళ్ల పాటు జైలులో శిక్ష అనుభవించిన తర్వాత అండమాన్‌లోని సెల్యులార్ జైలు నుంచి సావర్కర్ 1921లో విడుదలయ్యారు. కానీ మళ్లీ మూడేళ్ల పాటు పుణే జైలుకు సావర్కర్‌ను తరలించారు. జైలులో ఉన్న సమయంలో ఆయన 'హిందుత్వ : ఎవరు హిందు?' అనే పేరుతో పుస్తకం రాశారు. 1924లో జైలు నుంచి విడుదలైన తర్వాత, హిందూ సమాజాన్ని సంస్కరించడం కోసం ఆయన పనిచేశారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ఒక ప్రచారాన్ని కూడా నిర్వహించారు. 1937లో సావర్కర్ అత్యంత ముఖ్యమైన హిందుత్వ వ్యక్తిగా అవతరించారు. హిందూ మహాసభ అధ్యక్షుడిగా ఒక బలమైన జాతీయ నాయకుడి బాధ్యతను సావర్కర్ స్వీకరించారు.

సావర్కర్ బహుముఖ వ్యక్తిత్వం కల వ్యక్తి. కేవలం విప్లవకారుడు మాత్రమే కాక, సామాజిక ఉద్యమకారుడిగా, అవిభజన భారతంలో న్యాయవాదిగా సావర్కర్ పనిచేశారు. తన ప్రసంగాలు, వ్యాసాలు, చర్యల ద్వారా సమాజంలో మార్పులు తీసుకొచ్చేందుకు సావర్కర్ ఎంతో కృషి చేశారు. ఆయన రాజకీయ కార్యకలాపాలపై నిషేధం విధించినప్పటికీఆయన్ని దేశం కోసం, సమాజం కోసం పనిచేయకుండా ఎవరూ ఆపలేకపోయారు. సావర్కర్ నిరంతరం దేశ సేవలోనే ఉండేవారు.

''మేము ఎల్లవేళలా సావర్కర్ ధైర్యాన్ని, స్వాతంత్ర పోరాటంలో ఇతరులకు ఆయన ఇచ్చిన స్ఫూర్తిని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సామాజిక సంస్కరణలకు సావర్కర్ ఎంతో ప్రేరణగా నిలిచారు"అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెప్టెంబర్ 1965లో జ్వరంతో ఆయన ఆరోగ్యం తీవ్రంగా విషమించింది. ఫిబ్రవరి 1, 1966లో ఆయన తన తుది శ్వాస వరకు ఉపవాస దీక్షను చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత ఫిబ్రవరి 26 1966లో తన తుది శ్వాసను విడిచారు. ■

RNI No. :
DELTEL/2020/78829
May: 16-31, 2021

న్యూ ఇండియా
# సమాచార్
పక్షపత్రిక

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi - 110 001 on 13-17 advance Fortnightly (Publishing Date May 5, 2021, Pages - 56)

## బుద్ధ పూర్ణిమ - మే 26, 2021



“

## सुप्प बुद्धं पबुज्झन्ति, सदा गोतम सावका।

మానవత్వం కోసం ఎవరైతే రేయింబవళ్లు పనిచేస్తారో, వారే బుద్ధ భగవానునికి నిజమైన అనుచరులు. ఇదే స్ఫూర్తి మన జీవితాలు ప్రకాశించేలా చేస్తోంది, దీనిని కొనసాగించండి.

“

భారతీయ నాగరకత, సంస్కృతీ , ప్రజల జీవితాలలో కష్టాలు దూరం చేసుకొనే మార్గ నిర్దేశం చేశాయి. గౌతమ బుద్ధుని బోధలు ఈ మార్గాన్ని మరింత పరిపుష్టం చేశాయి. జ్ఞానోదయం కలిగిన తరువాత బుద్ధుడు ఎంతో మంది జీవితాలలో వెలుగు నింపాడు. ఆయన సందేశం ఒక పరిస్థితికో, ఒక అంశానికో పరిమితం కాలేదు. చాలా శతాబ్దాల నుంచి, సిద్ధార్థుడు జన్మించిన తర్వాత, జన్మించక ముందు, సిద్ధార్థుడు గౌతమ బుద్ధుడిగా మారిన తర్వాత కూడా అనేక పరిస్థితులు, అంశాలతో ముడిపడి కాల చక్రం తిరుగుతూనే ఉంది.

– ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

Telugu Issue-22

**Editor:**
**Jaideep Bhatnagar,**
Principal Director General,
PIB, New Delhi

**Published & Printed by:**
**Satyendra Prakash,**
Principal Director General,
BOC on behalf of Bureau of Outreach and Communication

**Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003**

**Printed at** Infinity Advertising services Pvt. Ltd.
FBD-One Corporate Park, 10th Floor,
New Delhi-Faridabad border,
NH-1, Faridabad-121003 (Haryana)